నవతెలంగాణ 1
హైదరాబాద్
శనివారం 14 జనవరి 2023

సీఎం రిలీఫ్ ఫండ్‌తో పేదల కుటుంబాల్లో వెలుగు

నవతెలంగాణ-అంబర్‌పేట



పేదల కుటుంబాల్లో సీఎం రిలీఫ్ ఫండ్ వెలుగును నింపుతున్నదని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దూసరి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. నల్లకుంట డివిజన్ రత్ననగర్ చెందిన ఏడు నెలల చిన్నారి బ్రెయిన్ ఆపరేషన్‌కు సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన రూ.60 వేల చెక్కును చిన్నారి అమ్మ సౌందర్యకి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల వారికి అందజేస్తున్నామని తెలిపారు. సీఎం కేసీఆర్ పేద ప్రజల సంక్షేమానికి అనేక పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు.

సీసీ రోడ్డు పనుల పరిశీలన

నవతెలంగాణ-ఓయూ



సీతాఫల్‌మండిలోని బసవతారక నగర్‌లో సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్ సామల హేమ శుక్రవారం పరిశీలించారు. ఈ పనులను రూ.7 లక్షలతో చేపట్టినట్టు తెలిపారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలనీ, త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం స్థానికులతో మాట్లాడుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఏదైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఏఈ కౌశిక్, బీఆర్ఎస్ నాయకులు హరి, తదితరులు పాల్గొన్నారు.

152 కేంద్రాల్లో కంటి పరీక్షలు

- హైదరాబాద్ జిల్లాలో 45.38 లక్షల మందికి స్క్రీనింగ్ లక్ష్యం
- మొదటి దశలో 42.21లక్షల మందికి
- ఏర్పాట్లు చేస్తున్న అధికారులు
- 91 పీహెచ్‌సీల పరిధిలో స్క్రీనింగ్

నవతెలంగాణ-సిటీబ్యూరో



అంధత్వ నివారణే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు రెండో దశ కార్యక్రమాన్ని హైదరాబాద్ జిల్లాలో ఈనెల 18 నుంచి జూన్ 30వ తేదీ వరకు సమర్థవంతంగా నిర్వహించేందుకు పటిష్టమైన ఏర్పాటు చేస్తున్నారు. జిల్లాలో 152 కేంద్రాల్లో కంటి వెలుగు స్క్రీనింగ్ క్యాంపులు ఏర్పాటు చేయనున్నారు.

మౌలిక వసతులు

కంటి వెలుగు స్క్రీనింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు జీహెచ్ఎంసీ ప్రధాన భూమిక పోషిస్తున్నది. ముఖ్యంగా స్క్రీనింగ్‌కు వచ్చే నగరవాసులకు తాగునీరు, టాయిలెట్, టెంటు, కుర్చీలు, ఏర్పాటు చేసేందుకు జీహెచ్ఎంసీ సన్నాహాలు చేస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన విధంగా అన్ని ఏర్పాట్లు చేయడానికి సిద్ధమయ్యారు. జీహెచ్ఎంసీలో క్షేత్ర స్థాయిలో పని చేసే అధికారులు, సిబ్బంది కంటి వెలుగు కార్యక్రమాన్ని నగర వాసులందరూ సద్వినియోగం చేసుకునే విధంగా అన్ని చర్యలు తీసుకుంటున్నారు.

91 పీహెచ్‌సీల పరిధిలో

హైదరాబాద్ జిల్లా పరిధిలో 91 పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో మొత్తం 152 స్క్రీనింగ్ కేంద్రాల ద్వారా 45.38 లక్షల మందికి 100 రోజుల పాటు స్క్రీనింగ్ చేయనున్నారు. రీడింగ్ సమస్య ఉన్నవారికి వెంటనే కండ్ల అద్దాలు పంపిణీ చేస్తారు. ప్రిస్క్రిప్షన్ ప్రకారంగా కావాల్సిన వారికి కంటి అద్దాలను వారి ఇంటికే పంపించే ఏర్పాటు కూడా చేస్తున్నారు. కంటి చికిత్స, మందులు కంటి అద్దాలు ఉచితంగా అందరికీ పంపిస్తారు. హైదరాబాద్ జిల్లాలో ఏర్పాటు చేసిన 91 పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో 152 కేంద్రాల్లో కంటి వెలుగు క్యాంపులు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

మొదటి దశలో ఇలా..

నగరంలో మొదటి దశలో 42.21 లక్షల మందికి స్క్రీనింగ్ టెస్టులు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. 92 టీమ్‌లతో 176 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించారు. 8.92 లక్షల మందికి స్క్రీనింగ్ పరీక్షలు చేశారు. 1.47 లక్షల మందికి రీడింగ్ గ్లాసెస్ అందజేశారు. ఇతర సమస్యలకు 1.37లక్షల మందికి ఇతర కండ్ల అద్దాలు తీసుకోవాలని సూచించారు. కేటారాక్ట్ 22,081, కార్నియా 4576, కాంప్లికెటెడ్ కాటారాక్ట్ 11,681, స్క్వాంట్ 4042, సస్పెక్టెడ్ గ్లాకోమా 1848, సస్పెక్టెడ్ అంబ్లీపియా 3560 పలు పరీక్షలు నిర్వహించారు. అయితే మొదటి దశలో మిగిలినవారందరికీ రెండో దశలో అన్ని రకాల పరీక్షలు నిర్వహించనున్నట్టు అధికారులు చెబుతున్నారు.

పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థుల డిమాండ్లను నెరవేర్చాలి

బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య



నవతెలంగాణ-అడిక్‌మెట్

31 రోజులుగా ఉద్యమాలు చేస్తున్న పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థుల న్యాయమైన డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం విద్యానగర్‌లోని బీసీ భవన్‌లో 14 బీసీ సంఘాల ఆధ్వర్యంలో పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్సై/ కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం అభ్యర్థులకు వివిధ రకాల పరీక్షలు జరుగుతున్నాయన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా దేహదారుఢ్య పరీక్షలకు 3.8 మీటర్లు ఉన్న లాంగ్ జంప్‌ను 4 మీటర్స్ పెంచారనీ, అందులో 50శాతం మంది కూడా క్వాలిఫై అవ్వడం లేదన్నారు. గతంలో నోటిఫికేషన్, టెస్ట్‌లలో 5 రకాల ఈవెంట్స్ నిర్వహించేవారనీ, అందులో నుంచి ఏవేని 3 క్వాలిఫై అయిన వారికి సివిల్/ కమ్యూనికేషన్/ ఎక్సైజ్/ ఫైర్/ జైల్ వార్డెన్ లాంటి వివిధ రకాల పోస్టులకు మెయిన్స్ ఎగ్జామ్ రాయడానికి అవకాశాన్ని కల్పించేవారని తెలిపానెరు. దానికి భిన్నంగా ఈ నోటిఫికేషన్‌లో 3 ఈవెంట్స్ పెట్టారనీ, ఇందులో అన్ని క్వాలిఫై అవుతూనే మెయిన్స్ రాయడానికి అవకాశం కల్పిస్తున్నారు అని తెలిపారు. దీని వల్ల ఒక ఈవెంట్లో క్వాలిఫై అవకుండా దాదాపు నాలుగు రకాలు ఎస్సై/ కానిస్టేబుల్ పోస్టులకు అర్హత కోల్పోతున్నారు అని తెలిపారు. పోలీస్ అభ్యర్థులు 1600/800 మీటర్స్ క్వాలిఫై అయినా వారికి సివిల్/ కమ్యూనికేషన్/ జైలు వార్డెన్/ డ్రైవర్/ ఎక్సైజ్ వంటి పలు పోస్టులకు మెయిన్స్ ఎగ్జామ్ రాసే అవకాశం కల్పించాలనీ, ఇదే నిరుద్యోగుల ప్రధాన విన్నపం అన్నారు. ఈ నోటిఫికేషన్ లో జరిగిన మార్పుల వల్ల 3 నెలలు గ్రౌండ్ ప్రాక్టీస్ చేసినప్పటికీ లాంగ్ జంపులో ఒక అడుగు దూరం వల్ల సుమారు 14 రకాల ఉద్యోగాలకు దూరం అవుతున్నారన్నారు. సైబర్ నేరాలు జరుగుతున్న ఈ రోజుల్లో ఫిజికల్‌గా చేయాలనీ, గత నోటిఫికేషన్ వల్లే రన్నింగ్ కంపల్సరీ అనీ, మెంటల్ ఫిట్ గా ఉండి చదువుతో ఉద్యోగం సాధించుకునేలా అవకాశం ఇవ్వాలి అని కోరారు. ప్రభుత్వం స్పందించకుంటే వచ్చే వారం వేలాది మందితో ప్రగతి భవన్ ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, బీసీ యువజన సంఘం అధ్యక్షుడు నీలా వెంకటేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పగడాల సుధాకర్, వేముల రామకృష్ణ, బీసీ యువజన సంఘం కన్వీనర్ రాజ్ కుమార్, బీసీ విద్యార్థి సంఘం హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు సుచిత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

త్యాగరాజ ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాల 70వ వార్షికోత్సవం



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

రామ్ కోఠిలోని శ్రీ త్యాగరాజ ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాల 70వ వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మృదంగం వయోలిన్, సంగీతంతో విద్యార్థినులు అలరించారు. కళాశాలలో సంగీతాన్ని నేర్చుకున్న విద్యార్థులు కళాకారులుగా రాణిస్తున్నారని ప్రిన్సిపాల్ రాఘవ రాజ్ బట్ చెప్పారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ తంగే దు కిషన్‌రావు. హైదరాబాద్ బ్రదర్స్ ప్రముఖ విద్వంసు లు శ్రీ రాఘవాచారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్తీర్ణులైన విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రాఘవ రాజ్ భట్, అధ్యాపకులు జి.లావణ్య. బి.పవన్ కుమార్‌రెడ్డి, టి.రవికాంత్, జి శ్వేత, పీవీ రమణమూర్తి. కె.సంతోష్. పి.రవీందర్ రాజు, ఇందిరా హేమ సూపరింటెండెంట్ శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్లు రమ, కృష్ణ, టైపిస్ట్ నాగ రాజు, వినోద్ విక్రం, ఫిరోజ్, కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు.

టీచర్ మల్లిఖార్జున్‌పై దాడి చేసిన వారిని వెంటనే శిక్షించాలి : సీఐటీయూ



నవతెలంగాణ-ధూల్‌పేట్

నిజాంబాద్ జిల్లా కోటగిరిలో దళిత టీచర్ మల్లిఖార్జున్‌పై దాడి చేసిన నిందితులను కఠిన శిక్షించాలని సీఐటీయూ హైదరాబాద్ సౌత్ కమిటీ అధ్యక్షురాలు ఎం.మీనా, జిల్లా కార్యదర్శి ఎం.శ్రావణ్ కుమార్ అన్నారు. టీచర్ మల్లిఖార్జున్‌పై దాడి చేసిన వారిని వెంటనే శిక్షించాలి సీఐటీయూ శుక్రవారం సౌత్ కమిటీ ఆఫ్ కార్యాలయంలో సమావేశమై మాట్లాడారు. కులం పేరుతో దూషించి దాడి చేయడానికి వారు తీవ్రంగా ఖండించారు. దాడి చేసిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. దీనిపై ఈ నెల 17వ తేదీన సంతోష్ నగర్ చౌరస్తాలో ఆందోళనా కార్యక్రమం చేపట్టనున్నట్టు వారు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిధిలోని సామాజిక సంఘాలు అభ్యుదయవాదులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. వినాయక చవతి చందాలను ఇవ్వడానికి నిరాకరించడనే కారణంతో ఉపాధ్యాయుని అవమానించి దాడి చేయడాన్ని ప్రజా సంఘాలు, ప్రజా తంత్రవాదులు, సామాజిక సంస్థలు ఖండించాలన్నారు. కులం పేరుతో దూషించిన బలవంతంగా గుడిలో బొట్టు పెట్టించి అవమానించి గ్రామ వీధుల్లో ఊరేగించిన అనాగరికత చర్యలకు పా ల్పడిన ఆర్ఎస్ఎస్, బీజేపీ మతోన్మాదుల చర్యలు దుర్మార్గమన్నారు. ఇలాంటి చర్యలకు ఎవరు పాల్పడినా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పిలుపునిస్తున్నట్టు తెలిపారు.

అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి

నవతెలంగాణ-అంబర్ పేట



అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా పూర్తి చేయాలని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం బాగ్‌అంబర్ పేట డివిజన్ పరిధిలోని రహత్‌నగర్ లో స్థానిక అధికారులతో కలిసి పర్యటించి అక్కడ జరుగుతున్న డ్రయినేజీ పైప్ లైన్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పనుల పురోగతి గురించి అడిగి తెలుసుకుని, పనుల్లో నాణ్యతా లోపం లేకుండా చూడాలనీ, ప్రజలకు ఇబ్బంది కలగకుండా సకాలంలో పనులను పూర్తి చేయాలనీ, అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు ఉండే విధంగా అధికారులు దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

తమిళనాడు గవర్నర్‌ను బర్తరఫ్ చేయాలి

నవతెలంగాణ-హిమాయత్‌నగర్



తమిళనాడు అసెంబ్లీలో భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ పేరును చదవకుండా అవమానకరంగా ప్రవర్తించిన ఆ రాష్ట్ర గవర్నర్ కెఎన్.రవిని వెంటనే బర్తరఫ్ చేయాలని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షు లు, సుప్రీంకోర్టు న్యాయవాది వడ్లమూరి కృష్ణ స్వరూ ప్ శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో కేంద్ర సర్కార్‌ను డిమాండ్ చేశారు. తమిళనాడు బడ్జెట్ సమావేశాలు, నూతన సంవత్సరం సందర్భంగా జరిగిన రాష్ట్ర గవర్నర్ ప్రసంగంలో ఆ రాష్ట్ర నేతల పేర్లు, తమిళనాడు రాష్ట్రం పేరు, ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ పేరును చదవకుండా ఉదేశ్య పూర్వకంగా కుల వివక్షత చూపి అంబేద్కర్ ను అవమానించే విధంగా వ్యవహరించారని ఆరోపించారు. జనగణమన జాతీయ గీతం పూర్తి కాకుండా రాజ్యాంగ నిబంధనలను అతిక్రమించారని ఆరోపించారు. జాతీయ నేత అంబేద్కర్ పట్ల అనుచితంగా ప్రవర్తించిన గవర్నర్ ను వెంటనే పదవి నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఆయనపై దేశద్రోహం నేరం కింద కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఉండాల్సిన గవర్నర్లు కేంద్ర ప్రభుత్వం, ఆర్ఎస్ఎస్, బీజేపీ ఏజెంట్లుగా మారిపోయారని విమర్శించారు. ఆర్ఎస్ఎస్ హెడ్ క్వార్టర్ ఆదేశాలు మేరకే ద్రావిడ ఉద్యమంకు కేంద్ర బిందువుగా ఉన్న తమిళనాడును తమిళ బాష పట్ల గవర్నర్ అవమానకరంగా విమర్శలు చేశారని తెలిపారు. ఇండియా రాజ్యాంగ స్ఫూర్తి, లౌకిక, సోషలిస్ట్, ప్రజాస్వామ్యంకు వ్యతిరేకంగా జాతీయ సమక్యతా ఫెడరేషన్ స్ఫూర్తికి విరుద్ధంగా గవర్నర్ ప్రవర్తించారనీ, అతనిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై రాష్ట్రపతి, ప్రధాని స్పందించాలని కోరారు.

ఉద్యమ కారుల సంక్షేమం కోసం చిత్తశుద్ధితో పనిచేస్తున్న సర్కార్



నవతెలంగాణ-అంబర్‌పేట/ముషీరాబాద్

తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి అన్నారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కారుల సమావేశం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా లింబాద్రి మాట్లాడుతూ తెలంగాణ సాధన అనంతరం రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా సీఎం కేసీఆర్ పని చేస్తున్నారని అభిప్రాయపడ్డారు. క్షేత్ర స్థాయిలో ఉద్యమంలో క్రియాశీలకంగా పని చేసిన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తానని ప్రొఫెసర్ హామీనిచ్చారు. అనంతరం తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షుడు రూబీ స్టీవెన్ సన్, ప్రధాన కార్యదర్శిగా తెలంగాణ వెంకన్న, కోశాధికారిగా రామచందర్ గౌడ్, ఉపాధ్యక్షులుగా శశిధర్ శిల్ప, కార్యవర్గ సభ్యులుగా బంగారం శ్రీనివాస్, శివకుమార్, అశోక్ కుమార్ ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో తెలంగాణ వికాస సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రోజు శ్రీనివాస్, ఉద్యమ కారులు రామగిరి ప్రకాష్, గొల్లపూడి నాగేష్, ముత్తయ్య, మాణిక్ ప్రభు, తిరుమల రావు, వాడపల్లి మాదవ్, రాజమహేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అంధత్వ రహిత సమాజమే లక్ష్యం

నవతెలంగాణ-హిమాయత్‌నగర్



అంధత్వ రహిత సమాజమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకెళ్తుందని ప్రైమరీ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎం.మనోజ్ రెడ్డి అన్నారు. ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం విక్రమ్ నగర్ కమ్యూనిటీ హాల్ నుంచి బర్కత్‌పుర మున్సిపల్ పార్క్ వరకు తెలంగాణ ఉచిత కంటి వెలుగు పథకంపై అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరుగుతూ తెలంగాణ కంటి వెలుగు ఆహ్వాన పత్రాలను పంపిణీ చేశారు. అనంతరం డాక్టర్ మనోజ్ రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 18వ తేదీ నుంచి ఉచిత కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభమవుతుందని తెలిపారు. ఉచిత కంటి పరీక్ష శిబిరాలను ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. శని, ఆది వారాలు, ప్రభుత్వ సెలవుల్లో ఈ శిబిరాలకు సెలవులు ప్రకటించినట్టు ఆయన తెలిపారు. తెలంగాణలోని అంధత్వానికి గురైన అన్ని ప్రాంతాల ప్రజలకు ఏ కంటి సమస్య ఉన్నా నివారణ మార్గాలను, అత్యున్నత నాణ్యత గల వైద్యం ఖర్చు లేకుండా అందుబాటులోకి తీసుకురావడానికి కంటి వెలుగు ద్వారా ఉచిత కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. కంటి సమస్యలు ఉన్న వారు ఉచిత కంటి పరీక్ష శిబిరాల్లో పాల్గొనవచ్చుననీ, ఉచితంగా, మందులు కండ్లద్దాలు ఇవ్వనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ ఎ.పద్మజా, డాక్టర్ సి.మాధవి, ఏఎన్ఎంలు సుహాసిని, పద్మ సునీత, ఆశా వర్కర్లు డి.ఉమాదేవి, పుష్పవతి, లావణ్య పాల్గొన్నారు.

సంక్రాంతికి ఊరెళ్తున్నారా.. మాకు సమాచారం ఇవ్వండి..



నవతెలంగాణ-అడిక్‌మెట్

సంక్రాంతికి ఊరెళ్తున్నారా.. తమకు సమాచారం ఇవ్వండి.. జాగ్రత్తలు పాటించండి అని నల్లకుంట పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ మొగలిచెర్ల రవి తెలిపారు. ఈ మేరకు సంక్రాంతి పండుగకు ఊరెళ్లే వారికి పత్రికా ప్రకటన ద్వారా పలు సూచనలు చేశారు. తాళం వేసిన ఇండ్లనే లక్ష్యంగా చేసుకుని దొంగలు రెచ్చిపోయే అవకాశం ఉన్నందున తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఊరు వెళ్తున్నట్టు ఎట్టి పరిస్థితిలో సోషల్ మీడియాలో తెలపవద్దనీ, దీనివల్ల సమాచారం దొంగలకు చేరి వారు మీ ఇండ్లను టార్గెట్ చేసే అవకాశం ఉందన్నారు. ఇంట్లోని బంగారం వెండి ఆభరణాలను నగదును బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోండి అని తెలిపారు. ఇంటికి సెంట్రల్ లాక్ సిస్టమ్ గల తాళాన్ని అమర్చండి అన్నారు. వీటితో పాటు ముఖ్యంగా ఊరెళ్లేవారు పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వాలనీ, మీ ఏరియాలో పెట్రోలింగ్ చేసే సిబ్బందికి సమాచారం తప్పనిసరిగా ఇవ్వాలని సూచించారు. దీనివల్ల ఆయా ప్రాంతాల్లో పెట్రోలింగ్ పెంచి నేరాలను అదుపు చేస్తామని తెలిపారు. మీ కాలనీలు బస్తీల్లో ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే పోలీసులకు వెంటనే సమాచారం ఇవ్వాలని కోరారు. తమ ద్విచక్ర వాహనాలకు పకడ్బందీగా లాక్ వేయడంతో పాటు చక్రాలకు చైన్ లాక్ వేయండని సూచించారు. ఇంట్లో డోర్‌లాక్ అలారం అమర్చుకోవాలని కోరారు.

డ్రయినేజీ సమస్యల పరిష్కారానికి కృషి



నవతెలంగాణ-అంబర్‌పేట

డ్రయినేజీ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని అంబర్ పేట కార్పొరేటర్ ఇ. విజయ్ కుమార్ గౌడ్ అన్నారు. శుక్రవారం అంబర్ పేట డివిజన్ పరిధిలోని పటేల్ బడాలో స్థానిక అధికారులతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ స్థానిక బస్తీ ప్రజలతో కలిసి డ్రయినేజీ సమస్యని పరిశీలించి వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరగా పరిష్కరించాలని సూచించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డ్రయినేజీ సమస్య శాశ్వత సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు లవంగు ఆంజనేయులు, మహేష్ ముదిరాజ్, రంగు ఉదయ్ గౌడ్, జమీల్, సంతోష్ చారి, తదితరులు పాల్గొన్నారు.

స్టీల్ బ్రిడ్జి నిర్మాణ పనుల్లో అపశృతి



నవతెలంగాణ-ముషీరాబాద్

లోయర్ ట్యాంక్ బండ్ నుంచి విద్యానగర్‌లోని హిందీ మహావిద్యాలయం వరకు నిర్మిస్తున్న స్టీల్ బ్రిడ్జి పనుల్లో శుక్రవారం క్రేన్ పనుల్లో ప్రమాదం జరిగి కార్మికుడు మృతి చెందాడు. ఈ ఘటన చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ సంజయ్ కుమార్ వివరాల ప్రకారం ఉత్తరప్రదేశ్ కు చెందిన రాజేష్ కుమార్ రామ్ నిర్మాణ పనుల్లో కార్మికుడిగా పని చేసేందుకు 20 రోజుల క్రితం నగరానికి వచ్చి స్టీల్ బ్రిడ్జి నిర్మాణ పనుల్లో విధులు నిర్వహిస్తున్నాడు. గురువారం రాత్రి క్రేన్ తో బ్రిడ్జి నిర్మాణ పనులను చేసి అక్కడే నిద్రించి శుక్రవారం ఉదయం నిర్మాణ పనులకు సంబంధించిన వస్తువులను క్రేన్‌లో లోడ్ చేస్తుండగా డ్రైవర్ నిర్లక్ష్యంగా క్రేన్‌ను ముందుకు పోనివ్వడంతో టైర్ల కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికుల సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని గాంధీ హాస్పిటల్‌కు తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

పేద విద్యార్థులకు అండగా 'అన్నా ఫౌండేషన్'

నవతెలంగాణ-అంబర్‌పేట



పేద విద్యార్థులకు అండగా అన్న ఫౌండేషన్ ముందుంటుందని ఫౌండేషన్ చైర్మన్ రాజగోపాల్ నాయుడు అన్నారు. శుక్రవారం అంబర్ పేట డివిజన్ పరిధిలోని అన్నా ఫౌండేషన్ నాలుగో వార్షికోత్సవం సందర్భంగా కొడవలి సత్యనారాయణ జయంతిని పురస్కరించుకుని మైత్రి విద్యానికేతన్ హైస్కూల్‌లో చిన్నారుల మధ్య కేక్ కట్ చేసి సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాజగోపాల నాయుడు మాట్లాడుతూ తన తండ్రి ఆశయాల సాధన కోసం ఈ ఫౌండేషన్ స్థాపించినట్టు తెలిపారు. నాలుగేండ్లుగా ముఖ్యంగా విద్యార్థులకు ఉపయోగపడే అనేక కార్యక్రమాలు నిర్వహించడం చాలా సంతోషాన్ని కలిగించిందన్నారు. మునుముందు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. చదువుకు పేదరికం అడ్డు కాకూడదనీ, అన్నా ఫౌండేషన్ తప్పకుండా అండగా నిలబడుతుందని తెలిపారు. అనంతరం చిన్నారులకు పండ్లు, బిస్కెట్స్ అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మహేష్, సౌమ్య రాజు, ఆమేర్, అన్నా ఫౌండేషన్ సభ్యులు కొండ లోకేష్ శెట్టి, కన్నా, మురళి, సురేష్, కొడవలి కార్తికేయ నాయుడు, చైతన్య నాయుడు, నాని, కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

జీవో 72తో 346 జూనియర్ కళాశాలలకు లబ్ధి

తెలంగాణ ప్రయివేటు జూనియర్ కళాశాలల యాజమాన్యం సంఘం రాష్ట్ర అధ్యక్షులు గౌరీ సతీష్



నవతెలంగాణ-ముషీరాబాద్

రాష్ట్రంలోని ప్రయివేటు జూనియర్ కళాశాలలకు సంబంధించి ఇటీవల ప్రభుత్వం జారీ చేసిన జీవో 72 వల్ల 346 జూనియర్ కాలేజీలకు లబ్ధి చేకూరినట్లయిందని తెలంగాణ ప్రయివేటు జూనియర్ కళాశాలల యాజమాన్యం సంఘం (టిపిడేఎంఏ) రాష్ట్ర కమిటీ పేర్కొంది. కళాశాలలకు 2023-2024 సంవత్సరానికి ఈ జీవో ద్వారా అఫిలియేషన్ ఇచ్చినందుకు టిపిజెఎంఏ నాయకత్వాన్ని అభినందించే కార్యక్రమం శుక్రవారం బాగ్లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞానకేంద్రంలో టిపిడే ఎంఏ హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల అసోసియేషన్ సర్వసభ్య సమావేశం అధ్యక్షుడు డాక్టర్ శ్రావణ్‌కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా గౌరీ సతీష్ మాట్లాడుతూ జీవో 72 రావడానికి కృషి చేసిన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, హోంమంత్రి మహమూద్ అలీ, హైదరాబాద్ లోకసభ సభ్యుడు సల్లాఉద్దీన్ ఓవైసీ, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డితోపాటు రాష్ట్ర ప్రభుత్వ పెద్దలను అభినందిస్తున్నామన్నారు. జీవో 112 ప్రకారం ఏటా 10శాతం చొప్పున ట్యూషన్ ఫీజును ప్రభుత్వం పెంచాల్సి ఉన్నా, 2014 నుంచి ఈ నిర్ణయాన్ని అమలు చేయకపోవడం తగదనీ, వెంటనే సీఎ కేసీఆర్ స్పందించి వెంటనే ట్యూషన్ ఫీజును పెంచేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ప్రయివేటు జూనియర్ విద్యాసంస్థల గుర్తింపు, పరీక్షల ఫీజును ప్రభుత్వం ఏటా పెంచుతోందనీ, తమ ట్యూషన్ ఫీజును మాత్రం పెంపుదల విషయంలో ప్రత్యేక దృష్టిని సారించాలని కోరారు. ఒకే భవనంలో జూనియర్ కాలేజీ, వాణిజ్య సముదాయాలుంటే కళాశాలలకు మిక్స్‌డ్ అక్యుపెన్సీ పేరిట అనుమతులు ఇవ్వడం లేదనీ, ఈ నిబంధనను శాశ్వతంగా తొలగించాలనీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉపకార వేతనాల బకాయిలనూ సత్వరం విడుదల చేయాలని కోరారు. ఈ సమావేశంలో అసోసియేషన్ రాష్ట్ర వ్యవస్థాపక గౌరవ అధ్యక్షుడు వరదారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుపతి రెడ్డి, కోర్ కమిటీ సభ్యులు బాలకృష్ణారెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, రాజనవర్ధన్‌రెడ్డి, అధికార ప్రతినిధి శ్రీనివాస్ పాల్గొన్నారు.

'కంటి వెలుగు'ను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్



కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సుల్తాన్‌బజార్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పీహెచ్ఎన్ రామలక్ష్మి అన్నారు. శుక్రవారం సుల్తాన్‌బజార్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కంటి వెలుగు ఆహ్వాన పత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డీఎంహెచ్ ఓ డాక్టర్ వెంకటి, కింగ్ కోఠి క్లస్టర్ డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ పద్మజ ఆదేశాల మేరకు బస్తీల్లోని ప్రజల ఇంటి వద్దకు వెళ్లి కంటి వెలుగు ఆహ్వాన పత్రాన్ని ప్రజలకు అందజేసి శిబిరం వద్దకు ఆహ్వానిస్తామని చెప్పారు. ప్రతిరోజూ 250 మంది వచ్చి ఉచిత కంటి పరీక్ష చేయించుకునేలా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. ఉచిత కంటి పరీక్ష శిబిరానికి వచ్చే ప్రజలు ఆధార్, రేషన్, ఆరోగ్యశ్రీ కార్డును వెంట తీసుకురావాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు రమాదేవి, లలిత, మాధవి, మరియమ్మ నాగమణి, స్టాఫ్ నర్స్ సుధారాణి, ఫార్మసిస్ట్ అలేఖ్య, ఆశావర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

గుడిమల్కాపూర్ కార్పొరేటర్ కన్నుమూత

- కిషన్‌రెడ్డి, తలసాని, మేయర్, జీహెచ్ఎంసీ కమిసనర్ సంతాపం



నవతెలంగాణ-మెహదీపట్నం/సిటీబ్యూరో

బీజేపీ సీనియర్ నాయకులు, గుడిమల్కాపూర్ కార్పొరేటర్ దేవర కరుణాకర్ (58) శుక్రవారం ఉదయం కన్ను మూశారు. గురువారం రాత్రి బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో కుటుంబ సభ్యులు అతన్ని హుటాహుటిన బంజారాహిల్స్‌లోని సిటీ న్యూరో హాస్పిటల్‌కి తరలించారు. డాక్టర్లు చికిత్సనందిస్తున్న క్రమంలో పరిస్థితి విషమించి శుక్రవారం ఉదయం 11 గంటల ప్రాంతంలో చనిపోయాడు. దేవరకరుణాకర్ గతంలో రెండుసార్లు గుడిమల్కాపూర్ కార్పొరేటర్‌గా పనిచేశారు. అతని ఆకాల మరణానికి బీజేపీ కార్యకర్తలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, మంత్రి తలసాని, ఎమ్మెల్యే రాజాసింగ్ సంతాపం తెలియజేశారు.

మేయర్ సంతాపం

జీహెచ్ఎంసీలోని వార్డు నెంబర్-71 (గుడిమల్కాపూర్) కార్పొరేటర్ దేవర కరుణాకర్ మృతి పట్ల మేయర్ సంతాపం వ్యక్తం చేశారు. దేవర కరుణాకర్ మరణ సమాచారం అందిన వెంటనే హుటాహుటిన సిటీ న్యూరో హాస్పిటల్‌కు వెళ్లి భౌతికకాయానికి నివాళ్లర్పించారు. ఆయన గుడి మల్కాపూర్ కార్పొరేటర్‌గా రెండు పర్యాయాలు పనిచేసినట్టు మేయర్ తెలిపారు. కార్వాన్, నాంపల్లి కార్పొరేటర్ ఎన్నికల్లో పోటీ చేశారని తెలిపారు. సీనియర్ కార్పొరేటర్ చనిపోవడం చాలా బాధాకరమైన విషయమన్నారు. కార్పొరేటర్‌గా నిరంతరం ప్రజల సమస్యలపై పోరాడేవారనీ, అన్ని పార్టీల కార్పొరేటర్లతో చాలా సఖ్యతగాను, సౌమ్యుడుగాను ఉండేవారని గుర్తు చేసుకున్నారు. జీహెచ్ఎంసీ కౌన్సిల్ సమావేశంలో నూ సభ సజావుగా జరిగేందుకు సహకరించేవారని మేయర్ గుర్తు చేసుకున్నారు. వారి కుటుంబ సభ్యులకు మేయర్ సానుభూతిని వ్యక్తం చేశారు.

దేవరకరుణాకర్ మృతికి కమిషనర్ సంతాపం

గుడిమల్కాపూర్ కార్పొరేటర్ దేవరకరుణాకర్ మరణించడం పట్ల జీహెచ్ఎంసీ కమిషనర్ డీఎస్.లోకేష్ కుమార్ దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. కార్పొరేటర్‌గా రెండు పర్యాయాలు పని చేశారనీ, ఎంతో సామ్యుడుగా పేరు గాంచాడని కొనియాడారు. ఆయన మృతి బాధాకరమన్నారు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని వ్యక్తం చేశారు.

చిన్నారి గొంతుకు మాంజా తగిలి తీవ్ర గాయం

- నాగోల్ బ్రిడ్జిపై ఘటన

నవతెలంగాణ-నాగోల్/సరూర్‌నగర్

తండ్రితో కలిసి బైక్‌పై వెళ్తున్న ఓ చిన్నారి గొంతుకు పతంగుల మాంజా తగిలి తీవ్ర గాయమైంది. ఈ ఘటన నాగోల్ వంతెనపై చోటుచేసుకుంది. ఇన్‌స్పెక్టర్ మధుసూదన్, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. వనస్థలిపురం కమలానగర్ ప్రాంతానికి చెందిన వినయ్‌కుమార్ తన ఆరేండ్ల కూతురు కీర్తితో కలిసి నాగోల్ బ్రిడ్జి పై నుంచి వెళ్తున్నాడు. ఈ క్రమంలో బ్రిడ్జిపైన ఉన్న విద్యుత్ స్తంభానికని వేలాడుతున్న మాంజా (దారం) చిన్నారి గొంతుకు తగలడంతో ఆమెకు తీవ్ర గాయాలయ్యాయి. హుటాహుటిన బాలికకు స్థానిక ఆస్పత్రిలో ప్రథమ చికిత్స అందించి, మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ఎల్బీనగర్ చింతల్ కుంటలోని రెయిన్ బో చిల్డ్రన్స్ హాస్పిటల్‌కు తరలించారు. కీర్తికి ఎలాంటి ప్రాణాపాయం లేదని ప్రస్తుతం ఐసీయూలో ఉందని తెలిసింది. వినయ్ కుమార్‌కు ముక్కుకు గాయాలయ్యాయని పోలీసులు తెలిపారు. వినయ్‌కుమార్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

'ప్రజారోగ్య పరిరక్షణే ప్రభుత్వ ధ్యేయం'

నవతెలంగాణ-బడంగ్‌పేట్

రాష్ట్ర ప్రభుత్వం ప్రజారోగ్య పరిరక్షణ కోసం ఎంతో కృషి చేస్తుందని, పారిశుధ్య కార్మికులు ఆరోగ్యంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఇబ్రం శేఖర్ అన్నారు. శుక్రవారం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ గ్రామంలోని డివిజన్ కార్యాలయంలో పారిశుధ్య కార్మికులకు సబ్బులు, చేతులకు గ్లౌజులు తదితర సరుకులను అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పనిచేసే పారిశుధ్య కార్మికులు ఆరోగ్యంగా ఉంటేనే కాలనీల్లోని ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ప్రభుత్వం కార్మిక సమస్యలను పరిష్కారం చేసి వారి అభివృద్ధి సంక్షేమానికి ఎంతో కృషి చేయాలన్నారు. కార్పొరేషన్‌లో మున్సిపల్ కార్మికులు బాగా పని చేయటం వల్లనే దేశంలోనే స్వచ్ఛ్ సర్వేక్షణ్ అవార్డు అందుకున్నామని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు వంగెటి ప్రభాకర్ రెడ్డి, మనోహర్, ఎర్ర మహేశ్వరి జైహింద్, బాలు నాయక్, పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్బీనగర్‌లో సంక్రాంతి సంబురాలు




నవతెలంగాణ-ఎల్బీనగర్

భోగి మంటలు, ముగ్గుల పోటీలు, ముచ్చటగొలుపు గొబ్బెమ్మలు, గంగిరెద్దుల విన్యాసాలు, పతంగుల రెపరెపలతో సంక్రాంతి సందడి మొదలైంది. ఎల్బీనగర్‌లో బిగ్ బజార్ పక్కన ఉన్న ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో మహిళా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన సంబురాల్లో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, జయ చంద్రారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఛైర్‌పర్సన్ దేవిరెడ్డి కమల సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. మహిళలు ఎంతో ఉత్సాహంగా పతంగులు ఎగురవేస్తూ సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలను, మోడీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి నిధులు, పరిశ్రమలు మంజూరు చేయకుండా మోసం చేస్తున్న తీరును ముగ్గుల రూపంలో ప్రదర్శించారు. అలాగే పెరిగిన పెట్రోల్, డీజల్, గ్యాస్ వల్ల సామాన్యులు బతకలేక తీవ్ర నిరాశతో ఉన్నారని తదితర వాటిమీద కూడా ముగ్గులు వేశారు. కార్యక్రమంలో కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయం ఛైర్మెన్ ఈశ్వరమ్మ యాదవ్, మాజీ కార్పొరేటర్లు కొప్పుల విఠల్ రెడ్డి, పద్మ నాయక్, సీనియర్ నాయకులు, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

జీహెచ్ఎంసీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

- సీఐటీయూ నాయకులు కీసరి నర్సిరెడ్డి



నవతెలంగాణ-హయత్‌నగర్

కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 20న జీహెచ్ఎంసీ కార్యాలయం ముందు చేపట్టనున్న ధర్నాను విజయవంతం చేయాలని సీఐటీయూ హయత్‌నగర్ సర్కిల్ కార్యదర్శి కీసరి నర్సిరెడ్డి, జీహెచ్ఎంసీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఆలేటి ఎల్లయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం హయత్‌నగర్ డివిజన్ పరిధిలో ఉన్న కార్మికులతో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ నిత్యం జీహెచ్ఎంసీ కార్మికులు అనేక రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారని వారికి ప్రమాద బీమా ఇన్సూరెన్స్, వైద్యానికి అయ్యే ఖర్చును జీహెచ్ఎంసీ చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రమాదాలకు గురైన కార్మికులకు నష్టపరిహారం, జీహెచ్ఎంసీ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని తదితర డిమాండ్లపై ఈనెల 20న జీహెచ్ఎంసీ జోనల్ ఆఫీస్ ముందు జరిగే ధర్నాలు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జీహెచ్ఎంసీ ఉపాధ్యక్షులు టి.చుక్కమ్మ, అంజమ్మ, పద్మ, ప్రమీల, శ్రీరాముడు, వెంకటేశ్ పాల్గొన్నారు.

దాడులు చేస్తున్నా..నిర్లక్ష్యం వీడరు..!

- ప్రమాదాలెన్ని జరిగిన పట్టించుకోని ప్రయివేటు ట్రావెల్స్ ఆపరేటర్లు
- పండుగవేళ..ప్రయాణికుల ప్రాణాలతో చెలగాటం
- తనిఖీల్లో బయటపడిన ప్రయివేట్ బస్సు నిర్వాహకుల డొల్లతనం
- నాలుగు రోజులుగా 54 బస్సులపై కేసులు
- రూ.1.20 లక్షల జరిమానా వసూలు
- 19 వరకు కొనసాగనున్న తనిఖీలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రభుత్వం ఎన్ని కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నా ప్రయివేటు ట్రావెల్స్ బస్సుల నిర్వహకుల తీరులో ఎలాంటి మార్పు రావడం లేదు. నిత్యం ఎక్కడో ఒక చోట ఆయా బస్సులు ప్రమాదానికి గురవుతున్నా.. నిర్లక్ష్యం వీడడం లేదు. ఫలితంగా అనేక మంది గాయపడడమే కాకుండా.. కొంతమంది ప్రాణాలు కూడా కోల్పోతున్నారు. అయినా ప్రయివేటు ట్రావెల్స్ ఆపరేటర్లు నిబంధనలు పట్టించుకోకపోవడం శోచనీయం. కేవలం సంపాదనే లక్ష్యంగా ట్రావెల్స్ బస్సులను నడిపిస్తున్న యజమానులు వక్రమార్గంలో సీజన్‌ను బట్టి ప్రయాణికులను నట్టేట ముంచుతున్నారు. ఈ నేపథ్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రయాణికుల అవసరాన్ని ఆసరా చేసుకుని కొన్ని ప్రయివేటు ట్రావెల్స్ నిర్వహకులు ఇష్టారీతిన చార్జీలు పెంచి ప్రయాణికుల నుంచి అందినకాడికి దోచుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్యాసింజర్ సర్వీసులను నడిపిస్తున్న ప్రయివేటు ట్రావెల్స్ బస్సుల యాజమాన్యాల పట్ల రవాణా శాఖ కఠిన నిబంధనలు విధించినప్పటికీ ఈ పండుగ సీజన్‌లో వాటిని ఏ మాత్రం పట్టించుకోలేదని అధికారుల తనిఖీల్లో తేటతెల్లమైంది. ఈనెల 10 తేదీ నుంచి శుక్రవారం వరకు నగరంలోని పలు జాతీయ రహదారులపై హైదరాబాద్ జాయింట్ ట్రాన్స్‌పోర్టు కమిషనర్(జేటీసీ) జె.పాండురంగ నాయక్ ఆధ్వర్యంలో ఖైరతాబాద్, మలక్‌పేట్, తిరుమలగిరి, టొలిచౌకి, బండ్లగూడ ఆర్టీవో అధికారులు చేపట్టిన తనిఖీల్లో ప్రయివేటు బస్సుల యాజమాన్యాల డొల్లతనం బయటపడింది. ఆపరేటర్లు యథేచ్ఛగా నిబంధనలను తుంగలో తొక్కినట్టు స్పష్టమైంది. అయితే అధికారులు సైతం కేవలం ప్రమాదాలు జరిగినప్పుడో, పండుగ సీజన్‌లోనో కాకుండా అప్పుడప్పుడు ప్రత్యేక తనిఖీలు చేపడితే ఇలాంటి వాటికి ముకుతాడు వేయవచ్చునని పలువురు ప్రయాణికులు సూచిస్తున్నారు.

ఇదిలావుంటే సంక్రాంతి పండుగ నేపథ్యంలో గ్రేటర్ హైదరాబాద్ నుంచి ఆంధ్ర, తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాలకు దాదాపు 900 నుంచి వెయ్యి వరకు ట్రావెల్స్ బస్సులు రాకపోకలు సాగిస్తుండగా.. ఇందులో వందలాది ప్రయాణికులను తరలిస్తాయి. వీటిల్లో చాలా బస్సులు కాంట్రాక్ట్ క్యారియర్ కింద నమోదు చేసుకుని స్టేజీ క్యారియర్ల కింద తిప్పుతున్నాయి. సంపాదనే పరమావధిగా నడిపిస్తూ.. ప్రయాణికుల భద్రతకు సంబంధించి నిబంధనలు తుంగలో తొక్కుతున్నాయి. అగ్ని ప్రమాద నిరోధక చర్యలు లాంటి కనీస జాగ్రత్తలు సైతం తీసుకోవడం లేదు. అగ్నిమాపక యంత్రాలతో పాటు డ్రైవింగ్, ఫిట్‌నెస్, పీయూసీ వంటి కీలకమైన సర్టిఫికెట్లు లేకుండానే వందల కిలోమీటర్ల మేర బస్సులు రాకపోకలు సాగిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే రవాణాశాఖ అధికారులు ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. మరో అయిదు రోజులు పాటు ఈ తనిఖీలు నిర్వహించనున్నారు. కాగా గత నాలుగు రోజులుగా రవాణా అధికారులు 200లకుపైగా బస్సులను తనిఖీ చేయగా 54 బస్సులపై కేసులు నమోదు చేశారు. ఇందులో కొన్ని బస్సులను స్వాధీనం చేసుకున్నారు. ఆయా బస్సుల నుంచి కాంపౌడింగ్ ఫీజు కింద రూ.1.20 లక్షల వరకు జరిమానా వసూలు చేయడం గమనార్హం. అధికారులు ఇంత చేసినా ప్రయివేటు ట్రావెల్స్ నిర్వహకులు పట్టించుకోవడం లేదు. ప్రతియేటా పండుగ సమయంలో పట్టుకోవడం.. జరిమానాలు విధించడం పరిపాటిగా మారింది. కానీ వారిలో ఏ మాత్రం మార్పు కనిపించడంలేదు. ఇప్పటికైనా అధికారులు ఇలాంటి వారి విషయంలో కఠినంగా వ్యవహరించాలని పలువురు ప్రయాణికులు కోరుతున్నారు.

అధిక ధరలు వసూలు చేయొద్దు



పండుగ వేళ ప్రయివేటు ట్రావెల్స్ బస్సు ఆపరేటర్లు టీఎస్ ఆర్టీసీ లాగే చార్జీలు వసూలు చేయాలి. ఇష్టారాజ్యంగా వ్యవహరించొద్దని హెచ్చరిస్తున్నాం. వ్యాలిడ్ పర్మిట్లు, ఫిట్‌నెస్, పరిమితికి మించకుండా ప్రయాణికులు తీసుకువెళ్లాలి. క్వాలిఫై డ్రైవర్లు, ఫస్ట్ ఏయిడ్ బాక్స్, అగ్నిమాపక సిలిండర్ వంటివి ఏర్పాటు చేయాలి. లేకుంటే కఠిన చర్యలు తప్పవు. అక్రమ రవాణాను అరికట్టేందుకు ఇప్పటికే ఆర్టీఏ అధికారులతో కూడిన బృందాలు తనిఖీలు చేపడుతున్నాయి. ప్రజలు సైతం ప్రభుత్వ ప్రమాణాలు పాటించని వాహనాల్లో ప్రయాణం చేయకూడదు. అదే సమయంలో ప్రయివేట్ ఆపరేటర్లు నిబంధనలు అతిక్రమించొద్దు. ప్రయాణికులను వారివారి గమ్యస్థానాలకు సురక్షితంగా చేర్చాలి. సంక్రాంతి పండుగను అందరూ సంతోషంగా జరుపుకోవాలి.

-జె.పాండురంగ నాయక్, జాయింట్ ట్రాన్స్‌పోర్టు కమిషనర్, హైదరాబాద్

పేదల గుడిసెలు కూల్చివేత అక్రమం

- మాజీ జెడ్పీటీసీ వెంకట్ గౌడ్



నవతెలంగాణ-సంతోష్‌నగర్

సైదాబాద్ లోకాయుక్త కాలనీలో ప్రభుత్వయేతర భూముల్లో పేదల గుడిసెలను కూల్చివేయడం అక్రమం అని మాజీ జెడ్పీటీసీ వెంకట్ గౌడ్ అన్నారు. సైదాబాద్ ఎస్బీహెచ్ కాలనీ, ఏ-వన్ కమ్యూనిటీ హాల్‌లో ఆశ్రయం పొందుతున్న గుడిసెవాసులను పరామర్శించి వారికి రూ.5వేలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదలను నిస్సహాయులుగా మార్చితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. బాధితులకు ఇండ్ల పట్టాలు లేదా అక్కడే డబుల్ బెడ్ రూం ఇండ్లు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. బాధితులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు చారకొండ మండల అగ్రహారం తండా ఉప సర్పంచ్ నేనవత్ రూప్ సింగ్ నాయక్, హీరాలాల్ నాయక్, తెలంగాణ రాష్ట్ర ఎస్టీ యూనియన్ మీడియా ఇన్‌చార్జి సింగ్ జర్నలిస్ట్, స్థానిక నాయకులు, కార్యకర్తలు, సభ్యులు, పెద్దలు, మహిళలు, యువకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ట్రేడ్ లైసెన్స్ లేని వ్యాపార సముదాయాలు సీజ్

- కమిషనర్ సీహెచ్ నాగేశ్వర్



నవతెలంగాణ-మీర్‌పేట్

ట్రేడ్ లైసెన్స్ లేని వ్యాపార సముదాయాలను సీజ్ చేస్తామని మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సీహెచ్ నాగేశ్వర్ హెచ్చరించారు. మంగళవారం కార్పొరేషన్ పరిధిలో సీనియర్ అసిస్టెంట్ కిషోర్ ఆధ్వర్యంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ టీం జిల్లెలగూడలోని షాపులను, వ్యాపార సముదాయాలను తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాగేశ్వర్ మాట్లాడుతూ మున్సిపల్ కార్యాలయం నుంచి ఎలాంటి అనుమతి తీసుకోకుండా వ్యాపారం చేస్తున్న వ్యాపార సముదాయాలను సీజ్ చేస్తామని తెలిపారు. ఇప్పటికే చాలా సార్లు నోటీసులు జారీ చేశామని చెప్పారు. కొంత మంది వ్యాపారులు ట్రేడ్ లైసెన్స్ తీసుకోకుండా షాపులు, హోటల్స్, హాస్పిటల్స్, హాస్టల్స్ చేస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటికీ ట్రేడ్ లైసెన్స్ తీసుకొని వారికి ఈరోజు చివరి అవకాశంగా నోటీసులు అందజేశామని తెలిపారు. ఈతనిఖీల్లో ట్రేడ్ లైసెన్స్ విభాగం బిల్ కలెక్టర్లు మైకాంత్, పరమేష్, నాగేష్, రమేష్, బాబు, హరి, ప్రవీణ్, రంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విజయవంతంగా యూటీఎఫ్ మహాసభ


- భారీ ర్యాలీగా బయలుదేరి సభ ప్రాంగణానికి చేరుకున్న ఉపాధ్యాయులు
- పాల్గొన్న కేరళ మాజీ మంత్రి



నవతెలంగాణ-తుర్కయాంజల్

తుర్కయాంజల్ మున్సిపాలిటీ పరిధి మన్నెగూడలోని సార్థ కాన్వెన్షన్‌లో నిర్వహిస్తున్న టీఎస్ యూటీఎఫ్ 5వ రాష్ట్ర మహాసభలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉపాధ్యాయ నాయకులు రాగన్నగూడ ప్రభుత్వ పాఠశాల నుంచి భారీ ర్యాలీగా బయలుదేరి నినాదాలతో సభా ప్రాంగణానికి చేరుకున్నారు. ఈ ర్యాలీలో కేరళ మాజీ మంత్రి కె.కె శైలజ టీచర్, యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కె. జంగయ్య, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు గాలయ్యతో కలిసి పాదయాత్రలో పాల్గొన్నారు. పతాకావిష్కరణ అనంతరం అమరవీరులకు నివాళులు అర్పించారు. నాయకులు సభ ప్రాంగణాన్ని స్వాగత తోరణాలతో, యూటీఎఫ్ జెండాలతో అందంగా అలంకరించారు. ఆహూతులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. సభ ప్రాంగణంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఏర్పాటు చేసిన కార్టూన్లు ప్రభుత్వం విద్యా విధానంపై అవలంబిస్తున్న విధానాన్ని ఎత్తి చూపాయి. విశ్లేషకులను ఆలోచింపచేసే విధంగా ఉన్నాయి. శనివారం ప్రతినిధుల సభ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. నవతెలంగాణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బుక్ హౌస్‌లో ఉపాధ్యాయులు ఉత్సాహంగా పుస్తకాలు కొనుగోలు చేశారు.





భోగి, మకర సంక్రాంతి శుభాకాంక్షలు

- విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



నవతెలంగాణ-బడంగ్‌పేట్

రాష్ట్ర ప్రజలకు భోగి, మకర సంక్రాంతి పండుగ సందర్భంగా విద్యాశాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. భోగి మంటలు, రంగవల్లులు, హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దుల ఆటలు, గాలిపటాల సందడిలు, పైరుపచ్చల కళకళలకు నెలవు కావాలని మంత్రి ఆకాంక్షించారు. భోగి, మకర సంక్రాంతి, కనుమ పండుగలను జిల్లాలో ఉన్న ప్రతీ కుటుంబం సంతోషంగా జరుపుకోవాలని కోరారు. రైతుల కృషి ఫలించి పంటలు ఇళ్లకు చేరే సంతోష సమయంలో ఈ పండుగను జరుపుకుంటున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి కె. చంద్ర శేఖర్ రావు నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం రైతులకు పెట్టుబడిని అందిస్తూ, పండించిన పంటలకు గిట్టుబాటు ధరలను కల్పిస్తుండటంతో అన్నదాతలకు అసలైన సంక్రాంతి వచ్చిందని పేర్కొన్నారు. ఈ ఏడాదంతా రైతులకు శుభం జరగాలని, జిల్లా అంతటా కొత్త వెలుగులు నిండి భోగభాగ్యాలతో కళకళలాడాలని జన జీవితాలకు కొత్త వెలుగులు రావాలని ఆమె ఆకాంక్షించారు.


ఘనంగా జేటీసీ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఖైరతాబాద్ ఆర్టీఏ కార్యాలయంలో శుక్రవారం హైదరాబాద్ జాయింట్ ట్రాన్స్‌పోర్టు కమిషనర్(జేటీసీ) జె.పాండురంగ నాయక్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జేటీసీకి ఆర్టీవో ఎల్.రాంచందర్, ఎంవీఐలు శ్రీనుబాబు, బోడేశ్రీ, ఏవోలు హనుమంతేశ్వర్ రావు, పద్మావతి, మహిళ ఉద్యోగులు, ఇతర సిబ్బంది కలిసి పూలబోకే అందించారు. అనంతరం జేటీసీతో కేక్ కట్ చేసి తినిపించారు. సంక్రాంతి పండుగ పురస్కరించుకుని ఉద్యోగులకు జేటీసీ భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంక్రాంతి పండుగను అధికారులు, ఉద్యోగులు, వినియోగదారులు ఆనందంగా జరుపుకోవాలని, సుఖ శాంతులతో జీవించాలని ఆయన కోరారు.

లూయిస్ బ్రెయిలీ జయంతి ఉత్సవాలు



నవతెలంగాణ-హయత్‌నగర్

మన్సూరాబాద్ డివిజన్ హయత్‌నగర్ వీరన్న గుట్టలో ప్రతిభావంతుల వికలాంగుల సేవా సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన లూయిస్ బ్రెయిలీ జయంతి ఉత్సవాలకు స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి విచ్చేసి అక్కడున్న వికలాంగులకు ట్రై సైకిల్లు, సంక కర్రలు అంధులకు చేతి కర్రలు, క్యాలెండర్లు అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ లూయిస్ బ్రెయిలీ అందించిన లిపి ద్వారా ఎంతోమంది జీవితాల్లో మనోధైర్యాన్ని, వెలుగుని నింపారని తెలియజేశారు. క్యాలెండర్‌లో పేపర్ స్పర్శ తాకుతూ వివరిస్తున్న వ్యక్తిని చూడటం తన అదృష్టంగా భావిస్తూ ఎంతో ఆశ్చర్యంగా అనిపించిందన్నారు. సంవత్సరం, తేదీ, నెలలు, వారాలు ప్రతి ఒక్కటి ఆ చుక్కల ద్వారా వివరిస్తూ స్పష్టంగా తెలియజేసిన అంధులుకు శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో నిర్వాహకులు పండరయ్య, రామచంద్రయ్య, రావు, పాండు, భాస్కర్, సుధాకర్, వెంకన్న రవీందర్ రెడ్డి, బీజేపీ నాయకులు కోటయ్య మంగయ్య వినోద్ తదితరులు పాల్గొన్నారు.

పతంగుల కళ.. పీర్జాదిగూడ ఫిదా

- మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మురిసిన చిన్నాపెద్దా
- మేయర్ జక్క వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో సంక్రాంతి సంబురాలు




నవతెలంగాణ-బోడుప్పల్

సంక్రాంతి పండుగ అంటేనే నూతన ఉత్సాహాన్ని నింపుతుంది. అందులో ముగ్గుల పోటీలు, పతంగుల పోటీలతో చిన్నాపెద్దలు మురిసిపోయారు. శుక్రవారం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ జక్క వెంకట్ రెడ్డి నేతృత్వంలో నిర్వహించిన పతంగుల పండుగ అందరినీ సందడిలో ముంచెత్తింది. ఏవీ ఇన్ఫోర్డైడ్ గ్రౌండ్‌లో ఏర్పాటుచేసిన కైట్ ఫెస్టివల్‌లో చిన్నా పెద్దా అనే తారతమ్యం లేకుండా అందరూ పాల్గొని ఉత్సాహంగా పతంగులను ఎగురవేసి సంబర పడ్డారు. ఈ సందర్భంగా మేయర్ జక్క వెంకట్ రెడ్డి మాట్లాడుతూ పండుగ రోజున అందరూ ఒకే సమూహంగా చేరి సంబురాలు జరుపుకోవాలనే ఉద్దేశంతో గత ఆదివారం ముగ్గుల పోటీలు, నేడు కైట్ ఫెస్టివల్‌ను ఏర్పాటు చేశామని అన్నారు. కార్యక్రమంలో కార్పొరేషన్ కార్పొరేటర్లు కొడే పోచయ్య, కె.సుభాష్ నాయక్, అమర్ సింగ్, మద్ది యుగంధర్ రెడ్డి, భీంరెడ్డి నవీన్ రెడ్డి, హరిశంకర్ రెడ్డి, బచ్చా రాజు, బీఆర్ఎస్ నేతలు ఏనుగు మనోరంజన్ రెడ్డి, బైటింటి ఈశ్వర్ రెడ్డి, లేతాకుల రఘుపతి రెడ్డి, యడవల్లి రఘువర్ధన్ రెడ్డి, ఎండీ జావేద్ ఖాన్, పైళ్ల ప్రభాకర్ రెడ్డి,మల్లం వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అరోరా కాలేజీలో సంక్రాంతి సంబురాలు



నవతెలంగాణ-బోడుప్పల్

పర్వతాపూర్‌లోని అరోరా టెక్నాలజికల్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ కాలేజీలో స్టూడెంట్ ఆక్టివిటీ కమిటీ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు, గంగిరెద్దుల విన్యాసాలు, ఆకాశాన్ని అంటిన పతంగులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం ముగ్గుల పోటీల్లో గెలిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కళాశాల డైరెక్టర్ శ్రీకాంత్ జట్ల, వివిధ విభాగాధిపతులు కళాశాల సిబ్బందికి, విద్యార్థులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో హ్యుమానిటీస్ అండ్ అప్లైడ్ సైన్సెస్ విభాగాధిపతి డాక్టర్ అజయ్ కుమార్, సాక్ కో ఆర్డినేటర్ శ్రవణ్ కుమార్ రెడ్డి, ఫస్టివిటీస్ కో ఆర్డినేటర్ సుప్రియ, అసిస్టెంట్ రిజిస్టర్ బాలకృష్ణారెడ్డి, విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

రెండు వారాల్లో ఆరు చోట్ల చైన్ స్నాచింగ్‌లు

నవతెలంగాణ-హయత్‌నగర్

నూతన సంవత్సరం ప్రారంభమై కనీసం రెండు వారాలు కూడా గడవకముందే రాచకొండ కమిషనరేట్ పరిధిలో ఆరు చోట్ల చైన్ స్నాచింగ్‌లు జరిగాయి. నిత్యం పోలీసు గస్తీ, పెట్రోలింగ్ వాహనాలు, చాలా చోట్ల సీసీ కెమెరాల నిఘా ఉన్న కూడా స్నాచింగ్‌లు జరుగుతున్నాయి. గతంలో సంక్రాంతి పండుగ వచ్చింది అంటే దొంగలు తాళం వేసి ఉన్న ఇండ్లను టార్గెట్ చేసుకుని చోరీలకు పాల్పడేవారు. కానీ ప్రస్తుతం ట్రెండ్ మార్చుకుని ద్విచక్ర వాహనాలపై వచ్చి ఒంటరి మహిళలు వెళ్లే ప్రాంతాల్లో నిఘా పెట్టి, స్నాచింగ్‌లు చేస్తున్నారు. ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో 3, నాచారం, మేడిపల్లి, ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్‌ల పరిధిలో చైన్ స్నాచింగ్‌లు జరిగాయి. నిందితులు ఎక్కువగా ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి ఒకేసారి రెండు, మూడు చోట్ల స్నాచింగ్‌లు చేస్తూ అక్కడి నుంచి ద్విచక్ర వాహనంపై పారిపోతున్నారు. ఫిర్యాదు స్వీకరించిన తర్వాత ఘటన స్థలానికి క్లూస్ టీం, ఎస్ఓటీ, క్రైమ్ టీం, సీసీఎస్, ఐటీసెల్ విభాగాల సిబ్బంది, అధికారులు సీసీ కెమెరాల ఆధారంగా నిందితులను పక్కా సమాచారంతో పట్టుకుంటున్నారు.

నగరంలో ఎంత పెద్ద నేరం జరిగినా, కరుడుగట్టిన నేరస్తుడు అయిన ఇట్టే దొరికిపోతాడు. అందుకు గల ప్రధాన కారణం ప్రతి గల్లీలో సీసీ కెమెరాల నిఘా ఏర్పాటు ఉండటం. మహిళలు ప్రధానంగా ఒంటరిగా వెళ్తున్న వారిని దొంగలు దొంగతనాలు, చైన్‌స్నాచింగ్‌లకు పాల్పడుతున్నారు. ముఖ్యంగా పోలీసుల సూచనల మేరకు మహిళలు వారి ఒంటిపై విలువైన ఆభరణాలు ధరించి వాహనాలపై, ఒంటరిగా వెళ్తున్న క్రమంలో చీర కొంగును చుట్టూ కప్పుకొని, స్నాచింగ్ జరిగినప్పుడు ధైర్యంగా ప్రతిఘటించాలి. దొంగతనాలు గాని, స్నాచింగ్‌లు గాని జరిగిన వెంటనే 100కు లేదా 9490617111కు సమాచారం చేరవేయాలి.

ప్రతి చోటా సీసీ కెమెరాలతో నిఘా



నగరంలో ఎలాంటి నేరాలకు పాల్పడిన, ఎంత కరుడు గట్టిన నేరస్తుడు అయిన వెంటనే పోలీసులకు చిక్కడం ఖాయం. ప్రతిచోటా సీసీ కెమెరాల నిఘా ఉంది. ఇటీవల ఎల్బీనగర్‌లో జరిగిన చైన్ స్నాచింగ్ నిందితుడి కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశాం. త్వరలోనే నిందితుడిని పట్టుకుంటాం.

-శ్రీధర్ రెడ్డి, ఏసీపీ, ఎల్బీనగర్

ఘనంగా కైట్ ఫెస్టివల్



నవతెలంగాణ-కూకట్‌పల్లి

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఆల్విన్ కాలనీ, దయార్ గూడా ప్రాంతాల్లో కూకట్‌పల్లి స్వచ్ఛభారత్ అభియాన్ ఆధ్వర్యంలో కైట్ ఫెస్టివల్ శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మాధవరం కాంతారావు హాజరై బస్తీలోని చిన్నారులకు గాలిపటాలు ఉచితంగా అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగు సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందన్నారు. కార్యక్రమంలో అభియాన్ సభ్యులు, బీజేపీ నాయకులు, మహిళలు, కార్యకర్తలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి:ఎమ్మెల్యే



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన ప్రజా ప్రతినిధులు, వివిధ కాలనీలు, బస్తీల సంక్షేమ సంఘాల సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద తన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యలపై వినతి పత్రాలు అందజేశారు. సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

సీఐటీయూ జాతీయ మహాసభలు జయప్రదం చేద్దాం

- తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నిజాంపేట్ అధ్యక్షులు వెంకట రాజం



నవతెలంగాణ-దుండిగల్

ఈనెల 18 నుంచి 22వ తేదీ వరకు బెంగళూరులో నిర్వహించే సీఐటీయూ 17వ జాతీయ మహాసభలు జయప్రదం చేయాలని నిజాంపేట్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు జి వెంకట రాజం పిలుపునిచ్చారు. శుక్రవారం బాచుపల్లి వార్డ్ కార్యాలయం వద్ద సీఐటీయూ జెండావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నిజాంపేట్ అధ్యక్షులు వెంకట రాజం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ, కార్మిక చట్టాల సవరణ చేస్తూ కార్మికులను కట్టు బానిసలుగా చూసే ప్రక్రియ ప్రారంభించిందన్నారు. దీన్ని దేశంలో ఉన్నటువంటి అన్ని రంగాల కార్మికులు ఏకమై ప్రతిఘటించాలన్నారు. అదే సందర్భంలో కార్మిక చట్టాల సవరణ పేరుతో నాలుగు లేబర్ కోడ్‌లుగా అమలు చేయాలని కేంద్ర బీజేపీ ప్రభుత్వం చూస్తుందన్నారు. అలాగే కార్మిక చట్టాలను, భారత రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసే కుట్ర జరుగుతుందన్నారు. సమగ్ర చట్టం చేయాలని ఈఎస్ఐ, పీఎఫ్ పెన్షన్ సౌకర్యం లాంటివి కల్పించాలని అన్నారు. మున్సిపల్, అసంఘటిత కార్మికులకు రాష్ట్రవ్యాప్త రంగాల్లో పనిచేస్తున్న వారందరికీ కనీస వేతనం రూ. 26వేలు అమలు చేయాలని కోరారు. సీఐటీయూ జాతీయ మహాసభలలో దేశంలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి రానున్న కాలంలో సమస్యల పరిష్కారానికి రూపకల్పన చేసి పోరాటాలు నిర్వహిస్తామని చెప్పారు. కార్యక్రమంలో సీఐటీయూ, కేవీపీఎస్ నాయకులు బాలపీర్, నరసింహ, శ్రీను, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

జలమండలిలో ఘనంగా కైట్ ఫెస్టివల్

- గాలిపటాల కోసం రోడ్లపై పరుగెత్తకండి
- డైరెక్టర్లు రవికుమార్, స్వామి, ప్రవీణ్‌కుమార్



నవతెలంగాణ-సిటీబ్యూరో

సంక్రాంతి సంబురాల్లో భాగంగా శుక్రవారం జలమండలిలో కైట్ ఫెస్టివల్‌ను నిర్వహించారు. ఖైరతాబాద్‌లోని ప్రధాన కార్యాలయంలో టీఎన్జీవో జలమండలి విభాగం అధ్యక్షుడు మహేశ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డైరెక్టర్లు రవి కుమార్, ప్రవీణ్ కుమార్, స్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు ఉద్యోగులు, వినియోగదారులకు సంక్రాంతి పండగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యుల మధ్య సుఖ సంతోషాలతో పండగ జరుపుకోవాలని ఆకాంక్షించారు. గాలిపటాలను ఎగిరేసే సమయంలో జాగ్రత్తగా ఉండాలన్నారు. గాలిపటాల కోసం యువకులు రోడ్లపై పరుగులు తీయ్యరాదని కోరారు. అనంతరం ఉద్యోగులతో కలిసి గాలి పటాలు ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో జలమండలి ఇంజినీరింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజశేఖర్, హెచ్‌సీపీలో హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్బీ సెక్రటరీ రవీందర్ రెడ్డి, ఉమెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షురాలు సుగంధిని, టీజీవో జలమండలి శాఖ నాయకురాలు చంద్రజ్యోతి, టీఎన్జీవో సంఘం జనరల్ సెక్రటరీ అజయ్ సింగ్, నాయకులు సంతోష్, సాయికష్ణ, భరత్, నవీన్, వాటర్ వర్క్స్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు జయరాజ్, నారాయణ, లక్ష్మి నారాయణ, తెలంగాణ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు సతీశ్ కుమార్ లతో పాటు ఉద్యోగులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడిపై దాడి చేసిన వారిని వెంటనే శిక్షించాలి

- దళిత హక్కుల పోరాట సమితి



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

విద్యాబుద్ధులు నేర్పించే ఉపాధ్యాయుడిపై విచక్షణ మరిచిపోయి దాడి చేయడం హేయమైన చర్య అని, వారిని కఠినంగా శిక్షించాలని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కె ఏసురత్నం డిమాండ్ చేశారు. నిజామాబాద్ జిల్లాలో జరిగిన దాడిని ఖండిస్తూ శుక్రవారం జగద్గిరిగుట్ట డివిజన్ జగద్గిరిగుట్ట లాస్ట్ బస్టాప్‌లో డీహెచ్‌పీఎస్ నియోజకవర్గ అధ్యక్షులు కత్తుల దుర్గయ్య ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు హిందుమతం పేర ప్రజలపై తీవ్ర దాడికి దిగుతున్న బీజేపీ, ఆర్.ఎస్.ఎస్ కార్యకర్తలను, వెంటనే శిక్షించి జైలుకు పంపాలని డిమాండ్ చేశారు. బాబా సాహెబ్ అంబేద్కర్ మనకు రాజ్యాంగం ద్వారా కల్పించిన భావవ్యక్తీకరణ హక్కును, వాక్స్వాతంత్రం హక్కును కాలరాస్తు కేంద్ర ప్రభుత్వం, దేశాన్ని పెట్టుబడులకు తాకట్టుపెట్టి కార్మికుల కర్షకుల హక్కులను కాలరాస్తుందన్నారు. మతం ముసుగులో ప్రజలను మభ్యపెడుతూ ప్రజల మధ్య మతం గొడవలు సృష్టించి తమ పబ్బం గడుపుకోవాలని చూస్తుందని మండిపడ్డారు.. ప్రజలంతా రానున్న రోజుల్లో మనకు రాజ్యాంగం ద్వారా కలిగిన ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకుని మతోన్మాద బీజేపీని గద్దె దింపాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షులు చర్లపల్లి రాములు, బాబు, సామ్యూల్, రాజు, మల్లేష్, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.



తెలుగుదేశం పార్టీ అనుబంధ క్యాలెండర్‌ని ఆవిష్కరించిన రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్. కార్యక్రమంలో కాసాని వీరేష్ ముదిరాజ్, వంగు చంద్రశేఖర రావు, కరణం గోపి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

-నవతెలంగాణ, దుండిగల్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుల ఆధ్వర్యంలో రూపొందించిన 2023 సంవత్సర క్యాలెండర్‌ను శుక్రవారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ నివాసం వద్ద ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీనియర్ బీఆర్ఎస్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, కస్తూరి బాలరాజు, గౌసుద్దీన్, గుమ్మడి మధుసూదన్ రాజు, కుంట సిద్ధిరాములు, కిషోర్ చారి, మల్లేష్, రామిరెడ్డి, మల్లారెడ్డి, సతీష్, సాంబయ్య, వసంత, శేఖర్, శారద, వెంకటేష్, నారాయణరెడ్డి, ప్రభాకర్ చారి, లక్ష్మణ్ గౌడ్, ఉప్పలయ్య, ఇర్ఫాన్, క్రాంతి యాదవ్, భారతి తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

సీఐ సుధాకర్ అరెస్ట్: బెయిల్ మంజూరు



నవతెలంగాణ-అంబర్‌పేట

హైదరాబాద్‌లో ఓ సీఐ అరెస్టయ్యాడు. అంబర్‌పేట ఎస్‌హెచ్‌వో సీఐ సుధాకర్‌ను శుక్రవారం వనస్థలిపురం పోలీసులు అరెస్టు చేశారు. భూమి వ్యవహారంలో ఓ వ్యక్తిని మోసగించినట్టు సీఐపై ఆరోపణలు ఉన్నాయి. దాంతో ఈ కేసులో విచారణ అనంతరం సీఐను వనస్థలిపురం పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కందుకూరు మండల పరిధిలో కందుకూరు లిమిట్స్‌లో పది ఎకరాల భూమిని ఇప్పిస్తానని ఎన్‌ఆర్‌ఐ విజయ్‌కుమార్‌ను సీఐ నమ్మించాడు. ఈ మేరకు అతని నుంచి సీఐ పలు దఫాలల్లో రూ. 54 లక్షలు తీసుకున్నాడు. ఇదిలావుండగా ఆర్‌ఐగా విధులు నిర్వర్తిస్తూ సస్పెండ్‌కు గురైన రాజేశ్‌కు రూ.14లక్షలు సీఐ చెల్లించాడు. రాజేశ్‌ను ఎంఆర్‌వోగా విజయ్‌కుమార్‌కు పరిచయం చేశాడు. అతనే భూమిని రిజిస్ట్రేషన్ చేయించి ఇస్తాడని ఎన్‌ఆర్‌ఐను సీఐ నమ్మించాడు. అయితే మొత్తం డబ్బులు చెల్లించినప్పటికీ, ల్యాండ్ రిజిస్ట్రేషన్ కాకపోవడంతో ఎన్‌ఆర్‌ఐ తాను మోసపోయానని గ్రహించి ఈ నెల 6న వనస్థలిపురం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. నగదు, భూమికి సంబంధించిన వివరాలన్నింటినీ పోలీసులకు ఎన్‌ఆర్‌ఐ సమర్పించారు. వివరాలను పరిశీలించిన వనస్థలిపురం పోలీసులు సుధాకర్‌తోపాటు రాజేశ్‌ను అరెస్టు చేశారు. హయత్‌నగర్ కోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేసింది.

చిన్నారులకు గాలిపటాల పంపిణీ



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

సంక్రాంతి పండుగ అంటేనే పతంగుల పండుగని మహానుభావుల జయంతి ఉత్సవాల కమిటీ అధ్యక్షులు కట్టా నర్సింగ్రావు అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా కట్టా వారి సేవా కేంద్రం ఆధ్వర్యంలో బీజేపీ రఘురామ్ సౌజన్యంతో కేపీహెచ్‌బీ కాలనీ 3వ ఫేజ్ రమ్య గ్రౌండ్ ఎదురుగా కట్టా వారి సేవా కేంద్రం వద్ద శుక్రవారం15 సంవత్సరాల లోపు ఉన్న చిన్నారులకు ఉచితంగా గాలిపటాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కట్టా నరసింగరావు మాట్లాడుతూ రంగురంగుల గాలిపటాలతో చిన్నారులు సంబరాలు జరుపుకుంటారన్నారు. నింగికి నిచ్చెన వేసినట్టుగా గాలిపటాలను ఎగరేస్తూ చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ ఆనందంగా జరుపుకునే పండుగే సంక్రాంతి పండుగన్నారు. ఈ సంవత్సరం చిన్నారులకు 500 పతంగులను ఉచితంగా పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో కొల్లా శంకర్, అతోట శివరామ కుమార్, వాసిరెడ్డి లక్ష్మీనారాయణ, పచ్చినీడి తిరుపతిరావు, కట్టా సృజన్ తేజ తదితరులు పాల్గొన్నారు.

LOST OF DOCUMENT

జోగ చరిష్మ D/O జోగ రాంబాబు రోల్ నెం: 1537101386 10వ తరగతి SSC మెమో ఒరిజినల్‌ని మీర్‌పేట పరిసరాల్లో 9-01 -23 పోగొట్టుకున్నాను .మీరు ఎవరైనా కనుగొంటే దయచేసి దిగువ నంబర్‌ను క్రింద సంప్రదించండి. 9703677642,9985471088

IN THE COURT OF THE HON'BLE ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT : HAYATH NAGAR, RANGA REDDY DISTRICT.
O.S.NO. 945 OF 2022

Between:
ANKITA RAVI & OTHERS ...Plaintiff Nos. 1 to 3
And
1.THE TAHSILDAR, Abdullapurmet, Ranga Reddy District.
2.All concerned ...Defendants

NOTICE

Please take notice that the above suit filed against you before this Hon'ble Court Vide O.S.No. 945 of 2022. The above suit is posted on 6-02-2023 for your appearance make it convenient to appear on the said date at 10.30 A.M. either in person or through your counsel failing which the matter will be decided in your absence.

SCHEDULE OF PROPERTY

All that Open land of Plot bearing No. No.231, admeasuring 333 sq.yards or 278.42 Sq. Mtrs., in Sy No. 579 and 592, situated at PEDDA AMBERPET VILLAGE, Hayath Nagar Taluk, Presently in Abdullapurmet Mandal, Ranga Reddy District., vide registered Sale Deed No. 13371 of 1984, dated 13-12-1984, registered before sub-registrar, Hyderabad East, bounded by: North:Plot No.232,South:Plot No.230, East:Plot No.220,West:30 Feet Road

// By Order of the Court //
M. PRABHAKAR
Advocate
H.No.4-9-592/6,Vinayak Nagar Colony, Hayath Nagar,RR District.-501505
Cell: 9848284442

PUBLIC NOTICE

The General public is hereby informed that our clinet Shriram Finance Limited L.B.Nagar Branch. Hyderabad Dist is dealing with financing Business in the course of business **Sri. Basaram Nagaraj Yadav, S/o. B.Narasimha,** upproached our client for finance and accepted to deposit his title deeds in respet of his property i.e. All that the Farm Site No.628/4, in Survey Nos. 44, 45 and 64, admeasuring 250 Sq.yards or equivalent to 209.1 Sq.mtrs, "SRINIDHI'S IMPERIAL PARK", Situated at KONDAPUR Village (Ghatkesar Municipality), Ghatkesar Mandal, Medchal Malkajgiri Dist and Bounded as **follows:** NORTH Farm Site No.628/3 SOUTH: Farm Site No.628/5 EAST: 30' Wide Road,WEST: Neighbours Land. towards security for the loan availed by him. If any person or persons having any claim, right, title or interest in the above suid property may approach the undersigned within 7 days from the date of this publication or else our clinet will procecd with the transaction.

S.SRINIVAS Rao
A.SUPRIYA
Advocates
H.No.2-19-79/A/10/A.Balaji Enclave Extn. East Kalyanpur, Uppal,Hyderabad 500 039,Cell: 9948104019

ప్రతిభను వెలికితీసేందుకు ముగ్గులు దోహదం

- గాయత్రి గ్రామర్ స్కూల్ కరస్పాండెంట్ చైర్మెన్ అలివేలు మంగతాయారు



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

విద్యార్థినిల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు సంక్రాంతి ముగ్గులు దోహదపడతాయని గాయత్రి గ్రామర్ హైస్కూల్ చైర్మెన్ కరస్పాండెంట్ అలివేలు మంగతాయారు అన్నారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని రంగారెడ్డి నగర్ డివిజన్ ఆదర్శ్ నగర్‌లోని పాఠశాల ప్రాంగణంలో సంక్రాంతి ప్రతిబింబించే విధంగా ముగ్గుల పోటీలతోపాటు విశిష్టతను తెలియపరిచే కైట్ ఫెస్టివల్, హరిదాసు కీర్తనలు, గోరింటాకు కార్యక్రమాలను ప్రారంభించారు. విద్యార్థులకు విద్యతోపాటు సామాజిక అంశాల పట్ల అవగాహన కల్పిస్తూ విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దేందుకు తమ వంతు కృషి చేస్తున్నామన్నారు. విలువలతో కూడిన విద్యను అందిస్తూ భావిభారత పౌరులుగా తీర్చిదిద్దుతున్నామన్నారు. ప్రతి పండుగ విశిష్టత తెలియజేసే విధంగా పాఠశాలలో పలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

The general public are hereby informed that my client Sri Ramidi Vijayendar Reddy S/o. R.Yadi Reddy is the absolute owner and possessor of the below mentioned schedule property and my client acquired the same through the registered sale deed No. 10378 /2022, dated 12-12-2022 from Dubbaka Mallikarjun Reddy and he inturn acquired the same through the registered sale deed No.4338 /2000, dated 31-05-2000 from Merapati Balamani W/o. Ranga Reddy represented by her General power of Attorney holder Sri N.H Chandra mouleshwara Reddy (vide GPA document No.1176/1994 dated 24-9-1994). It is represented by my client that on 28-12-2022, while he was travelling by motor cycle from Pedda Amberpet to Hayathnagar, he lost his Original Link Document No.4338/2000 dated 31-5-2000 is lost/ misplaced and my client has made all efforts to trace the said document but could not trace out, inspite of the best efforts and whoever finds and posses the same may hand over to the under signed and the finder will be suitable rewarded and my client is contemplating to initiate appropriate action before the police.

SCHEDULE PROPERTY

All that piece and parcel of the Plot No.760, admeasuring 400 Sq.Yds in Sy No.197, Situated at Shivapriya Nagar, Gandicheruvu H/o. Koheda village, Abdullapurmet revenue Mandal, Ranga Reddy District and bounded by:NORTH : Plot No. 759,SOUTH : 30 FEET Road,EAST : Plot No.761,WEST : 30 FEET Road
If any person/s misuses the said document, it will be at his/her/their own risk and peril subject to the legal action at the hands of my client and such transaction, if any, will be null and void.

KONTHAM GOVIND REDDY,
ADVOCATE.
17-1-383/106, Flat No.202, Nagariya Apts,Vinay Nagar colony, Saidabad,Hyderabad -59. PH: 9848681345.

IN THE COURT OF HON BLE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL CUM CHIEF JDGE CITY CIVIL COURT,AT:HYDERABAD.
O.P.NO. 1617 OF 2017

BETWEEN:
Sararapu Janaki Ram ....Petitioner
AND
Shaik Mubarak and Others. ...Respondents.

To.
S.Khader Basaha ,S/o. B.S.Dastagori,Occ:Driver of Tipper bearing No.TS 10UA 2950,R/o.H.No.7-1-25, Begumpet,Hyderabad . ..R3

Please take Notice that the above OP is filed against you and others for grant of Compensassion the Hon'ble court posted above case on 17-1-2023.at 10.30 am for your appearance either in person or through an advocate, failing which the case will be heard and decided on merits in your absence.

(BY ORDER OF COURT)
M/s.P.Chandra Mouli, Advocate
H.No.8-1-58/5,Bangaru Enclave, Karmanghat,Hyderabad

IN THE COURT OF THE HON'BLE 3 rd ARC-CUM- 5 th JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT,AT HYDERABAD
E.A.NO. 56 OF 2019
IN
E.P.NO. 2 OF 2014
IN
O.S.NO. 6467 OF 2001

BETWEEN:
SMT.K.SATYAMMA
... Petitioner/Decree Holder/Plaintiff
AND
Sri Gaddam Vijay Kumar (died as per Lrs) And others Respondents
... Judgment Debtors/ Prop JDrs Nos.3 to 5

To,
1. G. PAVAN KUMAR aged about 30 years, son of Late G. Vijay Kumar, Occupation: Business,H.No.1-2-607/2/B/32/A (M.C.No.519), A.C.T. College, situated at Behind D.B.R.Mills, L.I.C. Colony Road,Hyderabad.
Respondent No.3
... Judgment Debtor No.3
2. Smt. G. SABITHA @ SONY aged about 26 years,Wife of not known to Decree Holder,Daughter of Late G. Vijay Kumar, Occupation: Private Employee, H.No. 1-2-607/2/B/32/A (M.C.No.519), A.C.T. College, situated at Behind D.B.R.Mills, L.I.C. Colony Road,Hyderabad.
Respondent No.5
... Judgment Debtor No.5

WHEREAS, the above named Petitioner/Decree Holder/Plaintiff, herein has filed, the above E.A.No.56 of 2019, for the amendment in the main E.P., before the above said Hon'ble Court. The above said E.A. is posted to 27-01-2023 at 10:30 A.M, for your (Judgment Debtors No.3 & 5/Defendants Nos.3 & 5) appearance, either in person or through, your learned counsel, failing which the above matter will be decided in your absence as per law.

(BY ORDER OF THE COURT)
M. PURUSHOTHAM,M. ANGAD P. ROHIT,Advocates
FLAT NO.G-2, in GROUND FLOOR, GHMC Door No.1-1-563/A/G-II, "SURABHI APARTMENTS (A-BLOCK)", New Bakaram, Golkonda Cross Road, Gandhinagar, Hyderabad-500020.
Ph: 9885055939, 8639861350

బీవీఆర్ఐటీలో సంక్రాంతి సంబురాలు





నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బీవీఆర్ఐటీ హైదరాబాద్ మహిళా కళాశాల ప్రాంగణంలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విభాగం ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. మొదట కళాశాల వైస్ ప్రిన్సిపల్ సీహెచ్ సునీల్ కుమార్ అందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ ఉత్సవాన్ని ప్రారంభించారు. పండుగ పురస్కరించుకొని వివిధ విభాగాలు ముగ్గులు వేయటం, గోరింటాకు డిజైన్లు, సంప్రదాయ వస్త్రధారణ, గాలి పటాలు ఎగురవేయడం, త్రీడీ మోడల్స్ తయారీ వంటి, అంశాలలో పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ముఖ్యంగా కళాశాల ప్రాంగణంలో పల్లె వాతావరణం కల్పించి గుడిసె నిర్మాణం, కోళ్లు, పొట్టేలు కట్టెల పొయ్యి మీద పొంగలిని వండటం, గంగిరెద్దు నృత్యం, రంగ వల్లికలు, చెరుకు గడలు, గొబ్బెమ్మలు వంటి వాటితో ఒక చిన్న గ్రామం వాతావరణ సృష్టించగా చూపరులను ఆకట్టుకునే విధంగా ఎంతో అట్టహాసంగా నిర్వహించారు. అకాడమిక్ ప్రొఫెసర్ జే విష్ణువర్ధన్ పండుగ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ఈసీఈ విభాగం అధిపతి అన్వర్ భాషా పటాన్ మాట్లాడుతూ కరోనా మహమ్మారి కారణంగా మూడేండ్లుగా ఉత్సవాలు ఘనంగా నిర్వహించలేకపోయామని ఇకనుంచి ప్రతి సంవత్సరం ఇదేవిధంగా జరుపనున్నామని తెలిపారు. విద్యార్థినిలు పలు నృత్య ప్రదర్శనలు, హరికథలు, వంటి కార్యక్రమాలతో అలరించారు. అనంతరం కళాశాల ఆచార్యులు, విద్యార్థినిలు గాలి పటాలను ఎగురవేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్, వివిధ విభాగాధిపతులు వివిధ ఇన్‌చార్జులు, కళాశాల ఏవోలు సిబ్బంది సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తెలుగు సంప్రదాయానికి ప్రతీక సంక్రాంతి ముగ్గులు

- అబిడ్స్ ఏసీపీ వెంకట్ రెడ్డి



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

తెలుగు సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా సంక్రాంతి ముగ్గులు నిలుస్తాయని అబిడ్స్ ఏసీపీ వెంకట్ రెడ్డి అన్నారు. సంక్రాంతి పర్వదినం పురస్కరించుకొని జగద్గిరిగుట్ట డివిజన్ మగ్దూం నగర్‌లోని శ్రీ చైతన్య విద్యానికేతన్ పాఠశాలలో మేడ్చల్ జిల్లా ట్రస్మా అధ్యక్షులు, పాఠశాల చైర్మెన్ కరస్పాండెంట్ శివరాత్రి యాదగిరి ఆధ్వర్యంలో పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు వారి తల్లులచే ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయనతోపాటు జగద్గిరిగుట్ట సీఐ వి.సైదులు, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షులు గుంజా శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ గూడ వరమ్మ, ఎస్సై యాదగిరి, హాజరై ముగ్గులు తిలకించారు. పేరెంట్స్ విభాగంలో ప్రథమ బహుమతి తరిగొప్పుల జ్యోతి, రెండో విజేతగా స్వాతి, మూడో విజేతగా యశోద, ప్రోత్సాహక బహుమతి చంద్రకళతోపాటు విద్యార్థుల విభాగంలో ప్రథమ బహుమతి రాగవర్షిని, రెండో బహుమతి ప్రజ్ఞతేజ, మూడో బహుమతి వి. అక్షయ అందుకున్నారు. ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు వంటింటికే పరిమితం కాకుండా వారిలో ఉన్న ప్రతిభను వెలికి తీస్తే సమాజంలో పేరు ప్రఖ్యాతలు వస్తాయన్నారు. సీఐ పి. సైదులు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి పండుగకు ఎంతో విశిష్టత ఉందని అన్నారు. మేడ్చల్ జిల్లా ట్రస్మా అధ్యక్షులు, పాఠశాల కరస్పాండెంట్ శివరాత్రి యాదగిరి మాట్లాడుతూ ప్రతి ఏడు సంక్రాంతి పర్వదినం పురస్కరించుకొని పాఠశాలలో ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులను వారి తల్లిదండ్రులను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ శివరాత్రి మంగ యాదగిరి, నాయకులు మోజెస్ రాము, ఇన్‌చార్జ్ గీత, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

The General public is hereby informed that our clinet Shriram Finance Limited L.B.Nagar Branch, Hyderabad Dist is dealing with financing business in the course of business **Smt. Yalala Sujatha Reddy, W/o. Surender Reddy,** approached our client for finance and accepted to deposit her title deeds in respct of her property i.c. All that the house bearing No.1-96/1 (Old H.No.18-27/1), in Gramakantham, admeasuring 228 Sq.yards, having plinth area 384 Sq.fts, Situated at Shabad Ho. Golluri Guda Village, Shabad Mandal, Ranga Reddy District and **Bounded as follows:**
NORTH Erravally Venkataiah &11 Feet Road,SOUTH Yalala Chandrashekar Reddy, EAST : Yalala Chandrashekar Reddy, WEST Yalala Chandrashekar Reddy & House of Erravally Balaiah,towards security for the loan availed by her. If any person or persons having any claim, right, title or interest in the above said property may approach the undersigned within 7 days from the date of this publication or else our clinet will proceed with the transaction.

S.SRINIVAS Rao,
A.SUPRIYA
Advocates
H.No.2-19-79/A/10/A.Balaji Enclave Extn. East Kalyanpur, Uppal,Hyderabad 500 039,Cell: 9948104019

IN THE COURT OF THE HON'BLE 1st SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT HYDERABAD
OS.No. 286 OF 2016

Between
D. Sunil Kumar. ......Plaintiff
AND
G. Sudershan, S/o. late G. Gandaiah aged 72 years, H. No. 15-3-416, Gowliguda, Hyderabad. ....Defendant

NOTICE

Please take a notice that the Plaintiff filed a Suit for recovery of money and at the stage of trial the Suit was dismissed in default. Therefore, the Plaintiff has On enquiry it filed an application to restore the Suit and ordered Notice. revealed that your house is under lock. Therefore, the Hon'le Court ordered to send Notice by publication. Hence the case is posted on 30/01/2023 at 10.30 AM for your appearance personally or through an Advocate to answer the same otherwise the case will be decided according to law in your absence.

\\By order of the Court.//
(T. Gundappa,)
Advocate.
m: 9959190016.

ప్రజలకు భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు

- మేడ్చల్ -మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ హరీశ్



నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా ప్రజలు సంక్రాంతి పండగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ హరీశ్ ఒక ప్రకటనలో కోరారు. జిల్లా ప్రజలకు కలెక్టర్.. భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలి పారు. సంక్రాంతి పండగ సకల సంపదలతో విరజిల్లాలని.. అందరూ కుటుంబ సభ్యులంతా కలిసి ఆనందంగా జరుపుకోవాలని అన్నారు. సంక్రాంతి ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతన కాంతి తీసుకురావడంతో పాటు జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో పయనించాలని ఆకాంక్షించారు. గాలిపటాలు ఎగురవేసే సమయంలో జాగ్రత్తలు పాటిస్తూ పండు గను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కలెక్టర్ కోరారు.

సీఎస్ శాంతికుమారికి శుభాకాంక్షలు తెలిపిన ముజీబ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

టీఎన్జీవో సెంట్రల్ యూనియన్ అధ్యక్షులు మామిళ్ల రాజేందర్, ప్రధాన కార్యదర్శి రాయకంటి ప్రతాప్, టీఎన్జీవోస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు సేవారత్న డాక్టర్ ఎస్.ఎం.హుస్సేని(ముజీబ్), జిల్లా కార్యదర్శి ఎస్.విక్రమ్ కుమార్‌లు శుక్రవారం నూతన తెలంగాణ చీఫ్ సెక్రటరీ శాంతి కుమారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రభుత్వ చీఫ్ సెక్రటరీగా నియమితులైన శుభసందర్భంగా ఆమెకు ముజీబ్ మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చీఫ్ సెక్రటరీ ఉద్యోగుల సమస్యలపై సానుకూలంగా స్పందించడంతో పాటు అన్ని సమస్యలు అతి త్వరలో పరిష్కారమవుతాయని వారికి హామీనిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఉద్యోగులకు ఈ సందర్భంగా ముజీబ్ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

డ్రగ్స్ సరఫరాదారుల గుట్టురట్టు

- రెండు వేర్వేరు ప్రాంతాల్లో 1.9 కిలోల డ్రగ్స్ స్వాధీనం
- ఐదుగురు నిందితుల అరెస్టు

నవతెలంగాణ-సిటీబ్యూరో

నగరంలో గుట్టుచప్పుడు కాకుండా డ్రగ్స్ సరఫరా చేస్తున్న నలుగురు సరఫరాదారులతోపాటు అంతరాష్ట్ర నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. హైదరాబాద్ నార్కొటెక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విగ్ (హెచ్-ఇన్‌ఈ డబ్ల్యూ) బృందం రూ.10లక్షల విలువగల కిలో డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకోగా, వెస్ట్ జోన్ టాస్క్‌ఫోర్సు పోలీసులు రూ.12,32,000 విలువగల 53గ్రాముల ఎండీఎంఏ, 850గ్రాముల కెటమైన్‌ను స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం డీసీపీ పి.రాధాకిషన్‌రావుతో కలిసి డీసీపీ జీ.చక్రవర్తి తెలిపిన వివరాల మేరకు తమిళనాడుకు చెందిన ఎస్.ముత్తు కుమార్, ఏ.సౌందర్య రాజన్, నిజామాబాద్‌కు చెందిన కేతావత్ భారత్, నేదురు చిన్న గంగాధర్ కలిసి ఒక ముఠాగా ఏర్పాడ్డారు. పరారీలో ఉన్న యోగేష్, మహేశ్వర్‌తో చేతులు కలిపారు. తమిళనాడు నుంచి డ్రగ్స్, ఆల్ప్రజోలంను తెప్పిస్తున్నారు. కిలోకు



రూ.5లక్షలు చెల్లించి మత్తుపదార్థాలను తీసుకొచ్చి నిజామాబాద్‌తోపాటు ఇతర తెలంగాణ జిల్లాల్లో గుట్టు చప్పుడు కాకుండా సరఫరా చేస్తున్నారు. కల్లు విక్రయదారులకు సైతం విక్రయిస్తున్నారు. సమాచారం అందుకున్న హెచ్-ఇన్‌ఈడబ్ల్యూ బృందం నిందితులను అరెస్టు చేసింది.

ఎండీఎంఏ, కెటమైన్ స్వాధీనం

నగరంలో గుట్టచప్పుడు కాకుండా ఎండీఎంఏ, కెటమైన్ డ్రగ్స్‌ను విక్రయిస్తున్న అంతరాష్ట్ర నేరస్తుని వెస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్సు పోలీసులు అరెస్టు చేశారు. వెస్ట్‌బెంగాల్‌కు చెందిన ఎండీ.షబీర్ అలీ ఆయుర్వేద్ కోర్సు పూర్తి చేశాడు. 2009లో హైదరాబాద్‌కు వచ్చాడు గచ్చిబౌలీలో డెంటల్ డాక్టర్ వద్ద పనిచేశాడు. చంద్రాయణగుట్టలో 'ఫర్‌ఫెక్టు డెంటల్ అండ్ పిల్స్'పేరుతో క్లినిక్ కొనసాగిస్తున్నాడు. జల్సాలకు అలవాటైన అతను డ్రగ్స్ సరఫరా చేయాలని నిర్ణయించుకున్నాడు. చెన్నైకు చెందిన కాలు, శివా అనే డ్రగ్స్ సప్లయ్‌దారులతో చేతులు కలిపాడు. సమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్సు పోలీసులు నిందితుడిని అరెస్టు చేశారు.



జవహర్‌నగర్‌లో అక్రమ కట్టడాలపై కొరడా

- బహుళ అంతస్తుల కూల్చివేత



నవతెలంగాణ-జవహర్‌నగర్

బహుళ అక్రమ నిర్మాణాలపై కార్పొరేషన్ అధికారులు కొరడా ఝుళిపించారు. జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు జవహర్‌నగర్ కార్పొరేషన్ కమిషనర్ రామలింగం నేతృత్వంలో డిస్ట్రిక్ టాస్క్ ఫోర్స్ టీం, మున్సిపల్ సిబ్బంది కలిసి కార్పొరేషన్‌లోని మోహన్ రావు కాలనీ, శ్రీరామనగర్ కాలనీ, ఆనందనగర్ కాలనీ, మార్వడిలైన్ నందు అక్రమ బహుళ అంతస్తుల నిర్మాణాలను కూల్చివేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గ్రామకంఠం పరిధిలో నూతనంగా ఎలాంటి అనుమతులు ఇవ్వడంలేదని ఎన్నిసార్లు హెచ్చరించిన పట్టించుకోవడంలేదన్నారు. చాలా మంది యజమానులకు నోటీసులు ఇచ్చామని, వీలైనంత త్వరలో వాటిపై చర్యలు తీసుకుంటామన్నారు. కూల్చివేతల సమయంలో ఇబ్బందులు పెడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఫైర్ డిపార్ట్మెంట్ సీఐ శేఖర్‌రెడ్డి, ఆర్‌అండ్ బీ డిపార్ట్మెంట్ ఈఈ రంజిత్, సీఐ కె.చంద్రశేఖర్, ఎస్సైలు అనిల్ కుమార్, మోహన్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ విశ్వనాథ్, టీపీఎస్ స్రవంతి, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ పాండు, మున్సిపల్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సంక్రాంతికి ఊరెళ్లేవారు అప్రమత్తంగా ఉండాలి

- కీసర సీఐ రఘువీరా రెడ్డి
- ప్రజలకు అవగాహన సదస్సు

నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

సంక్రాంతి పండుగకు ఊర్లకు వెళ్లే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కీసర సీఐ రఘువీరారెడ్డి అన్నారు. కీసర పోలీస్ స్టేషన్ పరిధిలోని నాగారం, మున్సిపాల్టీలో నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డితో కలిసి ప్రజలకు వారు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పలు కాలనీల ప్రజలు ఎక్కువ సంఖ్యలో పండుగకు తమ సొంతూళ్లకు వెళున్నారని.. అయితే ఇండ్లల్లో దొంగలు దొంగతనాలకు పాల్పడే అవకాశముందని హెచ్చరించారు. అందుకే కాలనీల్లో రాత్రి వేళల్లో గస్తీని ముమ్మరం చేశామన్నారు. ఊరికి వెళ్లే ముందు ఇంట్లోని డబ్బు, బంగారం, విలువైన వస్తు వులను బ్యాంకు లాకర్లలో భద్రపర్చుకోవడం మంచిదని సూచించారు. ఇంటికి సెంట్రల్ లాక్ వేసుకోవాలని, ఇంట్లో పగలు, రాత్రి చిన్న విద్యుత్ బల్బు ఏర్పాటు చేసు కోవడం మంచిదన్నారు. ఇండ్లు, పరిసరాలు, లోపల నిఘా కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, ఏమైనా సందేహాలు ఉంటే కీసర పోలీసు స్టేషన్ లో పిర్యాదు చేసుకొని వెళ్ళవచ్చు అని ప్రజలకు సీఐ రఘువీరా రెడ్డి సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐ లు, కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్ గౌడ్, కాలనీ వాసులు పాల్గొన్నారు.



పేదల ఆరోగ్య సంరక్షణే సీఎం కేసీఆర్ లక్ష్యం

- కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి



జవహర్‌నగర్‌లో

నవతెలంగాణ-జవహర్‌నగర్

పేద ప్రజల ఆరోగ్య సంరక్షణే సీఎం కేసీఆర్ లక్ష్యమని, పేద ప్రజల ఆరోగ్యానికి వేలాది కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్న మానవతావాది ఆమర అని కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. కార్పొరేషన్‌లోని 9వ డివిజన్ సంతోష్ నగర్‌కు చెందిన క్రిష్ణగౌడ్ అనారోగ్యానికి గురికాగా వైద్య పరీక్షల నిమిత్తం సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నాడు. ఈ మేరకు మంజూరైన రూ.60 వేల చెక్కును శుక్రవారం కార్పొరేటర్ శారదామనోధర్ రెడ్డి ఆధ్వర్యంలో అందజేశారు. డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్, కార్పొరేటర్లు పల్లపు రవి, కుతాడి సాయికుమార్, సీనియర్ నాయకుడు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

టింకు గౌడ్ ఆధ్వర్యంలో మంత్రి చేతుల మీదుగా పతంగుల పంపిణీ

కంటోన్మెంట్ : సంక్రాంతి పండుగను పురస్కరించుకొని బోయిన్‌పల్లిలో బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు టింకుగౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం పతంగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులకు పతంగులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తమ చిన్నతనంలో మాంజాలను తామే తయారు చేసుకుని పతంగులను ఎగురవేస్తూ సంక్రాంతి పండుగను గొప్పగా జరుపుకునే వారమని గుర్తు చేసుకున్నారు. సంక్రాంతి పండుగ దృష్ట్యా పిల్లలంతా జాగ్రత్తగా వేడుకలను జరుపుకోవాలని ఆయన సూచించారు.. ప్రతి ఏటా టింకూ గౌడ్ ఆధ్వర్యంలో పతంగుల పంపిణీ కార్యక్రమం జరుపుతూ వారిలో జోష్ నింపడం సంతోషకరమని అన్నారు.



బోయిన్‌పల్లిలో పతంగుల పంపిణీ

18న కంటి వెలుగు కేంద్రం ప్రారంభం



నవతెలంగాణ-కాప్రా

కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి మల్లాపూర్, సూర్యనగర్ కాలనీలోని ప్రభుత్వ పట్టణ ప్రాథమిక ఆస్పత్రిలో శుక్రవారం వైద్య అధికారిణి మాధవి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, మీర్‌పేట్-హౌసింగ్ బోర్డ్ కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్ పాల్గొన్నారు. కంటి వెలుగు కేంద్రంను మల్లాపూర్ కౌండిన్య భవనంలో 18వ తేదీన ప్రారంభించనున్నారు. ఇట్టి అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని డివిజన్ వాసులను కార్పొరేటర్‌లు కోరారు. ఈ కార్యక్రమంలో పద్మరెడ్డి, తండా వాసుగౌడ్, పీఆర్ ప్రవీణ్, ప్రభాకర్ రెడ్డి, బుసాని రఘు, నర్సిరెడ్డి, ముత్యాలు, రాపోలు శ్రీనివాస్, ప్రవీణ్, శ్రీకాంత్, మోహన్, ఆస్పత్రి సిబ్బంది ఉన్నారు.

రైల్వే ఆర్‌ఓబీని వేగవంతంగా పూర్తి చేస్తాం

- ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి
- చర్లపల్లి ఆర్‌ఓబీ పనుల పరిశీలన



నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి రైల్వే ఆర్‌ఓబిని వేగవంతంగా పూర్తి చేసి ప్రజా వినియోగంలోకి తెస్తామని ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం చర్లపల్లి ఆర్‌ఓబీ పనులను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చర్లపల్లి ఆర్‌ఓబీ పనుల పురోగతిపై రోడ్లు భవనాల శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు. మిగిలిపోయిన ఆరోఓబీ నిర్మాణ పనులకు నిధుల లేమి లేకుండా ఉండేందుకుగాను చర్యలు తీసుకున్నట్టు చెప్పారు. ట్రైల్స్ ర్యాంపు రోడ్డు నిర్మాణం పనులు జరుగుతున్నాయని, సాధ్యమైనంత తొందరలో పూర్తి చేసి ఆర్‌ఓబీని ప్రజా వినియోగంలోకి తీసుకొస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ చర్లపల్లి డివిజన్ కార్యదర్శ, సారా అనిల్ ముదిరాజ్, నవనీత, రెడ్డినాయక్, మోర నరసింహ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమ సంఘం భవనం నిర్మాణమయ్యేలా చర్యలు : ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి

దుర్గామాత చర్లపల్లి భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ సంఘం భవనం పక్కాగా నిర్మాణం అయ్యేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి తెలిపారు. శుక్రవారం పెద్ద చర్లపల్లి చౌరస్తాలో జరిగిన దుర్గామాత భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ సంఘం 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వపరంగా అందాల్సిన సం క్షేమ ఫలాలు భవన నిర్మాణ కార్మికులకు అందేలా చూస్తామన్నారు. రానున్న రోజుల్లో చర్లపల్లిలో భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ భవనం అన్ని హంగులతో పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక విభాగం అధికారులు రాజేశ్వర్, సాయి సుమన్, స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్, కుషాయిగూడ సబ్ ఇన్స్పెక్టర్ సాయికుమార్, బి. ఆర్. ఎస్ చర్లపల్లి డివిజన్ కార్యదర్శి సారా అనిల్ ముదిరాజ్, దుర్గామాత భవన నిర్మాణ సంక్షేమ సంఘం ప్రతినిధులు వెంకటయ్య మల్లేష్, లక్ష్మయ్య, నవనీత, రెడ్డి నాయక్, మోర నరసింహ తదితరులు పాల్గొన్నారు.



సహకార సొసైటీ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

సహకార సొసైటీ క్యాలెండర్‌ను కీసర ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మెన్ రామిడి ప్రభాకర్‌రెడ్డి కీసర మండల కేంద్రంలోని కార్యాలయంలో డైరెక్టర్లతో కలిసి శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ పన్నాల బుచ్చి రెడ్డి, డైరెక్టర్‌లు మాలోత్ ధర్మ, కందాడి పోచిరెడ్డి, రామిడి శ్రీనివాస్ రెడ్డి, మచ్చాని మల్లేష్, మాదిరెడ్డి భూపాల్ రెడ్డి,,కౌకుట్ల చిన్న అంజి రెడ్డి, సీఈఓ క్రిష్ణ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఎంబీబీఎస్ సీటు సాధిస్తే ఉచిత విద్య

నవతెలంగాణ-కాప్రా

ఎంబీబీఎస్ సీటు సాధిస్తే బీఎల్‌ఆర్ ట్రస్ట్ ద్వారా ఉచిత విద్య అందిస్తామని బీఎల్‌ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి తెలిపారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని బీఎల్‌ఆర్ ట్రస్టు ద్వారా నేమూరి మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో చర్లపల్లి డివిజన్ పరిధిలోని చక్రిపురం బీఎల్‌ఆర్ ట్రస్ట్ ఆఫీస్ వద్ద ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్దన్‌రెడ్డితో కలిసి పిల్లలకు పంతగులు పంపిణీ చేసి మాట్లాడారు. జాగ్ర త్తగా పతంగులు ఎగరవేయాలని, కరెంట్ తీగల వద్ద తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, బంగ్లా మీద చూసి ఎగరవేయలని సూచించారు. అలాగే పిల్లలు బాగా చదువుకోవాలని, విద్యాబుద్ధులు నేర్చుకొని రాష్ట్రానికి, దేశానికి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలన్నారు. తమ ట్రస్ట్ విద్య పరంగా అండగా ఉంటుందని తెలిపారు. ప్రతీ సంవత్సరం పంతగులు పంపిణీ చేస్తున్న బీఎల్‌ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు బండారి లక్ష్మారెడ్డి, ట్రస్టు ప్రతినిధి నేమూరి మహేష్ గౌడ్‌కు చిన్నారులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాఘవ రెడ్డి, స్వామి, నెహ్రూ, అర్జున్,రమణ, కొండ రెడ్డి, వెంకటేశ్, సంతోష్,రాజు,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



హాస్టల్లో పండుగలు జరుపుకునేలా ఆదేశాలు జారీ చేయడం హర్షనీయం

నవతెలంగాణ-హిమాయత్‌నగర్



తల్లిదండ్రులు లేని అనాథలు, వారు చదువుతున్న హాస్టల్లలోనే పండుగలను జరుపుకునే విధంగా శుక్రవారం బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సర్క్యులర్ జారీ చేయడం హర్షనీయం అని తెలంగాణ రాష్ట్ర అనాథ హక్కుల సంరక్షణ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు బొక్క వెంకటయ్య శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బీసీ సంక్షేమ శాఖ పరిధిలో ఉండే అన్ని హాస్టల్లో అనాథ విద్యార్థులు పండుగలు జరుపుకునేలా ఏర్పాట్లు చేసేందుకు సర్క్యులర్ జారీ చేసినట్టు తెలిపారు. ఆయా పండుగల స్పెషల్ వంటకాలతో అనాథ విద్యార్థులకు అన్ని హాస్టళ్లలో అందరినీ ఒకే హాస్టల్లో చేర్చి పండుగలు జరుపుకునేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేసేందుకు ఆదేశాలు జారీ అయ్యాయని తెలిపారు. బుర్రా వెంకటేశం ఇచ్చిన ఆర్డర్స్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. తమ అనాథ సంస్థ ఆధ్వర్యంలో త్వరలో ఆయనను ఘనంగా సన్మానించనున్నట్టు తెలిపారు. పండుగలు వస్తున్నాయంటే తల్లిదండ్రులు ఉన్న పిల్లలు ఎంతో ఆనంద ఉత్సాహాలతో తమ ఇళ్లకు వెళుతుంటే, అనాథ విద్యార్థులు ఎక్కడికి వెళ్లాలో తెలియక మనోవేదనకు గురవుతున్నారన్నారు. ఈ విషయాన్ని గతంలో చాంద్రాయణగుట్టలోని ఎంవీ ఫౌండేషన్ అనాథ స్కూల్ సందర్శించినపుడు అక్కడి అనాథ బాలబాలికలు ఆయనతో తమ గోడు వెళ్లబోసుకున్నారని గుర్తు చేశారు. అనాథల గోడు విని చలించిన వెంకటయ్య సమస్యలను బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ దగ్గరికి తీసుకెళ్లి ఆర్డర్స్ పాస్ అయ్యేలా కృషి చేసినట్టు తెలిపారు. దగ్గరి బంధువుల దగ్గరికి వెళితే ఇంట్లో పనులు చేయిస్తూ శారీరకంగా మానసికంగా ఇబ్బందులు పెడుతున్నారని అనాథ బాలికలు వాపోయారని వెంకటయ్య తెలిపారు. దగ్గరివారే దాడులకు, లైంగికదాడులకు పాల్పడ్డపుడు ఎవరికి చెప్పకుండా ఆత్మహత్య సైతం చేసుకున్న అనాథ బాలికలు ఉన్నారని ఆయన దృష్టికి వచ్చిందన్నారు. ప్రభుత్వమే అనాథలకు తల్లి తండ్రులుగా ఉంటుందని తెలిపారు.

పతంగులు ఎగరేస్తున్నారా..! విద్యుత్ లైన్లతో జాగ్రత్త

- చిన్నపిల్లలను దూరంగా ఉంచాలి
- ప్రమాదకరం అనిపిస్తే సమాచారం ఇవ్వండి
- దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ జి.రఘురామారెడ్డి

నవతెలంగాణ-సిటీబ్యూరో



సంక్రాంతి సందర్భంగా పతంగులు ఎగరేయడం ఆనవాయితీగా వస్తున్నది. సురక్షిత ప్రాంతాల్లో పతంగులు ఎగురవేయడం శ్రేయస్కరం. ఆ వేళ విద్యుత్ లైన్ల వద్ద, ట్రాన్స్ ఫార్మర్ల వద్ద పతంగులు ఎగరేస్తే ఆ పతంగుల మాంజాలు విద్యుత్ లైన్లపై, ట్రాన్స్‌ఫార్మర్లపై పడి ప్రమాదాలు, విద్యుత్ అంతరాయాలు కలిగే అవకాశం ఉంటుందని టీఎస్ఎస్పీడీసీఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ జి.రఘుమారెడ్డి తెలిపారు. కింద పేర్కొన్న కొద్దిపాటి సాధారణ జాగ్రత్తలను పాటిస్తూ పతంగులు ఎగరేసే పండుగను మరింత ఆనంద మయం చేసుకోగలరని తమ వినియోగదారులు, ప్రజలను కోరుతున్నట్టు తెలిపారు. విద్యుత్‌లైన్లు, ట్రాన్స్ ఫార్మర్లకు దూరంగా, బహిరంగ ప్రదేశాలు, మైదానాల్లో మాత్రమే పతంగులు ఎగరేయాలన్నారు. విద్యుత్ లైన్ల, ట్రాన్స్ ఫార్మర్ల, సబ్ స్టేషన్ల వద్ద ఎగరేయడం ప్రమాదకరం అనీ, ఒక వేళ పతం గులు కానీ, మాంజాలు కానీ విద్యుత్ లైన్ల పై, ఇతర విద్యుత్ పరికరాలపై పడితే విద్యుత్ సరఫరాలో అంతరాయంతో పాటు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని తెలిపారు. కాటన్, నైలాన్, లినెన్‌తో చేసిన మాంజాలను మాత్రమే వాడండి.. మెటాలిక్ మాంజాలు వాడొద్దనీ, మెటాలిక్ మాంజాలు విద్యుత్ వాహకాలు కనుక అవి లైన్లపై పడ్డప్పుడు విద్యుత్ షాక్ కలిగే అవకాశం ఉందని తెలిపారు. పొడి వాతావరణంలో మాత్రమే పతంగులను ఎగరేయాలనీ, తడి వాతావరణంలో విద్యుత్ ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువ అని తెలిపారు. పతంగులు కానీ, మాంజాలు కానీ విద్యుత్ లైన్లపై, ఇతర విద్యుత్ పరికరాలపై పడ్డప్పుడు వాటిని వదిలేయాలనీ, ఒక వేళ వాటిని పట్టుకు లాగినప్పుడు విద్యుత్ తీగలు ఒక దానికొకటి రాసుకుని విద్యుత్ ప్రమాదం జరిగే అవకాశం ఉందని తెలిపారు. బాల్కనీ/ గోడల మీద నుంచి పతంగులు ఎగరేయరాదనీ, ఇది ప్రమాదకరం అనీ, ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని తెలిపారు. పతంగులను ఎగురవేసేటప్పుడు తమ పిల్లలను గమనించాలనీ, పిల్లలు తెగిన, కింద పడ్డ విద్యుత్ వైర్లను తాకనివ్వొద్దని సూచించారు. ఒక వేళ విద్యుత్ వైర్లపై, విద్యుత్ పరికరాలపై పతంగులు/మాంజాలు తెగిపడ్డట్టు ఉంటే, విద్యుత్ వైర్లు తెగి రోడ్డు పై పడ్డట్టు ఉన్నా, వాటిని తాకకుండా వెంటనే విద్యుత్ శాఖ వారి 1912 కి గానీ సమీప విద్యుత్ కార్యాలయానికి గానీ సంస్థ మొబైల్ ఆప్ ద్వారా గానీ, సంస్థ వెబ్‌సైట్ www.tssouthernpower.com ద్వారా తమకు తెలియజేస్తే విద్యుత్ శాఖ వెంటనే చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

ఘనంగా సంక్రాంతి సంబురాలు

నవతెలంగాణ-ఓయూ

లిటిల్ ఫ్లవర్ విద్యా సంస్థ ఓల్డ్ ఆల్వాల్ వారి ఆధ్వర్యంలో పాఠశాల ప్రాంగణంలో సంక్రాంతి సంబురాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు మకర సంక్రాంతి విశిష్టతను తెలియజేస్తూ, బాలికలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. సంప్రదాయమైన ముగ్గులను వేసిన బాలికలను మెచ్చుకుంటూ వారికి బహుమతులను అందజేసి అభినందించారు. తమ విద్యా సంస్థల్లో విద్య, క్రీడలు, ఉపాధి కల్పనకు పెద్దపీట వేస్తామని హెచ్ఎం శివిలి రాయి అన్నారు. విద్యార్థులను అభినందించారు.

సుల్తాన్‌బజార్ : ఆర్యే కళా సాంస్కృతిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబురాలు, స్వామి వివేకానంద జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించామని సంస్థ అధ్యక్షులు డాక్టర్.రంజిత్ తెలిపారు. మనజాతి ప్రతిష్టతను భవితరాల వారికి అందించడంలో పండుగలు కీలక పాత్ర పోసిస్తున్నాయి. ఈ కార్యక్రమంలో భరతనాట్యం, కూచిపూడి, పేరిని, ఆంధ్రనాట్యం, జానపదం ఇతర నాట్య ప్రదర్శనలు, సంగీతం వంటి సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పలువురికి సంక్రాంతి పురస్కారాలు, స్వామి వివేకానంద ఎక్సలెన్స్ అవార్డు, గోల్డ్ మెడల్, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాట్యగురువులు కె.మంజుల, ప్రసన్న మోహన్, బి.పరమేష్ బాబు, ఎన్.శంకర్ బాబు, శివ ప్రసాద్, జులూరు సత్యనారాయణ, సాయిగౌడు, వెంకటేశ్వర రావు, రోడ్డ క్రాంతి కుమార్ పాల్గొన్నారు.







ధూల్‌పేట్ : తాళ్లగడ్డ రిలయన్స్ హైటెక్ స్కూల్లో సంక్రాంతి వేడుకలు విద్యార్థులతో కలిసి స్కూల్ డైరెక్టర్ టి.జితేంద్ర సింగ్, ప్రిన్సిపాల్ గరిమా ఠాకూర్ సిబ్బంది ఘనంగా నిర్వహించారు. భోగి మకర సంక్రాంతి ఈ మూడు దినాల పండగల ప్రత్యేకత, సాంస్కృతికను విలువల ప్రతిబింబించారు. అనంతరం డైరెక్టర్ జితేందర్‌సింగ్ స్కూల్ విద్యార్థులతో కూరగాయల మార్కెట్, తల్లిదండ్రులు స్టాల్స్‌ను సందర్శించారు. విద్యార్థులు కూరగాయల ప్రయోజనాలు, పండ్ల ప్రాముఖ్యత గురించి వివరించారు.

ప్రొ.జయశంకర్ స్టేడియం అవరణలో ముగ్గుల పోటీలు



నవతెలంగాణ-ఓయూ

సంక్రాంతి సందర్భంగా బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో లాలాపేటలోని ప్రొ.జయశంకర్ స్టేడియం అవరణలో శుక్రవారం నిర్వహించిన ముగ్గుల పోటీల్లో స్థానిక మహిళలు అధిక సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకురాలు, మాజీ మేయర్ బండ కార్తీకరెడ్డి విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా నాయకులు శారద మల్లేష్, అనిత, జయమ్మ, సత్యవతి, బీజేపీ నాయకులు నాగేశ్వర్ రెడ్డి, వీరన్న, రామ్ వర్మ కార్యకర్తలు పాల్గొన్నారు.

బీజేపీ ఓబీసీ మోర్చా మహిళా విభాగం రాష్ట్ర కన్వీనర్‌గా భాగ్యలక్ష్మి

నవతెలంగాణ-అంబర్ పేట

బీజేపీ ఓబీసీ మోర్చా మహిళా విభాగం రాష్ట్ర కన్వీనర్‌గా ఎం.భాగ్యలక్ష్మి నియమితులయ్యారు. శుక్రవారం బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు భాస్కర్ నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి మాట్లాడుతూ బీజేపీ అధికారంలో తీసుకొని రావడమే లక్ష్యంగా ముందుకు సాగుతానని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్తానని తెలిపారు. రాష్ట్రంలోని ప్రజలంతా బీజేపీ వైపు ముగ్గు చూపుతున్నారనీ, తమ పార్టీ అధికారంలోకి వచ్చి తీరుతుందని ధీమా వ్యక్తం చేశారు.



విక్టోరియా ప్లేగ్రౌండ్‌లో 'కంటి వెలుగు' కార్యక్రమం

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

ఇసామియా బజార్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరిధిలోని ప్రజలకు కంటి వెలుగు పత్రికను అందజేసి విక్టోరియా ప్లేగ్రౌండ్ లోని ఉచిత కంటి వైద్య శిబిరానికి రావాలని ప్రజలను ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ స్నేహిక, పీహెచ్ఎన్ విజయమ్మ, ఆశావర్కర్స్, ఇతరులు, తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు



నవతెలంగాణ-ఓయూ

గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతాశోభన్ రెడ్డి, బీఆర్ఎస్ కార్మిక విభాగ అధ్యక్షుడు మోతె శోభన్ రెడ్డి తెలంగాణ ప్రజలకు భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. అందరి జీవితాల్లో ఈ సంక్రాంతి పండుగ కొత్త కాంతులు నింపాలనీ, అన్ని వర్గాల ప్రజలు పాడి పంటలతో, సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.

ఓపెన్ టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్‌కు రండి

నవతెలంగాణ-ఓయూ

వెటర్న్ టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ కమిటీ సభ్యులు గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతా శోభన్ రెడ్డి, బీఆర్ఎస్ కార్మిక విభాగ అధ్యక్షుడు మోతె శోభన్ రెడ్డిని తార్నాకలోని క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి ఫిబ్రవరి 5, 12వ తేదీల్లో నిర్వహించనున్న ఓపెన్ టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్ కు ముఖ్యఅతిథిగా హాజరు కావాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ప్యాట్రాన్ కృష్ణ, హానరరీ ప్రెసిడెంట్ విజయ్ కుమార్, ప్రెసిడెంట్ దయాకర్ కుసుమ, వైస్ ప్రెసిడెంట్ హరినాథ్ బాబు, శ్రీనివాసరావు, సెక్రెటరీ విటల్ బేతి, ఆర్గనైజింగ్ సెక్రెటరీలు నవీన్ కుమార్, బీఎంఎస్ రెడ్డి, భగవాన్, ట్రెజరర్ మురళి, కమిటీ జాయింట్ సెక్రెటరీలు, కమిటీ మెంబర్స్, తదితరులు పాల్గొన్నారు.



నూతన డీజీపీగా నియమితులైన అంజనీ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్.
నవతెలంగాణ-అంబర్ పేట

మాదకద్రవ్యాలు పట్టివేత

నవతెలంగాణ-బంజారాహిల్స్

పంజాగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో భారీగా మాదకద్రవ్యాలను తరలిస్తున్న ముఠాను శుక్రవారం పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల వివరాల ప్రకారం అమీర్‌పేటలోని వివిధ ప్రాంతాల్లో గుట్టుచప్పుడు కాకుండా గురువారం రాత్రి మత్తుపదార్థాలు తరలిస్తున్నారనే సమాచారంతో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తమిళనాడు రాష్ట్రానికి చెందిన వేలూరు ముత్తుకుమార్, తిరుమలైకి చెందిన ఏ సౌందర్‌రాజన్, నిజామాబాద్‌కు చెందిన భరత్, చిన్న గంగాధర్ ఉన్నారన్నారు. వారి నుంచి 5 సెల్‌ఫోన్‌లు రూ.10 లక్షల విలువ చేసే మత్తుపదార్థం ఆల్ప్రాజోలం స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు వెల్లడించారు.



వ్యక్తి దూషణలకు పాల్పడిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

● సాయి ప్రియా కాలనీ వాసుల డిమాండ్



నవతెలంగాణ-బోడుప్పల్

మత దూషణలు, ప్రాంతీయ విభేదాలు సృష్టించేలా సోషల్ మీడియాలో ఇష్టానుసారంగా పోస్టులు చేసిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 3వ డివిజన్ సాయిప్రియా కాలనీవాసులు డిమాండ్ చేశారు. శుక్రవారం కాలనీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు వనంపల్లి గోపాల్ రెడ్డితో పాటు,కాలనీ వాసులు మాట్లాడుతూ సాయిప్రియా కాలనీలో నివాసం ఉండే అకుల కమలాకర్, డి.రంజిత్ కుమార్ అనే వ్యక్తులు కాలనీకి సంబంధించిన వాట్సాప్ గ్రూపులో స్థానిక కార్పొరేటర్ బైటింటి శారద ఈశ్వర్ రెడ్డి, ఆమె భర్త బీఆర్ఎస్ పార్టీ నాయకుడు ఈశ్వర్ రెడ్డిపై మత పరమైన, ప్రాంతీయ విభేదాలు తలెత్తేలా సందేశాలను పంపడం జరిగిందని ఈవిషయంపై మేడిపల్లి పీఎస్‌లో ఫిర్యాదు చేశామన్నారు. అన్నదమ్ముల్లా కలసి ఉంటున్న కాలనీ వాసుల మధ్య మతపరమైన, ప్రాంతీయ విభేదాలతో రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేసిన సదరు వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో మేడిపల్లి పీఎస్ ముందు ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. సమావేశంలో కాలనీవాసులు సమ్మయ్య చారి, మహేష్, సాగర్ చారి, వెంకటేశ్ చారి, పాండు నాయక్, కొండల్ రెడ్డి, మల్లారెడ్డి, రాజశేఖరరెడ్డి, సంజీవరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎన్ రెడ్డి నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-మీర్‌పేట్

మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 7వ డివిజన్ పరిధిలోని ఆర్ఎన్ రెడ్డి నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షుడిగా రామ్ కిషన్ రావు, ప్రధాన కార్యదర్శి మల్లయ్య, కోశాధికారి పద్మావతితో 11 మంది ఎన్నికయ్యారు. అనంతరం స్థానిక కార్పొరేటర్ సిద్దాల బీరప్ప మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన సభ్యులను అభినందించారు. ఆర్ఎన్ రెడ్డి నగర్ కాలనీ అభివృద్ధి కోసం తన వంతుగా సహకారం అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో కాలనీ పెద్దలు మమతా ప్రవీణ్, అర్జున్ రావు, కృష్ణమూర్తి, కొండయ్య పాల్గొన్నారు.

భోగి, మకర సంక్రాంతి శుభాకాంక్షలు

నవతెలంగాణ-సరూర్‌నగర్



మహేశ్వరం నియోజకవర్గ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ముదుకుంట్ల అరవింద్ శర్మ, విజయ భారతి ప్రజలకు భోగి, మకర సంక్రాంతి సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. భోగి మంటలు, రంగవల్లులు, హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దుల ఆటలు, గాలిపటాల సందడిలు, పైరుపచ్చల కళకళలకు జిల్లా నెలవు కావాలని ఆకాంక్షించారు. భోగి, మకర సంక్రాంతి, కనుమ పండుగలను ప్రతీ కుటుంబం సంతోషంగా జరుపుకోవాలని కోరారు. రైతుల కృషి ఫలించి పంటలు ఇళ్లకు చేరే సంతోష సమయంలో ఈ పండుగను జరుపుకుంటున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి కె.చంద్ర శేఖర్ రావు నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం రైతులకు పెట్టుబడిని అందిస్తూ, పండించిన పంటలకు గిట్టుబాటు ధరలను కల్పిస్తుండటంతో అన్నదాతలకు అసలైన సంక్రాంతి వచ్చిందని పేర్కొన్నారు. విద్యాశాఖ మంత్రి సబిత ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో మహేశ్వరం నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. ఈ ఏడాది అంత రైతులకు శుభం జరగాలని, అంతటా కొత్త వెలుగులు నిండి భోగభాగ్యాలతో కళకళలాడాలని జన జీవితాలకు కొత్త వెలుగులు రావాలని ఆకాంక్షించారు.

విద్యార్థులకు అండగా 'ఓవర్సీస్ వెలమ'

● 29 మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్పుల పంపిణీ

● జాతీయ అధ్యక్షుడు కె.పాపారావుతో పాటు ప్రముఖుల హాజరు





నవతెలంగాణ-సిటీబ్యూరో

వివిధ దేశాల్లో పద్మనాయకులతో పాటు ఇతర ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఓవర్సీస్ వెలమ అసోసియేషన్(ఓవీఏ) తమ సేవలందిస్తోంది. విదేశాల్లో ఉంటున్న వెలమ కులస్తులంతా సంఘటితమై స్వదేశంలో తమ కమ్యూనిటీతో పాటు సొంత ప్రాంతం అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తూ ఎన్నో కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. తాజాగా గురువారం కొంపల్లిలోని ఎస్వీజీ కన్వెన్షన్‌లో దాదాపు 15దేశాల నుంచి ఎన్ఆర్ఐ వెలమ ప్రతినిధులు సమావేశమై.. 29మంది విద్యార్థులకు వారి తల్లిదండ్రుల సమక్షంలో ఉన్నత చదువుల కోసం స్కాలర్‌షిప్పులను అందజేసే కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఓవర్సీస్ వెలమ అసోసియేషన్, అఖిల భారత వెలమ అసోసియేషన్ ప్రెసిడెంట్ క్రిష్ణమనేని పాపారావు సారథ్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి అతిథులుగా జయశంకర్ అగ్రి యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ ప్రవీణ్ రావు, టీఎస్పీఎస్సీ సభ్యులు డాక్టర్ చంద్రశేఖర్ తదితరులు హాజరయ్యారు. ఎమ్మెల్సీ భాను ప్రసాద్ రావు, చల్మెడ లక్ష్మీ నరసింహారావు అనివార్య కారణాలతో హాజరు కాలేకపోయినా తమ సందేశాన్ని పంపించారు. ఐవా, ఓవర్సీస్ వెలమ అసోసియేషన్ సంయుక్తంగా అందజేసిన ఈ స్కాలర్‌షిప్పులు విద్యార్థులకు ఆర్థికంగా అండగా ఉండడంతో పాటు వారిలో స్ఫూర్తిని నింపుతాయని, ఇంత గొప్ప కార్యక్రమం నిర్వహించిన వారిని అభినందించారు. భవిష్యత్తులోనూ ఇలాంటి మంచి కార్యక్రమాలు చేయాలని, దానికి ప్రతీఒక్కరి సహాయ సహకారాలుంటాయన్నారు. ఈ సందర్భంగా ఎం. వెంకటరమణ రావును సన్మానించారు.

ఈ కార్యక్రమంలో దాదాపు 200 మంది ఐవా సభ్యులు, ఓవర్సీస్ వెలమ అసోసియేషన్ ఫౌండర్ జగన్నగారి నర్సింగరావు(ఆస్ట్రేలియా), మారునేని శ్రీచరణ్ రావు, రమేష్‌లు(అమెరికా), కళ్యాణ్ రావ్(న్యూజిలాండ్), మాధవ్, రోహిత్ రావ్(ఆస్ట్రేలియా) రవీందర్ రావ్, శ్రీనివాస్ రావ్, ఐవా ప్రధాన కార్యదర్శి పుస్కూర్ శ్రీకాంత్ రావ్, ఓవర్సీస్ వెలమ అడ్వైజర్స్ అరశనపల్లి రాజేష్, ఫైనాన్స్ కమిటీ మెంబర్ శ్రీనివాస్ టోని, కో ఆర్డినేటర్లు బల్మూరి సుమన్ రావ్(యూకే), ప్రసాద్ రావ్, రామారావ్, ఎం.సత్యనారాయణ రావ్, సృజన్ రావ్(సౌత్ ఆఫ్రికా) విష్ణు(ఆస్ట్రేలియా) పాల్గొనగా.. వీరితో పాటు ఇతర దేశాల నుంచి కోఆర్డినేటర్లు, ప్రతినిధులు తమ సందేశాలు పంపారు.

విశ్వ బ్రాహ్మణ మనుమయ

సంఘం అభివృద్ధికి కృషి:టి.ఆచారి

నవతెలంగాణ-బడంగ్‌పేట్



రాష్ట్రంలో ఉన్న విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం కుటుంబ సభ్యుల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి అన్నారు. శుక్రవారం మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ గుర్రగూడలోని సంజీవిని పార్కులో జాతీయ నాయకులు టి. ఆచారి, తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు చిట్టనోజు ఉపేంద్రాచారి ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఆదిమూలం వెంకటాచారి, ప్రధాన కార్యదర్శి బొల్లోజు శ్రీనివాస్ చారి, కోశాధికారి చిన్నోజి యాదాచారి, ప్రచార కార్యదర్శి పోలోజు జంగయ్య చారితో పాటు కొంత మంది కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం 2023వ సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆచారి మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణ మనుమాయ సంఘం వారంతా విద్యతో పాటు ఆర్థిక, రాజకీయ రంగంలో రాణించాలన్నారు. కార్యక్రమంలో మీర్‌పేట్ కార్పొరేటర్ పసునూరి బిక్షపతి చారి, తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం అధ్యక్షులు సుంకోజు కృష్ణమాచారి, కుందారం గణేష్ చారి, ఎర్రవెల్లి బాలచారి, రాళ్లబండి విష్ణుచారి, తాటికొండ శ్రీరాములుచారి, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ నాయకులు నారాజు జగ్గీవనాచారి, నాగోజు రామాచారి, పర్వతం శ్రీనివాస్ చారి, మాధవాచారి చంద్రశేఖర్ చారి, వెంకటాచారి, రాపల్లి కృష్ణమాచారి, కలకొండ శ్రీనివాస్ చారి, మురళి చారి, పబ్బోజు బిక్షపతి చారి, జంగా చారి, శివ కుమార్ చారి, బ్రహ్మచారి, శ్రీధర్ చారి తదితరులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి

నవతెలంగాణ-సరూర్ నగర్



గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన చైతన్యపురి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులతో వివరాల ప్రకారం చైతన్యపురిలోని ఐసీఐసీఐ బ్యాంక్ వద్ద గుర్తు తెలియని వ్యక్తి పడి ఉన్నాడని స్టేషన్‌కు సమాచారం వచ్చింది. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. పోలీసులు వెంటనే అంబులెన్స్ కి సమాచారం అందించారు. అప్పటికే అతను మృతి చెంది ఉన్నట్లు అంబులెన్స్ సిబ్బంది గుర్తించారు. మృతి చెందిన అతని వయసు దాదాపు 42 సంవత్సరాలు ఉంటుందన్నారు. పంచనామా నిమిత్తం బాడీని ఉస్మానియా ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

జిల్లా పరిషత్ స్కూల్‌లో ముగ్గులు పోటీలు



నవతెలంగాణ-వనస్థలిపురం

వనస్థలిపురం వాసవి క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ పాఠశాలలో పతంగులు, ముగ్గులు పోటీలు నిర్వహించారు. ఇందులో గెలుపొందిన వారికి రిటైర్డ్ కేంద్ర ప్రభుత్వ అధికారి నారాయణరావు తన సొంత ఖర్చుతో బహుమతుల్ని అందజేశారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులు 100 మంది రంగోలి పోటీల్లో పాల్గొన్నారు. మొదటి బహుమతిగా రూ.800, రెండో బహుమతిగా రూ.700, మూడో బహుమతిగా రూ. 600, మిగిలిన వారికి ఒక్కొక్కరికి రూ.300 అందజేశారు. ఈ సందర్భంగా ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ దూరయ్యా, వనస్థలిపురం వాసవి క్లబ్ అధ్యక్షుడు శివ నాగేశ్వరరావు మాట్లాడుతూ అంగరంగ వైభవంగా నిర్వహించుకునే సంక్రాంతి వేడుకల్లో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఈ విధంగా పోటీలు నిర్వహించి బహుమతుల అందజేయటం ఆనందకరంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు ఏ మల్లికార్జున్, నరసింహులు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

బొకేల బదులు నోట్ పుస్తకాలకు విశేష స్పందన



నవతెలంగాణ-బడంగ్‌పేట్

నూతన సంవత్సరం సందర్భంగా ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, రాజకీయ నాయకులకు బొకెలకు బదులుగా నోటు పుస్తకాలు తేవాలని విద్యా శాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి ఇచ్చిన పిలుపునకు విశేష స్పందన లభించించింది. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ తనకు నేరుగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెల్పిన వారు సుమారు 6 వేల నోట్ పుస్తకాలు అందించగా, అంతకు రెండింతలు మరికొందరు తమ గ్రామాల్లో విద్యార్థులకు అందజేసి ఈ కార్యక్రమానికి విజయవంతం చేశరని తెలిపారు. మంత్రి పిలుపుతో రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలోని నాయకులు తమ తమ గ్రామాల్లో కూడా ఈ కార్యక్రమాన్ని చేపట్టారని, నోట్ పుస్తకాలు, డిక్షనరీలు, మ్యాట్లు, బ్యాగులు, వాటర్ బాటిళ్లు పాఠశాలల విద్యార్థులకు అందించారు. అదేవిధంగా రంగారెడ్డి జిల్లా డీసీసీబీ చైర్మెన్ మనోహర్ రెడ్డి పరిగి నియోజకవర్గములోని పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను అందజేయటానికి ముందుకు రావటం హర్షణీమన్నారు. చేవెళ్ల నియోజకవర్గం శంకర్ పల్లి మునిసిపాలిటీకి చెందిన 5వ తరగతి విద్యార్థి ఎండి అసద్ తాను దాచుకున్న కిడ్డి బ్యాంకులోని డబ్బులతో నోట్ పుస్తకాలు కొని మంత్రికి అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి అందరికి ఆదర్శంగా నిలిచాడు. అదే విధంగా రెండు జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు వృధా ఖర్చుల స్థానంలో ఉపయోగపడే స్టేషనరీ లభించింది. ఇదే స్ఫూర్తితో ఇక ముందు కూడా తనతో పాటు ఎవరిని కలిసిన ఇదే విధానం కొనసాగించాలని మంత్రి కోరారు. తన పిలుపుకు స్పందించి ముందుకు వచ్చిన అందరికి మంత్రి సబితా ఇంద్రారెడ్డి ధన్యవాదాలు తెలిపారు. గ్రామాల్లోని పాఠశాలలను దత్తత తీసుకోవాలని, అంగన్‌వాడీ విద్యార్థులకు మ్యాట్లు, వాటర్ బాటిళ్ళ, బ్యాగులు, బుక్కులు అందించి అండగా ఉండాలని మంత్రి పిలుపునిచ్చారు.

అనాథలను ఆదుకోవాలి: పారిజాత



నవతెలంగాణ-బడంగ్‌పేట్

అనాథలను మానవతా హృదయంతో ఆదుకొని వారికి సేవ చేయాలని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు వల్లపు సుభాన్ యాదవ్ జన్మదినం సందర్భంగా శుక్రవారం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్‌గుల్ గ్రామంలోని మాతృ దేవోభవ అనాథ ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటుచేశారు. అనంతరం నాదర్‌గుల్ నుంచి బడంగ్‌పేట్‌కు వెళ్లే ప్రధాన రహదారిలో గుంతలమయంగా మారిన రోడ్డును తన సొంత నిధులతో ఇసుక, కంకర, సిమెంట్‌తో పూడ్చివేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ రాళ్లగుడం సంతోషి శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేషన్ మహిళా అధ్యక్షులు అమృతనాయుడు, బంగారు మురళి, కొరాడి శ్రీశైలం, సూరి, అజయ్, వెంకటేష్ గౌడ్, జనార్దన్, అరుణ్‌రెడ్డి, టిల్లు, నగేష్, నవీన్, నరేందర్ యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



పోచారం మున్సిపల్ యంనంపేటలోని శ్రీలక్ష్మి పద్మావతి గోదాదేవి శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో జరగబోయే గోదారంగా నాయకా కల్యాణోత్సవానికి రావాలని కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డికి ఆహ్వాన పత్రికను అందజేసిన పోచారం మున్సిపల్ చైర్మెన్ బోయపల్లి కొండల్ రెడ్డి. ఆలయ చైర్మన్ పోలగొని రాజేష్ గౌడ్, నాయకులు నర్రి కాశయ్య, నిర్మల చంద్రారెడ్డి, రవీందర్, నరేందర్ అయోధ్య, బుచ్చి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-ఘట్‌కేసర్

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



నవతెలంగాణ-బడంగ్‌పేట్

రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ నాయకత్వంలో పేద ప్రజల సంక్షేమం కోసం అమలు చేస్తున్న సీఎం సహాయ నిధి పథకం పేద ప్రజలకు పెన్నిధిగా మారిందని మహేశ్వరం నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు నిమ్మల నరేందర్ గౌడ్ అన్నారు. శుక్రవారం మహేశ్వరం నియోజకవర్గం దేవేందర్ నగర్ కాలనీకి చెందిన, భారతయ్య అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారనే విషయాన్ని విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. మంత్రి స్పందించి సీఎం సహాయ నిధి పథకం నుంచి రూ.60,000 వేలు మంజూరు చేశారు. ఆ చెక్కును మంత్రి ఆదేశంతో మహేశ్వరం నియోజకవర్గ ఉపాధ్యక్షుడు నిమ్మల నరేందర్ గౌడ్ కుటుంబ సభ్యులకు అందజేశారు. అందుకుగాను మంత్రి సబితా ఇంద్రారెడ్డికి, నరేందర్ గౌడ్ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో పార్టీ ఉపాధ్యక్షుడు వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి రాము, మాజీ వార్డ్ సభ్యులు శివ, బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవాలయ మాజీ డైరెక్టర్ స్వామి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-ఘట్‌కేసర్

ఘట్‌కేసర్ మండల పరిధిలోని ఘనపురం గ్రామ పంచాయతీ కాంగ్రెస్ కమిటీ నూతన సంవత్సర-2023 క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం గ్రామ శాఖ అధ్యక్షులు వేముల రాజు గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ సీనియర్ అధికార ప్రతినిధి, మేడ్చల్ నియోజకవర్గం కో ఆర్డినేటర్, మేడ్చల్ జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్, సర్పంచ్ బద్దం గోపాల్ రెడ్డితో కలిసి నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అంతా సమిష్టిగా కృషి చేసి కేంద్రంలో, రాష్ట్రంలో అధికారమే లక్ష్యంగా పనిచేయాలని అన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ వేముల పరమేష్ గౌడ్, మాజీ సర్పంచ్‌లు వేముల మమతా గౌడ్, నానవత్ రూప్‌సింగ్ నాయక్, మాజీ ఉపసర్పంచ్ వేముల సత్తయ్య గౌడ్, జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు బోనకుర్తి నరేందర్, మండల పార్టీ ఉపాధ్యక్షులు వేముల లక్ష్మయ్య గౌడ్, గుర్జకుంట నర్సింహా, వార్డు సభ్యులు చిలుగురి భాస్కర్, మేడ్చల్ నియోజకవర్గం ఎస్టీ సెల్ అధ్యక్షులు నానవత్ సురేష్ నాయక్, మండల ఎన్ఎస్‌యూఐ అధ్యక్షులు నానవత్ శివాజీ నాయక్, మాజీ వార్డు సభ్యులు వేముల శంకర్ గౌడ్, సీనియర్ నాయకులు, వేముల కేశవనాదం గౌడ్, మంతెన సాయి రెడ్డి, తాటికొండ మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



ఆర్కే పురం డివిజన్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సాజీద్ జన్మదిన వేడుకలు డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాజీద్‌కు పుష్పగుచ్చం అందజేసి శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు వెంకటేష్ గౌడ్, జగన్ ,శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

-నవతెలంగాణ, సరూర్‌నగర్

సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిబింబం సంక్రాంతి ముగ్గులు: రమేష్ గుప్తా

నవతెలంగాణ-సరూర్‌నగర్



సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిబింబం సంక్రాంతి ముగ్గులు అని శ్రీరామ్ ఇంటర్ డిగ్రీ కళాశాల చైర్మెన్ దాచేపల్లి రమేష్ గుప్తా అన్నారు. ఆర్కేపురంలోని శ్రీరామ్ ఇంటర్, డిగ్రీ కళాశాలలో సంక్రాంతి పండుగ సందర్భంగా విద్యార్థినిలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ గుప్తా మాట్లాడుతూ మన సంప్రదాయాలను భావితరాలకు అందించాల్సిన అవశ్యకత అందరిపై ఉందన్నారు. పండగ విశిష్టతను తెలియజేసేందుకు ఇలాంటి ముగ్గులు ఎంతో దోహదపడతాయన్నారు. అనంతరం ముగ్గుల పోటీల్లో ప్రతిబ కనబరిచిన విద్యార్థినులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నలని కుమారి, సిబ్బంది నాగమణి, కవిత, శ్వేత, కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు.



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 7వ డివిజన్ శ్రీనివాస్ నగర్ కాలనీలో అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి తన వంతు సహాయంగా అన్నే శ్రీనివాస్ రావు రూ.2,50,000/- ఆలయ కమిటీ సభ్యుడు డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆవుల జగన్ యాదవ్, నాయకులు తల్లారి సాయి ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

-నవతెలంగాణ, దుండిగల్

అక్షరలో పాఠశాలలో సంక్రాంతి సంబురాలు

నవతెలంగాణ-హస్తినాపురం



హస్తినాపురం డివిజన్ సాగర్ రింగ్ రోడ్డు సమీపంలోని అక్షర ఎల్బీనగర్ బ్రాంచ్ పాఠశాలలో సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి పండుగ వాతావరణం ప్రతిబింబించేలా సంప్రదాయ పనిముట్లతో సుందరంగా అలంకరించారు. విద్యార్థులకు సంక్రాంతి పండగ పట్ల అవగాహన కల్పించే విధంగా పలు రకాల వేడుకలతో విద్యార్థులు ఆనందంగా ముందు భవిష్యత్తును సంస్కృతి సంప్రదాయాలతో, మంచి చదువులతోపైకిరావాలనే సందేశాన్ని తెలియజేశామని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భాన్ని పాఠశాల సీఈఓ మదన మోహనరావు మాట్లాడుతూ పాఠశాలలో చదువుతోపాటుగా ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని, వీటితోపాటు అందరూ బాగా చదువుకొని మంచి మార్కులతో ఎదగాలని, గొప్పవారు కావాలని, అక్షర పాఠశాల పేరు నిలబెట్టాలని, ఆకాంక్షిస్తున్నట్లు విద్యార్థులకు తెలియజేశారు. తదనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయిని రమణి వారణాసి మాట్లాడుతూ కేవలం చదువులే కాదు, సంస్కృతి సంప్రదాయాలతో పాటు సృజనాత్మకపరమైన ఆలోచనలతో విద్యార్థులు మెలగాలని వారు అన్నారు.



కుత్బుల్లాపూర్ నియోజకవర్గ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు బురుగు బావి హనుమంతరావు, ప్రధాన సలహాదారులు సగ్గిడి కృష్ణ, యువక మండలి అధ్యక్షులు పుప్పాల భాస్కర్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర 2023 క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం సూరారంలోని మునురుకాపు సంఘం కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమానికి బహదూర్‌పల్లి కౌన్సిలర్ ఎల్లుగారి సత్యనారాయణ, నర్సింగం భారత్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

విద్యార్థులకు ముగ్గుల పోటీలు



నవతెలంగాణ-బడంగ్‌పేట్

సంక్రాంతి పండుగ సందర్భంగా జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ వారి సౌజన్యంతో రంగనాయకుల కాలనీ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగిందని కార్పొరేటర్ యాతం పవన్ కుమార్ యాదవ్ అన్నారు. శుక్రవారం మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న మామిడి పల్లిలోని రంగనాయకుల కాలనీ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ముగ్గుల పోటీలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో జిఎంఆర్ ప్రతినిధులు మనోహర్, పూజ, ఆవుల స్టీవెన్, 12వ డివిజన్ అధ్యక్షులు గాయల శ్రీరాములు, గుర్జని సురేష్ గౌడ్, గుండాల సదానంద్, అనిల్, కాలనీవాసులు పాల్గొన్నారు.

సంక్రాంతికి ఊరెళ్తున్నారా.. జాగ్రత్త



నవతెలంగాణ-శామీర్‌పేట

సంక్రాంతికి ఊరెళ్తున్నారా... జాగ్రత్త అని సీఐ సుధీర్ కుమార్ అన్నారు. సంక్రాంతి పండుగకు ఊరికి వెళ్లేవారికి దొంగతనాల నివారణకు పోలీసు వారు పలు విలువైన సూచనలు చేశారు.

-ఇంటిలో విలువైన వస్తువులు అనగా డబ్బులు, బంగారు ఆభరణాలు బ్యాంక్ లాకర్‌లో గాని తెలిసిన వారి వద్ద గాని భద్రపర్చుకోవాలి.

-ఇంటి ముందు తలుపులకు సెంట్రల్ లాక్ వేసి బయట బేడం పెట్టండి.

-సొంత ఉరులకు వెళ్లే వారు ఇంటిపై నిఘా ఉంచమని పోలీసు స్టేషన్‌కు గాని, పక్కవాళ్లకు కానీ తెలియజేయాలి.

-అనుమానాస్పదంగా ఎవరైనా వ్యక్తులు కాలనీలో తిరుగుతున్న శామీర్ పేట్ పోలీసు స్టేషన్ ఫోన్ నెంబర్ 9490617142కు లేదా డయల్ 100 గాని తెలపాలి.

-వాహనాలను రోడ్డుపై కాకుండా ఇంటి ఆవరణలో పార్క్ చేయండి.

-న్యూస్ పేపర్ వాళ్లను, పాల వాళ్లను ఇంటికి రావద్దు అని తెలియజేయండి.



తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం క్యాలెండర్‌ను కార్పొరేటర్ గీత ప్రవీణ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రజక వృత్తిదారుల సమస్యలన్నీ పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తెలంగాణ రజక వృత్తిదాల సంఘం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్ష/కార్యదర్శులు ఎస్ .సుభద్ర, జ్యోతి ఉపేందర్, జిల్లా కోశాధికారి రవి, దర్గయ్య, పైళ్ల నరసింహ, నాంపల్లి ఈశ్వర్, సైదులు, నరసింహ, వెంకటేశ్, ఎం నరసింహ, రమేష్,%వీ%నరేష్, కట్టయ్య, సదానందం, లింగం తదితరులుపాల్గొన్నారు. నవతెలంగాణ-ఉప్పల్

సమస్యల పరిష్కారానికి కృషి: చైర్మెన్



నవతెలంగాణ-ఘట్‌కేసర్

పోచారం మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి తగిన కృషి చేస్తామని చైర్మెన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. శుక్రవారం అన్నోజిగూడ బంధం నాడెం చెరువు వరకు ఇరిగేషన్ అధికారులతో హద్దులను పరిశీలించారు. కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ పరమేష్, మండల సర్వేయర్ జగదీష్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శర్వల్, కౌన్సిలర్ బలగొని వెంకటేష్ గౌడ్, పోచారం బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి నల్ల వెల్లి శేఖర్, రైతులు పోలగోని వెంకటస్వామి, అల్వాల దర్శన్, యంజాల భాస్కర్, యంజాలా శంకర్, వెంకటేశ్, తిలక్ నాయక్, జనార్దన్, మున్సిపల్, రెవెన్యూ ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



రామంతపూర్‌లోని స్ఫూర్తి మహిళ డిగ్రీ కళాశాలలో సంక్రాంతి సంబురాలను ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు ముగ్గుల పోటీలో పాల్గొని తమ ప్రతిభను చాటారు. పోటీలు ముగిసిన తర్వాత విజేతలను ప్రకటించారు. రవళి మేఘన, ప్రథమ స్థానం సాధించారు. మెహందీ పోటీలలో తాయబా ప్రథమ స్థానం సాధించింది. అనంతరం పోటీలలో గెలుపొందిన విజేతలకు స్ఫూర్తి మహిళా డిగ్రీ కళాశాల చైర్మెన్ రాపర్తి సురేష్ గౌడ్ బహుమతులను అందజేశారు. విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ విజయలక్ష్మి, ఏవో అబ్బాస్ ఇతర అధ్యాపక బృందం పాల్గొన్నారు.

నవతెలంగాణ-ఉప్పల్

ఈదమ్మ రజక సంఘానికి నిప్పంటించిన వ్యక్తులను

వెంటనే అరెస్ట్ చేయాలి: టీఆర్‌వీఎస్



నవతెలంగాణ-హయత్‌నగర్

రజక సంఘం కమిటీ హాల్‌కు నిప్పంటించిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని హయత్ నగర్ తహసీల్దార్‌కు శుక్రవారం రజక సంఘం నేతలు ఫిర్యాదు చేసారు. రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ మండలంలోని బాగ్ హయత్ నగర్‌లో ఉన్న ఈదమ్మ రజక సంఘానికి గతంలో రెవిన్యూ అధికారులు 1-20 ఎకరాలు కేటాయించగా కబ్జాకు గురై నేడు సర్వే నెంబర్ 207/1 లో 34 గుంటాలు ఉండగా దానిని కూడా కొందరు కబ్జా చేయడానికి ప్రయత్నించగా రజకులు అడ్డుకున్నారని తెలిపారు. ఈ విషయంపై ఈదమ్మ రజక సంఘం అధ్యక్షులు స్వామి అధ్వర్యంలో హయత్ నగర్ ఎమ్మార్వోని కలిసి నిందితులపై చర్యలు తీసుకోవాలని కోరారు. నాయకులు మాట్లాడుతూ రజక వృత్తిదారులకు న్యాయం చేయాలని కోరారు. వీర వనిత చిట్యాల ఐలమ్మ చిత్రపటంతోపాట బట్టలు కాలిపోయాయని, ఈ ఘాతుకానికి పాల్పడిన నిందితులను పట్టుకొక పోగా, తహసీల్దార్ పొంతన లేని సమాధానాలు చెప్తున్నారని, సమాధానాలు అనేక సందేహాలు కల్గిస్తున్నాయని మండిపడ్డారు. రజకులకు న్యాయం చేయకపోతే, న్యాయం కోసం, రాష్ట్ర వ్యాప్తంగా ఉవ్వెత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో రజక వృత్తిదారుల సంఘం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి మల్లేష్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పి.ఉమేష్, సోషల్ మీడియా కన్వీనర్ రేవల్లి నరేష్, సౌత్ జోన్ జిల్లా అధ్యక్షులు రాములు, తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొమ్మరాజు కృష్ణ, తెలంగాణ ఈదమ్మ రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.

రాజధాని పాఠశాలలో సంక్రాంతి సంబురాలు



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

తెలుగు ప్రజలు ముఖ్యంగా మహిళలు ఎంతో ఇష్టంగా నిర్వహించుకునే సంక్రాంతి పండుగకు ఎంతో విశిష్టత ఉందని రాజధాని హైస్కూల్ చైర్మె కరస్పాండెంట్ యాద నరేంద్ర అన్నారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం జగద్గిరిగుట్ట పాపిరెడ్డి నగర్‌లోని రాజధాని హైస్కూల్‌లో సంక్రాంతి ముగ్గుల పోటీల సంబురాలు నిర్వహించారు. సంక్రాంతి విశిష్టతను తెలియపరిచే విధంగా పాఠశాలలో గొబ్బెమ్మలు, పతంగుల కేరింతలు, హరిదాసు కీర్తనలు, ముగ్గుల పోటీలు చూపరులను ఎంతో ఆకట్టుకున్నాయి. విజేతలుగా నిలిచిన వారికి పాఠశాల ప్రిన్సిపాల్ యాద రేణుకతో కలిసి బహుమతులు ప్రదానం చేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. అనంతరం సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిరూపమే ముగ్గుల పోటీలు: రాంరెడ్డి



నవతెలంగాణ-బడంగ్‌పేట్

తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిరూపంగానే సంక్రాతి పండుగ సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించటం జరిగిందని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రామిడి రాంరెడ్డి అన్నారు. శుక్రవారం మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న అల్మాస్ గుడలోని శ్రీహిల్స్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. శ్రీ హిల్స్ కాలనీ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మహిళలకు సంక్రాతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రామిడి రామ్ రెడ్డి హాజరయ్యారు. ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళల అందరికీ బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో 26వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుల్లారెడ్డి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం రామిడి రామ్ రెడ్డికి కాలనీవాసులు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

సంక్రాంతి విశిష్టతను తెలుసుకోవాలి

భైరవ విద్యా భవన్ కరస్పాండెంట్ డి. రోశయ్య



నవతెలంగాణ-బాలానగర్

విద్యార్థులు సంస్కృతి సంప్రదాయాలు సంక్రాంతి విశిష్టతను తెలుసుకోవాలని భైరవ విద్యా భవన్ కరస్పాండెంట్ డి. రోశయ్య సూచించారు. శుక్రవారం బైరవ విద్యా భవన్, నవీన్ కాన్వెంట్ స్కూళ్లలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల విద్యార్థినులు ముగ్గుల పోటీలలో పాల్గొన్నారు. ఈసందర్భంగా రోశయ్య మాట్లాడుతూ నింగిలోని ఇంద్రధనస్సు నేలపై వాలినట్టు.. ఆకాశంలోని తారలన్నీ పుడమిపై మెరిసినట్లు.. విభిన్న వర్ణాలు వినూత్న రూపాల రంగవల్లికలు పాఠశాలలో కాంతులీనాయి. విద్యార్థులు సృజనాత్మక భావాలతో తీర్చిదిద్దే ముత్యాలముగ్గుల్లో సప్త శోభిత వర్ణాలు చక్కగా ఒదిగిపోయాయి. వారిలోని కళాత్మక భావాలకు ముగ్గుల పోటీలు వేదికగా నిలిచాయి. సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు అందించే విధంగా సంక్రాంతి సంబరాలు జరుపుకోవాలని సూచించారు.

వీధిదీపాలు ఏర్పాటు చేయండి



నవతెలంగాణ-మీర్‌పేట్

మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 36వ డివిజన్ పరిధిలో చాలా కాలనీల్లో వీధి దీపాలను ఏర్పాటు చేయాలని కార్పొరేటర్ ఎడ్ల మల్లేష్ ముదిరాజ్ మున్సిపల్ కమిషనర్ నాగేశ్వర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ స్తంభాలు, వీధి దీపాలు లేక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని వెంటనే ఏర్పాటు చేయాలని కోరారు.

సీఐ సుబ్బిరామిరెడ్డి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-సంతోష్‌నగర్

సైదాబాద్ పోలీస్‌స్టేషన్‌లో సీఐ సుబ్బిరామిరెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక నాయకులు నవీన్ పటేల్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేయించి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ అందరి మధ్య పుట్టినరోజు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో స్థానిక సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

33వ వార్డులో పర్యటన

నవతెలంగాణ-దుండిగల్

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం 33వ వార్డులో పర్యటించారు. శ్రీ కనకదుర్గ అమ్మ వారి గుడి దగ్గర, సైదప్ప బస్తీలలో డ్రయినేజీ, కరెంట్, మ్యాన్‌హోల్స్, రోడ్ల సమస్యలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా విద్యుత్ స్తంభాలు, సీసీ కెమెరాల విషయాలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. తొందరలో అన్ని పనులను పరిష్కరించేలా చూస్తానని కోలన్ శ్రీనివాస్ రెడ్డి వారికి హామీ ఇచ్చారు. వెంటనే స్పందించి మాట్లాడిన శ్రీనివాస్ రెడ్డికి రాము, కాలనీ వాసులు ధన్యవాదాలు తెలిపారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-బేగంపేట

చైతన్యపురి డివిజన్ రజక సంఘం క్యాలెండర్‌ను చైతన్యపురి మాజీ కార్పొరేటర్ జిన్నారం విఠల్ రెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు నిరంజన్, పోచిరెడ్డి , అంజయ్య, గోపాల్, శ్రీను, నాగరాజు యాకన్న తదితరులు పాల్గొన్నారు.

కండ్లద్దాల పంపిణీ



నవతెలంగాణ-కాప్రా

మల్కాజిగిరి నియోజకవర్గం ఆల్వాల్ సర్కిల్‌లోని ఇందిరా నగర్‌లో నందికంటి శ్రావణ్ కుమార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చైర్మెన్ నంది ంటి శ్రీధర్ గత వారం ఉచిత కంటి పరీక్ష శిబిరం నిర్వహిం చి అర్హులు అయినవారికి అద్దాలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్, బ్లాక్ అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

ఫోరం జిల్లా అధ్యక్షులుగా ఇ.ఆర్. బాబురావు

నవతెలంగాణ-కంటోన్మెంట్

దళిత జర్నలిస్టు ఫోరం గ్రేటర్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులుగా ఇ.ఆర్. బాబురావు, ప్రధాన కార్యదర్శిగా మీసాల ఎల్లేష్ లను దళిత జర్నలిస్టు ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కాశపోగు జాన్ నియమించారు. గ్రేటర్ హైదరాబాద్‌లో ఉండే 150 డివిజన్ లోని దళిత జర్నలిస్ట్ లను అందర్నీ ఏకం చేయలని, దళిత జర్నలిస్టుల హక్కుల కోసం కృషి చేయాలని వారు అన్నారు. బాబురావు, మీసాల ఎల్లేష్ మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి నియమించినందుకు కాశపోగు జాన్‌కు ధన్యవాదములు తెలిపారు.



నూతన చైర్మెన్‌కు శుభాకాంక్షలు

నవతెలంగాణ-కాప్రా

అధికార ఈసీఐఎల్ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకులు శుక్రవారం కొత్త ఈసీఐఎల్ చైర్మెన్, ఎండీగా బాధ్యతలు స్వీకరించిన అనురాగ్ కుమార్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసీఐఎల్‌ను మరింత ప్రగతి బాట లో నడపగలరనే విశ్వాసాన్ని వ్యక్తపరచారు. ఈసీఐఎల్ భవిష్యత్తుకు స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ ఎల్లవేళలా తనవంతు సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. యూనియన్ నాయకులు సీహెచ్ భాస్కర్ రెడ్డి , జోషి , ప్రవీణ్, అజయ్, పవన్, చలం, విజయేశ్వరి , షాఖీర్, బాలక్రిష్ణ, రాజశేఖర్ పాల్గొన్నారు.



ముగ్గుల పోటీలు

నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

ముగ్గుల పోటీల్లో గెలుపొందిన మహిళలకు చీర్యాల సర్పంచ్ ధర్మేందర్ బహుమతులను అందజేశారు. సర్పంచ్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా శుక్రవారం ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీల్లో గ్రామ మహిళలు , యువతులు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు. ముగుల పోటీల్లో పాల్గొని గెలిచిన మొదటి ఐదుగురికి బహుమతులు అందజేశారు. భేటి పడవ్ భేటి బచావ్ ముగ్గు వేసిన యువతికి మొదటి బహుమతి అందజేయగా పోటీల్లో పాల్గొన్న 132 మంది మహిళలకు ఇతర బహుమతులు అందజేశారు. ఉప్పసర్పంచ్ తిరుమల్ రెడ్డి,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కృష్ణ యాదవ్, పంచాయతీ పాలకవర్గం, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



కాంగ్రెస్ కాప్రా డివిజన్ ముఖ్య కార్యకర్తల సమావేశం ఎల్లారెడ్డిగూడలో నిర్వహించారు.
నవతెలంగాణ-కాప్రా

11 నుంచి రోడ్డు భద్రతా వారోత్సవాలు

- నెక్సస్ హైదరాబాద్ మాల్, సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు సంయుక్తంగా..



నవతెలంగాణ-సిటీబ్యూరో

నెక్సస్ హైదరాబాద్ మాల్, సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు కలిసి ట్రాఫిక్ అవేర్‌నెస్ సెషన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా సెషన్‌లో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నర్సింహారావు, కే.పీ.హెచ్.బి ట్రాఫిక్ పోలీసులు మాట్లాడారు. సెషన్ రోడ్డు భద్రత, ట్రాఫిక్ జరిమానాలు, హెచ్చరిక సంకేతాలు మోటార్ వెహికల్ యాక్ట్‌తో పాటు రియల్ లైఫ్ ఇన్సిడెంట్ వీడియోలను ఉదాహరణలుగా వివరించారు. వారం రోజుల అవగాహన ప్రచారంలో మరిన్ని ఆన్-గ్రౌండ్ ఎంగేజ్‌మెంట్ కార్యకలాపాలు ఉంటాయని తెలిపారు. వారోత్సవాలు ఈ నెల 17న ముగుస్తాయన్నారు. రోడ్డు ప్రమాదాలతో భారతదేశంలో ప్రతిరోజూ సుమారు 337 మంది ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యతపై సాధారణ అవగాహన కల్పించడానికి ట్రాఫిక్ ప్రమాదాలను తగ్గించడానికి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. 12 నగరాల్లోని 17 మాల్స్‌లోని నెక్సస్ మాల్స్‌లో 11 జనవరి 2023 నుంచి 17వ తేదీ వరకు జాతీయ రహదారి భద్రతా వారాన్ని పాటిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో మాల్ కస్టమర్‌లు, మాల్ రిటైల్ సిబ్బంది ఉద్యోగులు పాల్గొన్నారు.

పద్మావతి త్యాగరాజు గోష్టి గానం సుమధురం



నవతెలంగాణ-కల్చరల్

పన్నెండవ శతాబ్ది వారైన శహజీ మహరాజ్ విరచిత విష్ణు పల్లకి సేవా ప్రబందంలోని కీర్తనలను కొన్నిటిని ప్రముఖ కర్ణాటక సంగీత విద్వాసురాలు పద్మావతి త్యాగరాజు సహ గాయణులతో సుమధురంగా గానం చేశారు. శ్రీత్యాగరాయగాన సభ ప్రధాన వేదిక పై సామావేద సాంస్కృతిక సమనవ్య సమితి, అన్నామాచార్య కల్చరల్ సెంటర్ (ముంబై) నిర్వహణలో తెలంగాణా భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో పద్మావతి త్యాగరాజు గోష్టి గానం జరిగింది. వేణువు పై శేషం రమణ, వాయులీనం పై సాయి కుమార్, మృదంగం పై శ్రీధరరాచార్య సహకారం అందిచారు. అనంతరం జరిగిన సభా కార్యక్రమం లో ముఖ్య అతిథిగా ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కే.వీ.రమణ పాల్గొని మాట్లాడుతూ శహజీ రచించిన కావ్యంలోని కీర్తనలు నేడు ప్రచారం కల్పిస్తున్న పద్మావతి ప్రాచీన సాహిత్యంను పరిపోషిస్తోందని కొనియాడారు. ప్రముఖ కర్ణాటక సంగీత గురువులు డాక్టర్ విజరసు బాలసుబ్రహ్మణ్యం, డీ. రాఘవచారి లు పద్మావతి కృషిని అభినందించారు. సాంస్కృతిక శాఖ విశ్రాంత సంచాలకుడు ముక్తేశ్వరరావు పాల్గొన్నారు

ఘనంగా లయన్ మెల్విన్ జోన్స్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-కాప్రా

ప్రపంచంలోనే అతి పెద్ద సేవా సంస్థ లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ మెల్విన్ జోన్స్ జన్మదిన వేడుకలు కుషాయిగూడ లయన్స్ భవన్ నందు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సంధర్భంగా జిల్లా 320సీ, కుషాయిగూడ లయన్స్ హాస్పిటల్ ట్రస్ట్ ఆధ్వ ర్యంలో దాదాపు 54 క్లబ్‌ల సమక్షంలో 1500 మందికి అన్న దాన వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి జిల్లా గవర్నర్ లయన్ వెంకట నారాయణ రెడ్డి మాట్లాడుతూ ఆకలితో అలమటించే వారికి అన్న విత రణ చేయడం వల్ల లభించే సంతృప్తి వెలకట్టలేమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్, లయన్స్ హాస్పిటల్ ట్రస్ట్ చైర్మెన్ లయన్ కొత్త రామ రావు, బీఆర్ఎస్ నాయకులు బండారు లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ శిరీష సోమశేఖరా రెడ్డి, వైస్ గవర్నర్ హరీష్ రెడ్డి, లయన్ కృష్ణ ప్రసాద్ పూర్వ జిల్లా గవర్నర్‌లు లయన్ ఆవుల గోపాల రావు, వెంకటేశ్వర రావు, సునైనా అమిన్వా, రవీంద్రనాథ్ గుప్త, భాస్కర రెడ్డి, లయన్ నాయకులు కోట వేంకట రెడ్డి, కళ్లెం కష్ణ రెడ్డి, శేఖర్ రెడ్డి, మనోహర రెడ్డి, హేమాద్రి, ఏవీఆర్ దత్తు, సురేష్, రాఘవ రెడ్డి, జగన్ మోహన్ రెడ్డి, కోయ వెంకటేశ్వర రావు, కుషాయిగూడ క్లబ్ నాయకులు మూర్తి, పిల్లై, చంద్ర శేఖర్, రామ చందర్, క్లబ్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి,బాబురావు, రియాజ్ అహ్మెద్ ఖాన్, నిఖాట్ రియాజ్, నాగన్న, క్లబ్ నాయకులు, లయన్ సభ్యులు పాల్గొన్నారు.

విజయ హైస్కూల్‌లో సంక్రాంతి సంబరాలు



నవతెలంగాణ-కాప్రా

కాప్రాలోని విజయ హైస్కూల్‌లో సంక్రాంతి సంబరాల్లో విద్యార్థులు, తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యం సంతోషంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కొల్లి మాధవి విచ్చేసారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకి వారి తల్లులకి ముగ్గుల పోటీలు నిర్వహించారు. పాఠశాల ఆవరణ మంతా అందమైన రంగవల్లులతో నిండిపోయిం ది. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకి, వారి తల్లులకి ప్రథమ,ద్వితీయ, తతీయ బహుమతులు అందజేయడం జరిగింది. పాఠశాల డైరెక్టర్ కొప్పునూరి వీణ, ప్రధానోపాధ్యాయురాలు ఎం.వి.పద్మావతి, కరెస్పాండంట్ కే.రాజేశ్వర్ తదితరులు పాల్గొని పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

విజేతలకు బహుమతులు అందజేత



నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి డివిజన్ నాయకులు చర్లపల్లి-కుషాయిగూడ జట్లుగా ఏర్పడి వీఎన్‌వీ మైదానంలో ఆడిన ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్‌లో గెలుపొందిన రామ్మోహన్ టీమ్ (చర్లపల్లి) కెప్టెన్ ప్రభు గౌడ్ కి, రన్నర్ టీమ్ (కుషాయిగూడ) కెప్టెన్ బాల్ రెడ్డికి ట్రోఫీలు,ప్రైజ్ మనీని స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... ప్రతీ రోజు తమ విధుల్లో, పార్టీ కార్యక్రమాల్లో బిజీబిజీగా ఉంటూ మానసిక ఉల్లాసానికి దూరంగా ఉంటున్నారు కాబట్టి పండుగ సందర్భంగా నాయకుల మధ్య ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. తద్వారా కొంత శారీరక శ్రమ, పోటీ తత్వం ఏర్పడుతుందన్నారు. ఆయా టీమ్‌ల సభ్యులు కనకరాజు గౌడ్, రాజేశ్వర్ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్, నరసింహ వంశరాజ్, శ్రీకాంత్ రెడ్డి, విజయ్ మెర్, శ్రీనివాస్ పటేల్,సురేష్ రెడ్డి, రామకష్ణ, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

వాజీ ఉల్ రెహ్మాన్‌కు సన్మానం



నవతెలంగాణ-సిటీబ్యూరో

టీఎన్జీవోస్ స్కూల్ ఎడ్యూకేషన్ డిపార్టుమెంట్ హైదరాబాద్ జిల్లా యూనిట్ అధ్యక్షుడు కె.ఆర్.రాజ్‌కుమార్, కార్యదర్శి ఎం.భాస్కర్, కోశాధికారి ప్రేమ్, ఈసీ మెంబర్లు ప్రియాదేవ్, ముజాహీద్, మోయిన్, వారి కార్యవర్గం ఆధ్వర్యంలో శుక్రవారం టీఎన్జీవోస్ హైదరాబాద్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ముజీబ్, ఎగ్జిక్యూటివ్ ఆధ్వర్యంలో ఇటీవల ఎల్బీ స్టేడియంలో జరిగిన క్రీడా పోటీల్లో టేబుల్ టెన్నిల్ డబుల్స్‌లో విజేతగా, సింగిల్ విభాగంలో ద్వితీయ విజేతగా నిలిచిన వాజీ ఉల్ రెహ్మాన్‌కు శుక్రవారం పూలబోకే అందించి శాలువాతో ఘనంగా సత్కారించారు. ఈ కార్యక్రమంలో ఫోరమ్ సెక్రటరి సచిదానంద చారి, శివ, సుదర్శన్, అరుణ, సూర్య లావణ్య శశిరత్న, మీర్జా, కిరణ్, విజయలక్ష్మి ప్రవీణా, ఫారూక్, చక్రవర్తి, శ్రీకాంత్, తకియాలి, బసీర్, సూర్య ప్రకాష్, అర్చన, నరసింహ, సోహేల్, ఫయాజ్, అజ్మత్, హేమావతి, రాజేందర్, కౌసర్, హమీద్, అల్తాఫ్, దేవిప్రసాద్, మధు, సుదేష్ణ, విజయకుమార్, రాకేష్, కృష్ణ, గౌసియా, చైతన్య, సునీల్, అజీజ్, పరమేష్, మహేందర్, కుశల్, పూర్ణిమ, జమీల్, సబ్దర్, ఇమ్రాన్, సర్ఫారాజ్, సునీత, అనూష పాల్గొన్నారు.

శీ గణేష్ ఆధ్వర్యంలో రంగోలి పోటీలు



నవతెలంగాణ-కంటోన్మెంట్

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని కంటోన్మెంట్ శ్రీ గణేష్ ఫౌండేషన్ అధినేత శ్రీ గణేష్ ఆధ్వర్యంలో సంక్రాంతి రంగోలి పోటీలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మారేడుపల్లిలోని శేనాయ్ మైదానంలో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలలో మహిళలు, బాలికలు, యువతులు పాల్గొన్నారు. ఉత్తమంగా ముగ్గులు వేసిన వారికి శ్రీ గణేష్ కుట్టుమిషన్, వాషింగ్ మెషిన్, మిక్సీ, ఎలక్ట్రికల్ కుక్కర్‌లు, హాట్ బాక్స్‌లు విలువైన బహుమతులను అందజేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగ ప్రాధా న్యత చెప్పే విధంగా వేసిన ముగ్గులు అద్భుతంగా ఉన్నాయని కితాబిచ్చారు.. కంటోన్మెంట్ నియోజకవర్గంలో పాటు ఇతర నియోజకవర్గాల ప్రజలు కూడా ఈ పోటీలలో పాల్గొనడం సంతోషకరమని అన్నారు.. ముగ్గుల పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరు విజేతలేనని ఆయన వారిలో స్ఫూర్తిని నింపారు. ప్రతి ఏటా ఈ ముగ్గుల పోటీలను నిర్వహిస్తామని, ఈసారి పెద్ద ఎత్తున డీజే చప్పుళ్లతో మహిళల్లో జోష్ నింపుతూ కార్యక్రమాన్ని నిర్వహించామని అన్నారు.

రమాప్రభ శిష్య బృందం త్యాగరాజ కీర్తనల గోష్టి గానం



నవతెలంగాణ-కల్చరల్

ప్రముఖ కర్ణాటక సంగీత గురువు రమా ప్రభ శిష్య బృందం త్యాగరాజ కీర్తనల గోష్టి గానం శ్రీతలను పులకితుల చేసింది. శ్రీత్యాగరాయ గాన సభలోని కళా సుబ్బారావు కళా వేదికపై గాన సభ నిర్వహణలో జరుగుతున్న త్యాగరాజ ఆరాధానోత్సవాలులో భాగంగా గురువారం రమా ప్రభ తన శిష్య బృందం తో కలసి ఎందరో మహానుభావులు, తెర తీయగ రాదా తదితర కీర్తనలను లయ స్వర బద్ధంగా అలపించారు. అనంతరం గాన సభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి, ప్రముఖ గాయకుడు ఉదయ్‌లు రమా ప్రభను సత్కారించారు.

మేటి సోషలిస్టు, రైతు నేతను దేశం కోల్పోయింది

• శరద్ యాదవ్ మృతిపై టీడీపీ తెలంగాణ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ సంతాపం

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి - హైదరాబాద్

ఆర్జేడీ నేత, కేంద్ర మాజీ మంత్రి శరద్ యాదవ్ మృతిపై తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ సంతాపం ప్రకటించారు. అపార రాజకీయ అనుభవం కలిగిన మేటి సోషలిస్టు నాయకుడిని దేశం కోల్పోయిందని విచారం వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని చెప్పారు . వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. రాజకీయాల్లో అంచెలంచెలుగా ఉన్నతస్థాయికి ఎదిగిన శరద్ యాదవ్ పేద, బడుగు వర్గాలు, రైతాంగ సమస్యలపైనే కాకుండా లౌకిక, ప్రజాతంత్ర శక్తుల బలోపేతం కోసం రాజీలేని పోరాటం చేశారని జ్ఞానేశ్వర్ కొనియాడారు. బీహార్‌తో పాటు దేశ రాజకీయాలకు చిరపరిచితుడైన ఆయన ఏడు సార్లు లోకసభకు, మూడుసార్లు రాజ్యసభకు ఎన్నికైన రాజకీయ దురందురుడు అని పేర్కొన్నారు. 80 దశకంలో ఎదురులేని కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయ రాజకీయ వేదికగా సోషలిస్టు భావాజాలంతో విపి సింగ్ నేతృత్వంలోని జనతాదళ్ పార్టీ ఏర్పాటులోనూ శరద్‌యాదవ్ కీలకపాత్ర పోషించారని తెలిపారు. రైతులకు వెన్నుదన్నుగా అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించిన శరద్ యాదవ్ లాంటి ఒక గొప్ప నేతను కోల్పోవడం ఆ వర్గాలకే కాకుండా దేశంలోని ప్రజాస్వామ్య శక్తులకు తీరని లోటని కాసాని జ్ఞానేశ్వర్ ఆవేదన వ్యక్తం చేశారు.

ఇద్దరు బాలింతల మృతి దారుణం : కాసాని జ్ఞానేశ్వర్

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి - హైదరాబాద్

మలక్‌పేట్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఇద్దరు బాలింతలు వైద్యుల నిర్లక్ష్యంతో చనిపోవడం అత్యంత దారుణమని, ఇది మనసును కలిచివేస్తున్నదని తెలుగుదేశం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ విచారం వ్యక్తం చేశారు. హైదరాబాదుకు చెందిన శివాని అనే గర్భిణికి డెంగ్యూ, బీపీ ఉన్నప్పటికి తగిన వైద్య పరీక్షలు చేయకుండా వైద్యులు ఆపరేషన్ చేయడంతో ఆమెకు తీవ్ర రక్తస్రావమై మరణించారని చెప్పారు. నాగర్ కర్నూలుకు చెందిన మరో గర్భిణి సిరివెన్నెలకు సైతం డెంగ్యూ ఉన్నప్పటికి.. దాన్ని గుర్తించకుండా వైద్యులు నిర్లక్ష్యంగా డెలివరీ చేయడంతో ఆమె ప్లేట్ లెట్స్ పడిపోయి చనిపోయిందని వివరించారు. ఇద్దరి మహిళల ప్రాణాలను బలి పెట్టిన ఈ ఘోర ఘటనకు ముఖ్యమంత్రి కేసీఆర్, వైద్యశాఖ మంత్రి హరిష్ రావు ఏమి సమాధానం చెబుతారని ప్రశ్నించారు. మృతి చెందిన బాలింతల కుటుంబాలకు రూ.50 లక్షల పరిహారం తో పాటుగా కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, డబులు బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన చేశారు.

ఖమ్మంలో బీఆర్‌ఎస్‌కు స్థానంలేదు

• సీఎం కేసీఆర్‌ను అక్కడి ప్రజలు నమ్మరు : కేంద్ర మాజీ మంత్రి రేణుకాచౌదరి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ఖమ్మం జిల్లాలో బీఆర్‌ఎస్‌కు స్థానం లేదనీ, ఎప్పుడో కాంగ్రెస్‌కు ఖరారయ్యాయంటూ కేంద్ర మాజీ మంత్రి రేణుకా చౌదరి వ్యాఖ్యానించారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలు స్టార్ క్యాయింపెనర్లుగా మారి కాంగ్రెస్‌కు ఆరు సీట్లలో గెలిపించారని గుర్తు చేశారు. రానున్న ఎన్నికల్లోనూ అదే జరుగుతుందని చెప్పారు. శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో పార్టీ నేతలు మానవతారాయ్, కల్వసుజాతతో కలిసి ఆమె విలేకర్లతో మాట్లాడారు. బీజేపీ ఇచ్చే మిరపకాయకో, కేసీఆర్ ఇచ్చే సొరకాయకో ఖమ్మం ప్రజలు ఆశపడట్లేదని వివరించారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ 10 మంది ఎమ్మెల్యేలు, రెండు పార్లమెంటు స్థానాలను కైవసం చేసుకుంటుందని తెలిపారు.

నేడు భారత్ జాగృతి ఆధ్వర్యంలో భోగిపండుగ

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

భారత్ జాగృతి ఆధ్వర్యంలో శనివారం ఉదయం ఐదు గంటలకు కేబీఆర్ పార్కు వద్ద భోగి వేడుకలు జరగనున్నాయి. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఈ వేడుకల్లో పాల్గొంటారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు, గంగిరెద్దుల ఆటలతో భోగి వేడుకలు నిర్వహించనున్నారు.

కవితను కలిసి ఏపీ బీఆర్‌ఎస్ నేతలు

బీఆర్ఎస్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు తోట చంద్రశేఖర్, రాష్ట్ర నాయకులు రావెల కిషోర్ బాబు, పార్థసారధి,దాసోజు శ్రవణ్ తదితరులు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితతో సమావేశమయ్యారు. శనివారం హైదరాబాద్‌లోని కవిత నివాసంలో వారు మర్యాదపూర్వకంగా కలిసారు. తాజా రాజకీయ పరిణామాలపై చర్చించారు.

ఐదు లక్షలకుపైగా రోగులతో ముఖాముఖి అయిన ప్రిస్టిన్ కేర్

నవతెలంగాణ అగ్రగామి ఆరోగ్య సేవల సదుపాయకుడు ప్రిస్టిన్ కేర్ దక్షిణ భారతదేశంలో 5 లక్షలకు పైగా రోగులతో ముఖాముఖి అయింది. అగ్రగామి మార్కెట్లలో దక్షిణ భారతదేశంలోని టైయర్ 1, టైయర్ 2 నగరాలలో బెంగళూరు, చెన్నై, హైదరాబాద్, కొచ్చి, మధురై, కోయంబత్తూరు, తిరువనంతపురం, కోజికోడ్, మైసూరు, విజయవాడ, విశాఖపట్నం ఉన్నాయి. రోగులతో ఈ సంప్రదింపుల్లో ఎక్కువ భాగం ప్రాక్టాలజీ, యూరాలజీ, ఈస్థటిక్స్కు సంబంధించినవే ఉన్నాయి. ఈసందర్భంగా ప్రిస్టిన్ కేర్ సహ-వ్యవస్థాపకుడు హరి మరి ఏర్ సింగ్ మాట్లాడుతూ.. స్వల్ప కాలంలోనే తాము సెకండరీ కేర్ సర్జరీల్లో నాయకునిగా వృద్ధి చెందామన్నారు. తాము ఆరోగ్య సేవా వ్యవస్థలో లోతుగా విస్తరించేందుకు కట్టుబడి ఉన్నామన్నారు. దేశవ్యాప్తంగా తమ వ్యాప్తిని బలోపేతం చేసేందుకు కట్టు బడి ఉన్నామన్నారు. దక్షిణ భారతదేశంలో 5 లక్షలకు పైచిలుకు రోగుల సంప్రదింపులతో తాము కొత్తగా పలువురు యువతను చేరుకునే మైలు రాయిని చేరుకున్నామన్నారు.

కంఘువాలా కేసులో 11 మంది పోలీసులపై వేటు

న్యూఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీలో న్యూ ఇయర్ తెల్లవారుజామున సుల్తాన్‌పురి నుంచి కంఝువాలా వరకు అంజలి అనే యువతిని కారు ఈడ్చుకెళ్లడంతో మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ కేసులో నిర్లక్ష్యంగా వ్యవహరించిన 11 మంది పోలీసులుపై వేటు పడింది. ఆ ఘటన జరిగిన రాత్రి విధులు నిర్వహిస్తున్న పోలీసులను సస్పెండ్ చేయాలని కేంద్ర హోంమంత్రిత్వశాఖ ఢిల్లీ పోలీసు అధికారులను ఆదేశించింది. ఈ ఆదేశాల మేరకు శుక్రవారం ఢిల్లీ పోలీసు అధికారులు 11 మంది పోలీసులను సస్పెండ్ చేశారు. ఈ ఘటనతో ప్రమేయం ఉన్న వారిపై అన్ని కోణాల్లోనూ విచారణ జరుపుతున్నట్టు సీనియర్ పోలీస్ అధికారి తెలిపారు. అలాగే పిసిఆర్ వ్యాన్‌లు, పోలీస్ పికెట్‌ల పర్యవేక్షక అధికారులు నిర్లక్ష్యం వహించినందుకు వారికి షోకాజ్ నోటీసులు ఇవ్వాలని మంత్రిత్వశాఖ ఆదేశించిందని పోలీస్ అధికారి తెలిపారు. కాగా, పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల యువతి మృతి చెందడంపై.. ప్రజాగ్రహం పెల్లుబికింది. దీంతో హోంమంత్రిత్వశాఖ స్పెషల్ కమిషనర్ షాలినీ సింగ్ నేతత్వంలో విచారణ కమిటీని ఏర్పాటుచేసింది. ఈ కమిటీ నివేదిక ఆధారంగా.. హోంమంత్రిత్వశాఖ పోలీసు అధికారులను ఆదేశించింది.

బెదిరింపులు మానకుంటే ఉద్యమం తప్పదు

• ఎస్టీయూ టీఎస్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

చరిత్రలో ఎప్పుడూ లేనివధంగా ఎస్సెస్సీ పరీక్షల్లో వంద శాతం ఫలితాలు 10 బై 10 జీపీఏలు కచ్చితంగా సాధించాల్సిందేనని, లేనిపక్షంలో తీవ్రమైన చర్యలుంటాయని ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులను బెదిరిస్తున్న కలెక్టర్లు, అధికారులు తమ తీరును మార్చుకోవాలని ఎస్టీయూ టీఎస్ హెచ్చరించింది. ఈ మేరకు ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి.సదానందం గౌడ్, ఎం.పర్వత్ రెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు. ఇలాంటి బెదిరింపులతో ఉపాధ్యాయులు మానసిక ఒత్తిడికి గురవుతున్నారనీ, వారిని మనశ్శాంతితో బతకనివ్వరా? అని ప్రశ్నించారు. ఉపాధ్యాయుల నుంచి ముందస్తు హామీ పత్రాలు తీసుకోవడం ఏ విధానమో చెప్పాలని ప్రశ్నించారు. అలాంటి హామీ పత్రాలు అడుగుతున్న అధికారులు తమ శాఖాపరమైన పనుల్లో అలాగే ఉన్నారా? లేకుంటే వారిపై చర్యలు తీసుకోవచ్చని ముందస్తు లేఖలిచ్చేందుకు సిద్ధమేనా? అని సవాల్ చేశారు.

ప్రభుత్వ నిర్లక్ష్యానికి పరాకాష్ట

బాలింతల మరణాలపై రేవంత్ ఆవేదన

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

మలక్‌పేట ఆస్పత్రిలో వైద్యం వికటించి మరణించడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి పరాకాష్ట అని టీపీసీసీ అధ్యక్షులు, ఎంపీ ఎనుముల రేవంత్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. కల్వకుర్తికి సిరివెన్నెల, సైదాబాద్‌కు చెందిన శివాని వైద్యం వికటించి మరణించిన విషయం తెలిసిందే. ఇదే అంశంపై రేవంత్ ఒక ప్రకటన విడుదల చేశారు. హైదరాబాద్ లో మల్టీస్పెషాలిటీ ఆస్పత్రులు కడుతున్నామంటూ గొప్పలు చెబుతున్న ప్రభుత్వం కనీసం బాలింతలను కాపాడలేకపోతున్నదని పేర్కొన్నారు. ప్రభుత్వ వైద్యంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నదని విమర్శించారు. ప్రభుత్వ వైఖరితోనే ప్రయివేటు వైద్యం ఇక్కడ అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ప్రపంచ స్థాయి వైద్యమంటూ చెబుతున్న బీఆర్ఎస్ పాలనలో ఇంత ఘోరమా? అని ప్రశ్నించారు. ప్రభుత్వ వైద్యంపై పూర్తిగా నమ్మకం పోతున్నదని తెలిపారు. ఇబ్రహీంపట్నంలో కుటుంబ నియంత్రణ అపరేషన్‌లో ఆపరేషన్ వికటించి నలుగురు బాలింతలు మరణించారని గుర్తు చేశారు. ఆ ఘటన మరువక ముందే మలక్‌పేట ఘటన జరగడం విచారకరమని తెలిపారు. పట్టణాల్లో ఇలాంటి పరిస్థితులు ఉంటే, మారుమూల పల్లెల్లో, అటవీ ప్రాంతాల్లో పరిస్థితి ఏంటని ఆందోళన వ్యక్తం చేశారు. వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు మాటలకే పరిమితమయ్యారని చెప్పారు. ఈ సంఘటనకు ఆయనే బాధ్యత వహించి తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మరణించిన బాధిత కుటుంబాలకు కోటి రూపాయల చొప్పున నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

కోర్టు తీర్పు పట్ల వీహెచ్ హర్షం

పంజాగుట్టలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని జీహెచ్ఎంసీ అధికారుల తొలగించడాన్ని తప్పు పడుతూ మాజీ ఎంపీ వి హనుమంతరావు కోర్టును ఆశ్రయించారు. ఆ విగ్రహాన్ని హనుమంత రావుకు అప్పగించాలంటూ కోర్టు తీర్పునివ్వడం పట్ల వీహెచ్ హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. న్యాయం గెలిచిందంటూ పేర్కొన్నారు.

తెలుగు ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు : రేవంత్

తెలుగు రాష్ట్రాల ప్రజలకు టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను ప్రజలంతా సంతోషంగా జరుపుకోవాలని కోరారు. సంక్రాంతి పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో ఆనందపు సిరులు కురిపించాలని ఆకాంక్షించారు.

ప్రజాస్వామిక శక్తులకు పెద్ద నష్టం : కాంగ్రెస్

లోక్ తాంత్రిక్ జనతా దళ్ అధ్యక్షులు, కేంద్ర మాజీ మంత్రి శరద్ యాదవ్ మరణం దేశంలో ప్రజాస్వామిక శక్తులకు పెద్ద నష్టమని టీపీసీసీ పేర్కొంది. ఈమేరకు శుక్రవారం టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, మహేష్‌కుమార్‌గౌడ్, మల్లు రవి, చెరుకు సుధాకర్ వేర్వేరు ప్రకటనల్లో సంతాపం తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి సంపూర్ణ మద్దతు తెలియజేశారని గుర్తు చేశారు. తెలంగాణ ప్రజలు ఎప్పుడు ఆయన్ను గుర్తు పెట్టుకుంటారనీ తెలిపారు.

సీఎస్‌కు టీఎన్జీవో కేంద్ర సంఘం అభినందనలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వ నూతన ప్రధాన కార్యదర్శి (సీఎస్)గా ఎ.శాంతి కుమారి పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా టీఎన్జీవో కేంద్ర సంఘం హర్షం వ్యక్తం చేసింది. ఈ మేరకు సోమవారం రాష్ట్ర తొలి మహిళా సీఎస్ శాంతి కుమారిని ఆ సంఘం అధ్యక్షులు మామిళ్ల రాజేందర్, ప్రధాన కార్యదర్శి రాయకాంటి ప్రతాప్ నేతత్వంలో నాయకులు కలిసి అభినందనలు తెలిపారు. ఉద్యోగులకు, ప్రభుత్వానికి వారధిగా ఉంటూ తమ పదవీ కాలంలో విజయవంతంగా పని చేస్తారనీ, రాష్ట్ర అభివద్ధిలో ఆమె సేవలు మరింతగా ఉపయోగపడతాయని ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాల నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. సీఎస్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన వారిలో సంఘం అసోసియేట్ అధ్యక్షులు: కస్తూరి వెంకటేశ్వర్లు, సత్యనారాయణ గౌడ్, హైదరాబాద్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు, ముజీబ్, విక్రమ్, రంగారెడ్డి జిల్లా నుంచి లక్ష్మణ్, బుచ్చిరెడ్డి, నగర శాఖ నుంచి శ్రీరామ్,శ్రీకాంత్, మెడ్చల్ జిల్లా నుంచి రవి ప్రకాష్ తో పాటు కేంద్ర సంఘం నేతలు, కొండల రెడ్డి, చందు, ఉమ దేవి, శైలజ, శ్రీనివాస్ గౌడ్, ఆంజనేయులు తదితరులున్నారు.

నిఖత్ జరీనకు సీఎస్ శుభాకాంక్షలు

అర్జున అవార్డు గ్రహీత, ప్రపంచ మహిళల జూనియర్ బాక్సింగ్ చాంపియన్ నిఖత్ జరీన కు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం హైదరాబాద్‌లోని బీఆర్కె భవన్‌లో నిఖిత్ జరీన్ సీఎస్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. నిఖిత్ జరీనకు రాష్ట్ర క్రీడాశాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా అభినందనలు తెలిపారు.

సీఎస్‌ను కలిసిన తెలంగాణ సీపీఎస్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

హైదరాబాద్‌లోని బీఆర్కే భవన్‌లో శుక్రవారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారిని తెలంగాణ కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు స్థిత ప్రజ్ఞ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వల్ శ్రీకాంత్, కోశాధికారి నరేష్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. సీఎస్‌కు శుభాకాంక్షలు తెలిపారు. 1,70,000 సీపీఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయుల కుటుంబాల సామాజిక భద్రత గురించి ఆమె దృష్టికి తీసుకెళ్లారు. శుక్రవారం జరిగిన హిమాచల్‌ప్రదేశ్ క్యాబినెట్ మీటింగ్‌లో ఉద్యోగ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలు చేయాలని నిర్ణయం తీసుకున్న విషయాన్ని ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు నరేందర్ రావు, రాష్ట్ర అసోసియేట్ కోటకొండ పవన్ కుమార్, సాయిలు పాల్గొన్నారు.

ఆర్థికవేత్తలతో ప్రధాని భేటీ

• బడ్జెట్‌పై కసరత్తు



న్యూఢిల్లీ : బడ్జెట్ కసరత్తులో భాగంగా ప్రధాని నరేంద్ర మోడీ ఆర్థిక నిపుణులతో భేటీ అయ్యారు. శుక్రవారం నీతి అయోగ్ వద్ద ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ సహా పలు శాఖల కీలక అధికారులు, ఆర్థిక నిపుణులు పాల్గొన్నారు. 2023-24 కేంద్ర బడ్జెట్‌కు ముందు భారత ఆర్థిక వ్యవస్థ, సవాళ్లను ఇందులో చర్చించారు. దేశ వృద్ధి రేటు 7 శాతం అంచనా వేయగా.. వృద్ధి వేగవంతానికి తీసుకోవాల్సిన చర్యలపై ప్రధాని సలహాలు, సూచనలు కోరారు. 2022-23లో 7 శాతం వృద్ధి ఉండొచ్చని కేంద్ర గణంకాల శాఖ కార్యాలయం అంచనా వేసిన విషయం తెలిసిందే. ఇంతక్రితం ఏడాది 8.7 శాతం వృద్ధితో పోల్చితే ఆర్థిక వ్యవస్థ మందగించనుంది. 2022-23లో 8-8.5 శాతం వృద్ధి ఉండొచ్చన్న ఇంతక్రితం ప్రభుత్వ అంచనాలతో పోల్చితే జీడీపీ భారీగా పడిపోనుంది. వృద్ధి 6.8 శాతానికే పరిమితం కావొచ్చని ఆర్‌బీఐ ఇటీవల అంచనా వేసింది. అదే జరిగితే సౌదీ అరేబియా కంటే తక్కువ వృద్ధి చోటు చేసుకోనుంది. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు జనవరి 31న ప్రారంభం కానున్నాయి. తొలి రోజు ఉభయ సభల్లో ఆర్థిక సర్వేను ప్రవేశపెట్టనున్నారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1న పార్లమెంట్‌లో కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. సమావేశాల మొదటి భాగం ఫిబ్రవరి 10 వరకు కొనసాగుతుందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. కొంత విరామం తర్వాత మార్చి 6న ప్రారంభమై ఏప్రిల్ 6న ముగియనున్నాయి.

బస్సెడుందో... ఫోన్‌లో సూడొచ్చు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ఆర్టీసీ బస్సు ఎక్కడ ఉందో ట్రాకింగ్ లింక్ ద్వారా ప్రయాణీకులు తెలుసుకునే సౌకర్యాన్ని టీఎస్ఆర్టీసీ అందుబాటులోకి తెచ్చింది. ప్రయాణికుల మొబైల్ ఫోన్లకు ఈ ట్రాకింగ్ లింక్‌ను పంపుతారు. కేవలం ఒక్క క్లిక్‌తో బస్సు ఎక్కడుందో తెలుసుకునే అవకాశం దీనివల్ల కలుగుతుంది. తొలి విడతగా 1,800 రిజర్వేషన్ బస్సులకు ఈ ట్రాకింగ్ సిస్టంను అనుసంధానం చేశారు. సంక్రాంతి సందర్భంగా సొంతూళ్లకు వెళ్లే ప్రయాణీకులకు ఈ సౌకర్యాన్ని అందుబాటులోకి తెచ్చినట్టు టీఎస్ఆర్టీసీ శుక్రవారంనాడొక పత్రికా ప్రకటనలో తెలిపింది. ప్రయాణీకుల సౌకర్యార్థం టీఎస్ఆర్టీసీ బస్‌ట్రాకింగ్ యాప్‌ను పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకువచ్చినట్టు పేర్కొన్నారు. ప్రస్తుతం ముందస్తు బుకింగ్ చేసుకుంటున్న ప్రయాణికుల ఫోన్లకు టికెట్ వివరాలతో పాటు బస్సు ట్రాకింగ్ లింక్‌ను సందేశరూపంలో అధికారులు పంపిస్తున్నారు. ఆ లింక్‌పై క్లిక్ చేయగానే బస్సు ఎక్కడుందో ప్రయాణికులు సులువుగా తెలుసుకునే అవకాశం ఉంటుంది.

ట్రాకింగ్ యాప్ వివరాల ఆధారంగా బస్సు వచ్చే సమయాన్ని కచ్చితంగా తెలుసుకోవచ్చు. త్వరలోనే హైదరాబాద్‌లోని మెట్రో ఎక్స్‌ప్రెస్ సర్వీస్‌లతో సహా మిగిలిన సర్వీస్‌లన్నింటికీ ట్రాకింగ్ సదుపాయం కల్పిస్తామని తెలిపారు. ఈ యాప్ గూగుల్ ప్లే స్టోర్‌లో అందుబాటులో ఉంటుందనీ, దీన్ని డౌన్‌లోడ్ చేసుకోవచ్చనీ తెలిపారు. దీనికోసం ప్రయాణికులు ఎలాంటి వ్యక్తిగత వివరాలు ఇవ్వాల్సిన అవసరం లేదని స్పష్టంచేశారు. బస్సు బ్రేక్ డౌన్, వైద్య సహాయం, రోడ్డు ప్రమాదం, తదితర వివరాలను ఈ యాప్ ద్వారా ప్రయాణికులు ఆర్టీసీకి రిపోర్టు చేయొచ్చని వివరించారు.

వైద్యారోగ్యశాఖ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

టీయుఎంహెచ్ఇయూ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వైద్యారోగ్యశాఖ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ (టీయుఎంహెచ్ఇయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.యాద నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు ఎండి.ఫసియోద్దీన్ అధ్యక్షతన రాష్ట్ర కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో యాద నాయక్ మాట్లాడుతూ... వైద్యారోగ్య రంగం ఉద్యోగులు గత మూడు సంవత్సరాలుగా తమ ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి కరోనాను అరికట్టడంలో సమర్థవంతంగా పని చేస్తున్నారని తెలిపారు. ఆ శాఖలోని అన్ని కేడర్ల కాంట్రాక్టు ఉద్యోగులను యథాతథంగా రెగ్యులర్ చేయాలనీ, ప్రమోషన్స్ కల్పించాలనీ, ఖాళీ పోస్టులను శాశ్వత ప్రాతిపదికన భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలను వెంటనే విడుదల చేయాలనీ, 2023 జూలై 1 నుంచి రావలసిన రెండో పీఆర్సీని వెంటనే ప్రకటించి అమలు చేయాలని కోరారు. నేషనల్ హెల్త్ మిషన్‌లోని రెండో ఏఎన్ఎంలు, ఇతర అన్ని కేడర్ల ఉద్యోగులు, డీఎస్సీ కాంట్రాక్టు పారామెడికల్ ఉద్యోగులు, యూరోపియన్ ఏఎన్ఎంలు, వైద్య విధాన పరిషత్ ఉద్యోగులు, 104,108, అర్బన్ హెల్త్ సెంటర్లు, ఆయూష్ ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులతో పాటు రెగ్యులర్ ఉద్యోగులకు కూడ ప్రతి నెలా మొదటి తేదీన వేతనాలు చెల్లించాలని యాదనాయక్ డిమాండ్ చేశారు.

అనంతరం యూనియన్ నాయకులు రాష్ట్ర ప్రజారోగ్య సంచాలకులు డాక్టర్ గడల శ్రీనివాసరావును కలిసి నూతన సంవత్సరం, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను శ్రీనివాసరావుకు వివరించారు. తన పరిధిలోని సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరిస్తానని ఆయన హామీనిచ్చారు. అనంతరం డీహెచ్ యూనియన్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎండి ఫసియోద్దీన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.యాద నాయక్, రాష్ట్ర కోశాధికారి ఏ కవిత, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్. హరిశంకర్, రాష్ట్ర కార్యదర్శులు వి. విజయవర్ధన్ రాజు, బైరపాక శ్రీనివాస్,ఎస్.నవీన్ కుమార్, మీనా, కె.సరోజ, కె.పుష్పలత, ఆర్. జ్యోతి, భూలక్ష్మి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

2023 సైడ్ బైసైడ్ రిఫ్రిజిరేటర్ శ్రేణిని విడుదల చేసిన శాంసంగ్

నవతెలంగాణ : భారతదేశంలో అతిపెద్ద కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శాంసంగ్ తమ అతున్నత శ్రేణి, ప్రీమియం సైడ్ బై సైడ్ రిఫ్రిజిరేటర్ శ్రేణి ని 2023 కోసం విడుదల చేస్తున్నట్లు వెల్లడించింది. ఈ నూతన శ్రేణి రిఫ్రిజిరేటర్లను 100శాతం భారతదేశంలో తయారుచేశారు. ఈసందర్భంగా శాంసంగ్ ఇండియా కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్‌బిజినెస్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ మోహన్ దీప్ సింగ్ మాట్లాడుతూ... తమ నూతన 2023 సైడ్ బై సైడ్ రిఫ్రిజిరేటర్ శ్రేణిని మూడు ముఖ్యమైన భారతీయ వినియోగదారుల అవసరాలు - సీజన్కు అనుగుణంగా విభిన్నమైన రిఫ్రిజిరేషన్ అవసరాలు కోసం కస్టమైజబల్ స్టోరేజీ లేదా కిచెన్ డెకార్కు అందం జోడించే సౌందర్యం, కనెక్టడ్ లివింగ్ ద్వారా సౌకర్యం ఉందన్నారు. విద్యుత్ పొదుపుతో పాటుగా 20 సంవత్సరాల వారెంటీతో వస్తున్న ఈ రిఫ్రిజిరేటర్లు, ఆధునిక భారతీయ వినియోగదారులకు అత్యంత అనుకూలంగా ఉంటాయన్నారు. తాము భారీ డిమాండ్ ఈ రిఫ్రిజిరేటర్లకు వస్తుందని ఆశిస్తున్నామన్నారు. సైడ్ బైసైడ్ లైనప్లో ఈ విభాగం పరిశ్రమలో 100శాతం వృద్ధి చెందుతుందని ఆశిస్తున్నామని మోహన్ దీప్ సింగ్ అన్నారు.

ఆపిల్ సీఈఓ జీతంలో భారీ కోత



కాలిఫోర్నియా : టెక్నలాజీ దిగ్గజం ఆపిల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సిఇఒ) టిమ్ కుక్ జీతంలో భారీగా కోత పడింది. గత ఏడాది టిమ్ 99 మిలియన్ల డాలర్ల వేతనం పొందారు. దీంట్లో 3 మిలియన్ల డాలర్ల బేసిక్ వేతనం ఉంది. 83 మిలియన్ల డాలర్ల స్టాక్ అవార్డులు, బోనస్ ఉన్నాయి. కాగా 2023లో టిమ్ కుక్ 49 మిలియన్ల డాలర్ల వేతనం తీసుకోనున్నారు. అంటే దాదాపుగా సగం వేతనానికి కోత పడినట్లయ్యింది. దీనికి మార్చి 10న జరగనున్న ఇన్వెస్టర్ డేలో వాటాదారుల అనుమతి లభించాల్సి ఉంది. తన జీతాన్ని తగ్గించాలని టిమ్ కుక్‌నే కోరినట్లు కంపెనీ ఓ ప్రకటనలో తెలిపింది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో సంక్షోభ చాయలు నెలకొన్న నేపథ్యంలో అనేక కంపెనీలు తమ ఉద్యోగులను తొలగిస్తున్నాయి. మరోవైపు అధిక ద్రవ్యోల్బణం నేపథ్యంలో ఉద్యోగులు వేతనాలు పెంచాలనే డిమాండ్‌లు పెరుగుతున్నాయి. ఈ క్రమంలో కుక్ వేతనం తగ్గించుకోవడం ద్వారా ఉద్యోగుల డిమాండ్‌ను సద్దుమనిగేలా చేయొచ్చనేది కంపెనీ అంతరంగమని నిపుణులు భావిస్తున్నారు.

ఓలాలో 200 మంది ఉద్యోగులకు ఉద్వాసన

న్యూఢిల్లీ : క్యాబ్ అగ్రిగేటర్ ఓలా తాజాగా 200 మంది ఉద్యోగులకు ఉద్వాసన పలికింది. ప్రాడక్ట్, టెక్నాలజీ విభాగాల్లో పనిచేసే వారిని అధికంగా తొలగించినట్లు తెలుస్తోంది. 2022లో ఓలా క్యాబ్స్, ఓలా ఎలక్ట్రిక్, ఓలా ఫైనాన్సియల్ సర్వీసు విభాగాల నుంచి 1100 మంది ఉద్యోగులను తొలగించింది. కంపెనీ పునర్‌వ్యవస్థీకరణలో భాగంగా మరోసారి తొలగింపులు చేపట్టినట్లు ఓలా వెల్లడించింది. కాగా.. ఇంజనీరింగ్, డిజైన్ విభాగాల్లో కొత్త నియామకాలు ఉంటాయని పేర్కొంది. ఉద్వాసనకు గురైన ఉద్యోగులకు పరిహార ప్యాకేజీ అందిస్తామని ఓలా ప్రతినిధి వెల్లడించారు. గడిచిన ఏడాది కాలంలో వ్యయాలు తగ్గించుకునే పనిలో భాగంగా పెద్దసంఖ్యలో ఉద్యోగులపై వేటు వేయగా.. ఓలా ప్లే, ఓలా కార్స్, ఓలా డ్యాష్ వంటి సంస్థలను మూసివేసిన విషయం తెలిసిందే. తాజా తొలగింపులు ఈ వారమే మొదలయ్యాయని తెలుస్తోంది.

రెట్టింపు రోగులను చేరడమే లక్ష్యం

• ప్రిస్టన్ కేర్ వెల్లడి


హైదరాబాద్ : గతేడాది దక్షిణాది ప్రాంతంలోని ఐదు లక్షలకు పైచిలుకు రోగులతో ముఖాముఖి మార్క్‌ను చేరుకున్నట్లు ప్రిస్టిన్ కేర్ వెల్లడించింది. 2023లో ఈ సంఖ్య రెట్టింపునకు చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆ సంస్థ తెలిపింది. ఈ సంప్రదింపులలో ఎక్కువ భాగం ప్రాక్టాలజీ యూరాలజీ, ఈస్థటిక్స్‌కు సంబంధించినవేనని పేర్కొంది. డిసెంబర్ చివరి నాటికి దక్షిణాదిలోని 300 ఆసుపత్రులు, 100 క్లినిక్‌లకు విస్తరిస్తున్నట్లు ఆ సంస్థ ఇటీవల పేర్కొంది.

నేషనల్ స్కిల్ అకాడమితో ఉపాధి కల్పన

హైదరాబాద్ : నేషనల్ సేల్స్ అకాడమీని ప్రారంభించడం ద్వారా ఉపాధి పొందగల నైపుణ్యం పొంద కలిగిన నిపుణులను భారీగా సష్టించనున్నామని మణిపాల్ గ్లోబల్ స్కిల్స్ అకాడమీ (ఎంజిఎస్ఏ) పేర్కొంది. తమ ఈ సంస్థ ద్వారా దేశంలో లక్షకు పైగా ఉద్యోగ అవకాశాలను కల్పించనుందని పేర్కొంది. మణిపాల్ గ్లోబల్ స్కిల్స్ అకాడమీ ద్వారా విక్రయాలు, కస్టమర్ మేనేజ్‌మెంట్ బందాలను బలోపేతం చేయడానికి చూస్తున్న భాగస్వామి బిఎఫ్ఎస్ఐ, ఫార్మాస్యూటికల్, కన్స్యూమర్ ప్యాకేజ్డ్ గూడ్స్ కంపెనీల కోసం ధవీకరించబడిన నిపుణులను నియమించుకుంటున్నట్లు పేర్కొంది. ఎక్సలెన్సీ, అడ్వాన్సుడ్ లాంటి రెండు ప్రొఫెషనల్ సర్టిఫికేషన్ మాడ్యూల్‌లను కలిగి ఉన్నట్లు తెలిపింది. "నేషనల్ సేల్స్ అకాడమీ ద్వారా క్యాపిటల్ మార్కెట్‌లు, ట్రేడింగ్, సెక్యూరిటీలు, ఇండియన్ మాస్ మార్కెట్‌లోని సంపద సష్టిలో నైపుణ్యం కలిగిన మానవ వనరుల మద్దతు ఇవ్వాలని మేము చూస్తున్నాము." అని మణిపాల్ గ్లోబల్ ఎడ్యుకేషన్ సర్వీసెస్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ రాబిన్ భౌమిక్ పేర్కొన్నారు.

బెంగళూరులో శాంసంగ్ ఒపేరా హౌస్ లో స్టార్‌బక్స్ ఏర్పాటు

నవతెలంగాణ: శాంసంగ్ ఇండియా బెంగళూరులో కీలకమైన ప్రదేశంలో ఉన్న దిగ్గజ శాంసంగ్ ఒపేరా హౌస్ లో ఉత్తేజభరితమైన కొత్త టెక్నాలజీ అనుభవాలు తెచ్చింది. స్టార్ బక్స్ స్టోర్ ను ఆరంభించింది. కొత్త 70 సీటర్ స్టార్ బక్స్ అవుట్లెట్ ను జోంగ్ బమ్ పార్క్, ప్రెసిడెంట్ అండ్ సీఈఓ, శాంసంగ్ నైరుతి ఆసియా అండ్ సుషాంత్ డాష్, టాటా స్టార్ బక్స్ సీఈఓలు దిగ్గజ శాంసంగ్ ఒపేరా హౌస్ లో జరిగిన ఒక కార్యక్రమంలో ఆరంభించారు. ఈసందర్భంగా జోంగ్ బమ్ పార్క్ మాట్లాడుతూ... వినియోగదారులు, ప్రత్యేకించి జెన్ జెడ్, మిల్లీనియల్స్, గత నాలుగు సంవత్సరాలుగా శాంసంగ్ ఒపేరా హౌస్కు రావడానికి ఇష్టపడ్డారన్నారు. కనక్టెడ్ లివింగ్ జోన్, గేమింగ్ ఎరీనా, హోమ్ థియేటర్ జోన్ వంటి సరికొత్త అనుభవాలను మరింత ఉన్నతమైన స్థాయిలో అందిస్తున్నామన్నా రు. ఈ అనుభవానికి స్టార్ బక్స్ స్టోర్ను చేర్చడానికి, యువతకు చెందిన రెండు గొప ఎ అభిరుచి పాయింట్స్ను-టెక్నాలజీ, కాఫీ ఒకే చోటకు తేవడానికి తాము ఎంతో ఉత్సాహపడ్డామన్నారు. సుషాంత్ డాష్ మాట్లాడుతూ... తమ విస్తరణ ప్రణాళిక విషయంలో టాటా స్టార్ బక్స్ కోసం గత ఏడాది సంఘటనాత్మకంగా నిలిచిందన్నారు. కొత్త పట్టణాలు, ప్రదేశాల్లో తమ కస్టమర్స్ కు సహజమైన అనుభవాల్ని అందించిందన్నారు. తాము విస్తరిస్తుండటం వలన తమ ప్రతి కస్టమర్ కు విలక్షణమైన స్టార్ బక్స్ అనుభవాన్ని ఇవ్వడమే తమ లక్ష్యమన్నారు.



డల్లాస్ వెంచర్ క్యాపిటల్‌తో టి హబ్ ఒప్పందం

హైదరాబాద్ : డల్లాస్ వెంచర్ క్యాపిటల్‌తో టి హబ్ ఒప్పందం కుదుర్చుకుంది. ఇందులో భాగంగా ఇండియా ఫండ్ పేరుతో టీ హబ్‌కి డల్లాస్ వెంచర్ క్యాపిటల్ డబ్బులు ఇవ్వనుంది. శుక్రవారం టి హబ్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి కెటిఆర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డల్లాస్ వెంచర్ సంస్థకు కెటిఆర్ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి కెటిఆర్ మాట్లాడుతూ.. డల్లాస్ వెంచర్ సంస్థ భారత్‌లో అనేక స్టార్టప్స్ నెలకొల్పిందని గుర్తు చేశారు. భారత్‌లో ఉద్యోగాలు ఇవ్వాలన్న ఆలోచన గొప్పదని కొనియాడారు. హైదరాబాద్‌లో సుమారు 6 వేల స్టార్టప్‌లు ఉన్నాయన్నారు. భారత్ ఆర్థికంగా వద్ధి చెందుతుందన్నారు. భారత్‌కు పెట్టుబడులు రాబట్టడం కష్టం కాదన్నారు. మంచి ఆలోచన ఉన్న స్టార్టప్‌లకు నిధులు ఇబ్బంది కాదన్నారు. మంచి ఆలోచన ఉన్న స్టార్టప్‌లకు నిధులు ఇబ్బంది కాదన్నారు. అయితే.. డబ్బు వథా కాకుండా వ్యాపారాన్ని ఎలా వద్ధి చేస్తారనేదే స్టార్టప్‌లకు ముఖ్యమైన అంశమన్నారు. భారత్‌లో తొలి ప్రయివేటు రాకెట్ టిహబ్ నుంచే వచ్చిందన్నారు. ఈ సమావేశంలో ఐటి, పరిశ్రమల ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్, డల్లాస్ ప్రతినిధులు, టిహబ్ అధికారులు పాల్గొన్నారు.